సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 291

సోమవారం | 11 ఆగస్టు 2025 | విజయవాడ | పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుల విదియ ఉ.11.42 వరకు, శతభిషం మ.3.05 వరకు వర్జ్యం రా.9.15 నుంచి 10.48 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.31 నుంచి 1.22 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు



## ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక
# మేక్ ఇన్ ఇండియా

● నవ భారతానికి చిహ్నంగా ఎదుగుతున్న బెంగళూరు ● ప్రపంచంతో భారత్ పోటీ పడుతోంది ● మెట్రో ఎల్లో లైన్‌ను ప్రారంభించిన మోడీ ● రైల్లో ప్రయాణిస్తూ ఆహ్లాదవాతావరణంలో నేతలు ● మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన




6లో

పాకిస్థాన్‌ను మట్టికరిపించిన ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక మేక్ ఇన్ ఇండియా, మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరికొత్త భారత్‌ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నారు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. నవ భారతానికి చిహ్నంగా బెంగళూరు ఎదుగుతోందన్నారు. పర్యటనలో భాగంగా బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్ నుంచి మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు.

## హర్యానాలో భూకంపం

● 3.1 తీవ్రతతో భూకంపం ● జనం పరుగులు



6లో

హర్యానాలో భూకంపం సంభవించింది. ఝజ్జర్‌లో 3.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్న సమయంలో 3.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది.

## ట్రంప్-పుతిన్ భేటీకి జెలెన్‌స్కీ ఆహ్వానం



6లో

● ఇంకా క్లారిటీ ఇవ్వని వైట్‌హౌస్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్-రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ సర్వత్రా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. ఈనెల 15న అలాస్కాలో ఇద్దరూ సమావేశం అవుతున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రష్యా-ఉకయిన్ యుద్ధం ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు.

## హంద్రీనీవాతో
# కృష్ణమ్మ పరవళ్లు

● నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరు ● నా మనసు పులకరిస్తోంది ● భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోంది ● కనీసం రెండు పంటలను వేసుకునే విధంగా చర్యలు ● వీడియో ట్యాగ్‌తో ట్వీట్ చేసిన సీఎం చంద్రబాబు

రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృాష్ణమ్మ పరవళ్లు చూసి నా మనసు పులకరిస్తోందని ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రతి ప్రాజెక్టు నిండేలా.. ప్రతి చెరువుకు నీరందేలా... చివరి భూములను సైతం తడిపేలా.. అత్యధిక సామర్థ్యంతో హంద్రీ-నీవా కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలను, ఆకాంక్షలను తీరుస్తున్నాయని చెప్పారు.




2లో

## ప్రపంచానికి మేమే బాస్
# అనుకుంటే ఎలా?

● భారత్ ఎదుగుదలను ఓర్వలేక కుట్రలు చేస్తున్నారంటూ రాజ్ నాథ్ సింగ్ ఫైర్ ● భారత్ అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శలు ● భారత్ ఎదగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని స్పష్టీకరణ ● ట్రంప్‌పై పరోక్ష వ్యాఖ్యలతో విరుచుకుపడిన రాజ్‌నాథ్ సింగ్

భారత్ వేగంగా అభివృద్ధి చెందడాన్ని కొన్ని దేశాల నేతలు చూడలేకపోతున్నారని కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. అందరికీ మేమే బాస్ అనుకునే వాళ్లకు భారత్ వృద్ధి నచ్చలేదని అన్నారు. తమతో సమానంగా భారత్ మారకూడదనే అహంకారంతో దేశాభివృద్ధిని కుంటుపడేలా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను ఉద్దేశిస్తూ మండిపడ్డారు.



6లో

## ఉపరాష్ట్రపతి ఎన్నిక బరిలో విపక్ష అభ్యర్థి?

ఇండియా కూటమి పార్టీలతో ఖర్గే మంతనాలు

6లో

## బీహార్ డిప్యూటీ సీఎంకు 2 ఓటర్ ఐడీలు

లఖీసరాయ్, బంకీపూర్ లలో ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ సంచలన ఆరోపణలు రుజువులతో సహా కోర్టు ఎదుట హాజరవుతానని తేజస్వి యాదవ్ ప్రకటన

## అడవితల్లి బాటను
# వేగవంతం చేయాలి

● గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ ● సవాళ్ళు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి ● డోలీ రహిత గిరిజన నివాసాలు ఉండాలన్నాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం ● టెలీ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్



2లో

గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృాఎద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు.

## ఆటం బాంబు కాస్త
# తుస్సుమంది

● కొంచమైనా తెలివి ఉపయోగించాలి కదా? ● రిగ్గింగ్ చేస్తే 400 సీట్లు బదులు 240 సీట్లు ఎలా వస్తాయి? ● రాహుల్ గాంధీపై మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి సెటైర్లు

రాయచోటిలో ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు వేశారు. రోజురోజుకూ రాహుల్ తెలివి ఏమైందో అర్థం కాలేదన్నారు. ఆటంబాంబు పేలుతుందని అన్నారని, అది ఇప్పుడు తుస్సు మని పోయిందని విమర్శించారు.



3లో

## రైతు సంక్షేమమే
# కూటమి ప్రభుత్వం లక్ష్యం

● జిల్లాలో 2,74,208 మంది రైతులకు రూ.186 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ ● అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తాం ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృా ఎద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే
# ప్రభుత్వ ధ్యేయం

● రూ. 27 కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి ● వైద్యశాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి ● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం తెనాలిలో పర్యటించారు. పట్టణంలోని పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డు సహా క్యాజువాలటీలకు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు.



2లో

## ఆపరేషన్ సిందూర్‌లో
# చెస్ ఆడాం



6లో

● ప్రభుత్వం మాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది ● భారత్‌లో చురుకైన భద్రతా వైఖరి బలోపేతంపై దృష్టి ● చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఒక కొత్త అధ్యామని తెలిపారు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.

## వైఎస్ షర్మిల వైఖరి
# చర్చనీయాంశం


● అగమ్య గోచరంగా ఉప ఎన్నిక అభ్యర్థులు ● షర్మిల ప్రచారమే చేయలేదు ● ఎన్నికల అవకతవకలపై సంచలనం రేపిన రాహుల్ ప్రకటనలు ● వాటిపై స్పందించని ఏపీ కాంగ్రెస్ ● అంతర్మథనంలో సీనియర్లు

ఏపీ కాంగ్రెస్ అధినేత వైఎస్ షర్మిలా వైఖరి ఇటీవల చర్చనీయాంశంగా మారింది. రెండు ప్రధాన అంశాలపై ఇటీవల అమె స్పందించక పోవడంతో పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో అంతర్మథనం ప్రారంభం అయింది. తెలుగుదేశం, వైసీపీ పార్టీలపై సందర్భోచితంగా విరుచుకుపడుతూ వార్తల్లో వ్యక్తిగా, ఒక ప్రధాన పార్టీ అధినేతగా గుర్తింపు పొందుతూ వస్తున్నారు.



2లో

## నోటీసు లేకుండా
# పేరు తొలగించం



● ఓటర్ జాబితా సవరణలపై ఈసీ స్పష్టీకరణ ● బిహార్ సర్‌పై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు

ముందస్తు నోటీసు జారీ చేయకుండా బిహార్ ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించబోమని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది.

వివరాలు-6లో



# కూటమి హయాంలో రైతులకు అధిక ప్రాధాన్యం : హోమ్‌మంత్రి

అనకాపల్లి : రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇవాళ అనకాపల్లి జిల్లాలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,హోం మంత్రి అనిత పర్యటించారు. తాండవ రిజర్వాయర్ ప్రాజెక్టు ఆయకట్టు నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసి, జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తాండవ ఆయకట్టుపై ఎంతో మంది రైతులు ఆధారపడ్డారని చెప్పారు. తాండవ రిజర్వాయర్ నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. గత జగన్ ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. కనీసం గేట్ల మరమ్మతులు చేయలేదని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రిజర్వాయర్ గేట్లు మరమ్మతులు చేయించారని తెలిపారు. రిజర్వాయర్ ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీటిని ఇస్తున్నామన్నారు.

తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు రిజర్వాయర్‌పై ఆధారపడ్డారని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. బుడమేరు గట్టులు మరమ్మతులు చేయకపోవడంతోనే వరదలు వచ్చాయని పేర్కొన్నారు

# హంద్రీనీవాతో కృష్ణమ్మ పరవళ్లు

● నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరు ● నా మనసు పులకరిస్తోంది ● భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోంది ● కనీసం రెండు పంటలను వేసుకునే విధంగా చర్యలు ● వీడియో ట్యాగ్‌తో ట్వీట్ చేసిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి నా మనసు పులకరిస్తోందని ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రతి ప్రాజెక్టు నిండేలా.. ప్రతి చెరువుకు నీరందేలా... చివరి భూములను సైతం తడిపేలా.. అత్యధిక సామర్థ్యంతో హంద్రీ-నీవా కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలను, ఆకాంక్షలను తీరుస్తున్నాయని చెప్పారు. రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టిన కారణంగానే ఈ సీజన్లో చివరి భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోందని, రైతుల సంతోషం మా సంకల్పానికి మరింత బలాన్నిస్తోందని చెప్పారు. . కృష్ణా జలాలతో రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీళ్లివ్వడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైల మల్లన్న నీళ్లను.. తిరుపతి వెంకన్న వరకు తీసుకెళ్తామన్నారు. కాగా గతంలోనే సిఎం చంద్రబాబు హంద్రీనివా విషయంలో స్పందించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలపాటు కాలువల్లో మట్టికూడా తీయలేకపోయింది. కానీ మేము అధికారంలోకి వచ్చి కేవలం ఒకే సంవత్సరంలో, రికార్డు స్థాయిలో 100 రోజుల్లో పనులు పూర్తిచేసి ఉరవకొండకు నీటిని తీసుకువచ్చాం, అని స్పష్టం చేశారు. సీమ పరిధిలోని ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. హార్టికల్చర్ పంటలను మరింత పెంచి రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టేలా చూస్తామన్నారు. రైతులకు అండగా ఉండేలా పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తామన్నారు. పారిశ్రామికంగా సీమలోని నాలుగు జిల్లాలను విడుతల వారిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా హంద్రీనీవా ద్వారా నీరు 600కిలోమీటర్లు ప్రవహించి చిత్తూరు జిల్లా కుప్పం వరకు వెళ్తాయన్నారు. హంద్రీ నీవా నీటితో రాయల సీమలోని 6లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు అందిస్తున్నామన్నారు. రాయల సీమలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి కనీసం రెండు పంటలను వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే క్రమంలో హంద్రీ నీవా కాలువల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.

ఇక ఇదే అంశంపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ రోజురోజుకు ఎదిగే వ్యక్తి చంద్రబాబు నాయుడు, గంట గంటకు దిగజారిపోయే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. వైసీపీ గత ఐదేళ్ల కాలంలో హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులకు ఒక్క తట్ట మట్టి కూడా వేయలేదు. రప్పారప్పా నరుకుతాం...రక్తపాతం, అశాంతి సృష్టిస్తాం అని వాళ్లు అంటే... అభివృద్ధి, సాగునీరు అందించే సుపరిపాలన కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే మా ధ్యేయం

● రూ. 27 కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి ● వైద్యశాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి ● రూ. 27 కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి ● కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం తెనాలిలో పర్యటించారు. పట్టణంలోని పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డు సహా క్యాజువాలటీలకు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్య సేవలు సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎవరికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని చెప్పారు. ఇక్కడ శానిటేషన్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని ముఖ్యమైన విభాగాలకు సంబంధించిన వైద్యుల కొరత ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో కొన్ని ఎక్విప్మెంట్స్ కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెనాలి వైద్యశాలను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. స్థానిక గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన తెనాలి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిలుగా పాల్గున్నారు. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు తరువాత తెనాలిలో వైద్య సదుపాయ సేవలు విస్తృతం అవుతున్న తరుణంలో తెనాలి వైద్యశాలను ప్రారంభించడం ముదావహమని మంత్రి పెమ్మసాని అన్నారు. అత్యాధునిక హంగులు, అధునాతన వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్నట్లు వ్యాధి రాక ముందు చికిత్స పొందడం ఎంత ముఖ్యమో అనారోగ్య బారిన పడిన రోగులు ప్రాథమిక చికిత్స పొందడం అంతే ముఖ్యమని అన్నారు. ఈ తరుణంలో తెనాలి వైద్యశాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ మధుబాబు, డాక్టర్ అలపర్తి శిల్పను అభినందించారు. తెనాలి రైల్వే స్టేషన్ ను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు ఆదివారం పరిశీలించారు. అమృత్ పథకం కింద రూ. 27 కోట్లతో జరుగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైల్వే స్టేషనులో సదుపాయాలపై ప్రయాణికుల వద్దకు వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. సదుపాయాలు ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. రైల్వే పనులను అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా దేశం మొత్తం రైల్వే స్టేషన్లను విమానాశ్రయాలకు దీటుగా తీర్చిదిద్దాలని దేశ ప్రధాని మోడీ సంకల్పం అని అన్నారు. రైల్వే స్టేషన్ లో రూ. 27 కోట్లతో చేపట్టిన పనులు 60 శాతం పూర్తి అయ్యాయన్నారు. మొదటి ఫేస్ పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్ పరిధిలో వెహికల్స్ పార్కింగ్ సమస్య తమ దృష్టికి తీసుకువచ్చారని సమస్యను పరిశీలిస్తామన్నారు. తెనాలి రైల్వే స్టేషన్ లో కొన్ని రైళ్లను ఆపాలని తన దృష్టికి తెచ్చారనీ అన్నారు. రైల్వే స్టేషన్లో పనులను మరో రెండు మూడు నెలల్లో పరిశీలనకు వస్తానన్నారు. మొదటి ఫేస్ పూర్తయిన తర్వాత రెండో ఫేస్ పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ తెలిపారు.

# అడవితల్లి బాట పనులను వేగవంతం చేయాలి

● గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ ● సవాళ్ళు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి ● డోలీరహిత గిరిజన నివాసాలు ఉండాలన్నాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం ● టెలీ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, రెండు వారాలకు ఒకసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల స్థితిగతులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పీఎం జన్ మన్ పథకంతోపాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి రూ. 1005 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టారు. అడవి తల్లి బాట పేరుతో రెండు దశల్లో చేపట్టిన పనుల్లో స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని గిరిజన ఆవాసాలను సైతం అనుసంధానించేలా రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అధికారులు ఈ పనుల పురోగతిని వివరిస్తూ పనులు వేగంగా చేయడానికి ఎదురవుతున్న సవాళ్లను, అవరోధాలను అధికారులు తెలిపారు. కొండలపై ఉన్న ఆవాసాలను అనుసంధానిస్తూ కొత్త రోడ్డు రూపకల్పన చేసేందుకు బండరాళ్లను బద్ధలుకొడుతూ ముందుకు వెళ్ళేందుకు అధిక సమయం తీసుకొంటోందని తెలిపారు. అదే విధంగా నిటారుగా ఉన్న ప్రాంతాలు కావడంతో రోడ్ల నిర్మాణంలో పలు జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తూ ఉండటంతో పనుల వేగం తగ్గిందని వివరించారు. 128 రోడ్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండడం వల్ల అటవీ అనుమతులు కోరగా ఇప్పటికే 98 రోడ్లకు వచ్చాయని తెలిపారు. ఇప్పటి వరకు 186 పనులు చేపట్టగా, మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నట్టు అధికారులు వివరించారు. టెక్నికల్ ఎవాల్యుయేషన్ ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డోలీరహిత గిరిజన ఆవాసాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ. 555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించింది. అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకొంటున్నాము. ఇన్ని అవకాశాలు ఉన్నందున అడవి తల్లి బాట పనుల విషయంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. నిరంతర పర్యవేక్షణతోనే పనులను వేగవంతం చేయగలం. ఇప్పటి వరకూ రహదారి సౌకర్యం లేని ప్రాంతాలలో కొత్తగా రోడ్లు నిర్మిస్తున్నాము. సవాళ్ళు, అవరోధాలు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి. అటవీ శాఖ నుంచి రావలసిన అనుమతులపై త్వరలోనే ఆ శాఖతో సమీక్ష నిర్వహించి ఆ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయిస్తాము. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి రోడ్డు సౌకర్యం పొందే ఆవాసాలు కూడా ఉన్నాయి. కాబట్టి గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన ఈ పనుల గురించి స్థానికులకు కూడా తెలియచేయడం ఎంతో అవసరం. డోలీరహిత ఆవాసాలు ఉండాలనే సంకల్పంతో చేపట్టిన విషయాన్ని చెప్పాలి. తద్వారా వారి సహకారం, ప్రోత్సాహం కూడా లభిస్తుంది అన్నారు.

# షర్మిల వైఖరి చర్చనీయాంశం

● అగమ్య గోచరంగా ఉప ఎన్నిక అభ్యర్ధులు ● అధినేత్రి షర్మిల ప్రచారమే చేయలేదు ● ఎన్నికల అవకతవరకలపై సంచలనం రేపిన రాహుల్ ప్రకటనలు ● వాటిపై స్పందించని ఏపీ కాంగ్రెస్ ● అంతర్మధనంలో సీనియర్లు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ కాంగ్రెస్ అధినేత వైఎస్ షర్మిలా వైఖరి ఇటీవల చర్చనీయాంశంగా మారింది. రెండు ప్రధాన అంశాలపై ఇటీవల అమె స్పందించక పోవడంతో పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో అంతర్మధనం ప్రారంభం అయింది. తెలుగుదేశం, వైసీపీ పార్టీలపై సందర్భోచితంగా విరుచుకుపడుతూ వార్తల్లో వ్యక్తిగా, ఒక ప్రధాన పార్టీ అధినేతగా గుర్తింపు పొందుతూ వస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, ఆమె సోదరుడు వైఎస్ జగన్ పట్ల వంద అడుగులు ముందుకు వేసి మరీ విమర్శలు చేశారామె. కొన్ని సందర్భాల్లో ప్రధాని మోదిని విమర్శించడానికీ వెనుకాడలేదు. ఇంత క్రియాశీలకంగా వ్యవహరించే ఆమె ప్రస్తుత ఉప ఎన్నికలు, రాహుల్ గాంధీ ప్రకటన పట్ల ఉదాశీనంగా ఉండటం కాంగ్రెస్ నాయకులకు కూడా నచ్చడం లేదు. మిగిలిన వారు ముఖ్యంగా వైసీపీ నేతలు అమె కేవలం తమ నేత వైఎస్ జగన్ ని విమర్శించడానికే పదవీ బాధ్యతలు స్వీకరించారంటున్నారు. రాష్ట్ర రాజకీయం అంతా ఇప్పుడు పులివెందుల ఉప ఎన్నికలపైనే నడుస్తుంది. టీడీపీ, వైసీపీ పార్టీల పోరు తీవ్రంగా ఉంది. జగన్ తన ఉనికిని కాపాడుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా అధికార పార్టీ బెదిరింపులకు భయపడకుండా ప్రచారం చేస్తున్నారు. పోలీసులు బైండోవరు కేసులు పెడుతున్నా, బెదిరింపులకు పాల్పడుతున్నా పార్టీ గెలుపు కోసం అహరహం శ్రమిస్తున్నారు. టీడీపీ అంతక మించి పని చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ పార్టీ నేతలకు ఒక పిలుపునిచ్చారు. ఉప ఎన్నికల్లో గెలిచి కనపడాలని నాయకులకు చెప్పారు. దీంతో వారంతా అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మేమూ పోటీ చేస్తాం... మా పార్టీ ఉనికిని కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ షర్మిలా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో మొయిళ్ల శివకల్యాణ్ రెడ్డి, పూల విజయభాస్కర్ లు తన అభ్యర్ధులుగా నిలబెట్టారు. ఇద్దరు అభ్యర్ధులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధినేత్రి నిర్ణయం పట్ల ప్రారంభంలో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గెలుపు ఓటముల మాట ఎలా ఉన్నా, పోటీలో నిలిచి పార్టీ ఉనికిని కాపాడేందుకు షర్మిలా చేసిన ప్రయత్నం పట్ల అంతా హర్షం వ్యక్తం చేశారు. రెండు ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొంటూ అభ్యర్ధుల గెలుపునకు దోహదపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తమ అధినేత్రి షర్మిలా ప్రచారానికి వస్తారని వారంతా ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే ప్రచారం మాట దేముడెరుగు..ఆమె అభ్యర్ధుల గెలుపునకు సంబంధించి ఆమె విజ్ఞప్తి చేయకపోవడం గమనార్హం. నిజానికి ఆమె ఆ రెండు చోట్ల ప్రచారం నిర్వహించాలి. కానీ ఆ పని చేయకపోగా, అసలు ఎన్నికలతో, రాజకీయాలతో సంబంధం లేదన్నట్టు ఆమె వ్యవహరిస్తుండడం చర్చనీయాంశమైంది. స్థానిక కాంగ్రెస్ నేతలు, తులసి రెడ్డిలు మాత్రమే అభ్యర్ధుల తరఫున ప్రచారం చేశారు. అంతకు మించి ఏమీ జరగకపోవడంతో కాంగ్రెస్ పోటీ కాగితాలకే పరిమితం అయిపోతుందనే విమర్శలు వస్తున్నాయి మరో విషయమేమంటే...ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నిక అవకతవకలపై చేసిన ప్రకటనలు దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించాయి. ఆధారాలతో సహా ఎన్నికల్లోని అవకతవకలను ఆయన వివరించారు. రాహుల్ మీడియా సమావేశాన్ని తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియాలో లైవ్ ఇవ్వగా, ఏపీ కాంగ్రెస్ మాత్రం అసలు పట్టించుకోలేదన్న విమర్శ వుంది. మొన్నటి ఎన్నికలో తెలుగుధేశం పార్టిక ఇన్ని సీట్లు రావడం పట్ల ప్రజల్లో అనేక సందేహాలు లేకపోలేదు. కొంత మంది నాయకులు గత ఎన్నికల్లో ఏవీఎంల లల్లో మోసం జరిగిందనే విమర్శలు చేశారు కూడా . ఇదే విషయాన్ని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ వెల్లడిస్తే ఏపీ అధినేత షర్మిలా కనీసం ఎటువంటి ప్రకటన చేయలేదు. ఆ పార్టీ నేతలెవరూ రాహుల్ కు అనుకూలంగా ప్రకటనలు, కార్యక్రమాలు చేయలేదు. ఈ రెండు ప్రధాన అంశాలపై షర్మిలా అనుసరిస్తున్న వైఖరి ప్రస్తుతం కాంగ్రెస్ లో తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.



## జనసేన కేంద్ర కార్యాలయంలో
# తెలంగాణ మంత్రుల సందడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండ్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు ఆ రాష్ట్ర మంత్రులు ఓ ప్రయివేటు కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం హెలికాప్టర్ లో ఆదివారం ఉదయం మంగళగిరి వచ్చారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోని హెలీప్యాడ్ లో దిగారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరఫున వారికి శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , పార్టీ నాయకులు స్వాగతం పలికారు. వీరంతా మంగళగిరిలో జరిగిన ఓ ప్రయివేటు కార్యక్రమానికి హాజరైన అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు. పార్టీ కార్యాలయంలో ప్రాంగణానికి విచ్చేసిన తెలంగాణ మంత్రులకు పవన్ కళ్యాణ్ పంపిన కొండపల్లి బొమ్మలతో కూడిన జ్ఞాపికలు బహూకరించి వీడ్కోలు పలికారు. భట్టి విక్రమార్క తోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , వాకిటి శ్రీహరి , తిరుగు ప్రయాణంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్ తదితరులు తెలంగాణ మంత్రుల స్వాగత, వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే
# కూటమి ప్రభుత్వం లక్ష్యం



శ్రీకాకుళం /నిమ్మాడ,ఆగష్టు,10: రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరచేందుకు, మార్కెట్ సౌకర్యాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. జిల్లాలో 2,74,208 మంది రైతులకు రూ. 186 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం పథకం నగదు ఉపయోగపడ్డాయని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహన్ రావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జెడ్పీటీసీ ప్రచారం



కడప: రాజకీయ నాయకుల మధ్య సవాళ్లు.. మాటల యుద్ధాలు.. ఘర్షణల మధ్య నువ్వా..నేనా అన్నట్టుగా.. సాగిన పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ప్రచారం నేటితో ముగిసింది. దీంతో జెడ్పీటీసీ ఎన్నిక ప్రాంతాల నుంచి ఇరు పార్టీల నేతలు బయటకు వెళ్లిపోయారు. వాడివేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ప్రతి చోటా పోలీసులు భద్రతా బలగాలను ఏర్పాటు చేసుకుని నిఘా పెడుతున్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికపై రాష్ట్రమంతా ఆసక్తి నెలకొంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఇవాల్టితో(ఆదివారం) ప్రచారానికి తెరపడింది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఏపీ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఆదివారం తో ప్రచారానికి తెరపడింది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒక్కసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడిందని చెప్పుకోవచ్చు. పులివెందుల మున్సిపాల్టీలో కలిసిన గ్రామాలు మినహా మిగతా ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఈ ఉపఎన్నిక జరుగుతోంది. నిన్నటి వరకు పులివెందుల వైసీపీకి కంచుకోటగా ఉండేది. అయితే ఇప్పుడు ఆ భావన బలహీన పడుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. దానికి కారణం ఎన్నడూ లేని విధంగా టీడీపీలో చేరికలని చెప్పవచ్చు. టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి పెద్దఎత్తున టీడీపీలో చేరికలు జరుగుతున్నాయి. రోజూ చేరికలతో టీడీపీలో జోష్ నిండుతోంది. మరోవైపు ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాలను నిలుపుకోవాలని వైసీపీ చూస్తోంది. మాజీ సీఎం జగన్ సూచనల మేరకు ఎంపీ అవినాష్‌రెడ్డి ఇతర వైసీపీ నేతలు ముందుకెళ్తున్నారు.

# మానవత్వం చూపిన పెమ్మసాని



దుగ్గిరాల : కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని తన కాన్వాయ్ లోని వాహనంలో ఆస్పత్రికి తరలించారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు మీదుగా పెమ్మసాని కాన్వాయ్ మంగళగిరి వైపు వెళ్తుండగా.. రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని గుర్తించారు. వెంటనే కారు దిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లారు. ఘటన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. చిన్న వడ్లపూడికి చెందిన యేళ్ల వెంకటేశ్వరరావు అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఓ లారీ ఢీకొట్టడంతో ఆయన చేయికి తీవ్ర గాయమైంది. గాయపడ్డ వృద్ధుడి చేతికి పెమ్మసాని కట్టు కట్టారు.



# ఉప ఎన్నికల వేళ వైసిపి అస్త్ర సన్యాసం

- ఓటమిని ముందే ఒప్పుకున్నారంటున్న విశ్లేషకులు
- 8 ప్రశ్నలు ట్విట్టర్‌లో సంధించిన వైసిపి అధినేత జగన్

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమైందా..? ఎన్నికల ప్రచారం ముగిసే సమయంలో జగన్ సంధించిన 8 ప్రశ్నలు దేనికి సంకేతాలు..? వాస్తవానికి సిపంతీ ఓటుపైనే వైసీపీ ఆశలు పెట్టుకుంది. అయితే కూటమి ప్రభుత్వం అక్కడ గెలుపుకోసం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. నేరుగా మంత్రులే ప్రచార బాధ్యతలను భుజానికెత్తుకున్నారు. దీంతో వైసీపీకి ఉప ఎన్నికల్లో ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం కష్టంగా మారింది. అయితే జగన్ సొంత నియోజకవర్గంలో ఎన్నిక కావడం, అందులోనూ మూడు దశాబ్దాలుగా ఆ స్థానంలో వైఎస్ఆర్ ఫ్యామిలీ నిలబెట్టిన అభ్యర్థులే గెలుస్తూ రావడంతో.. వారి అడుగులకు మడుగులొత్తే అధికారులు, వారికి కొమ్ముకాసే కొంతమంది పోలీసులు.. వీరంతా ఓ ముఠాగా ఏర్పడి ఉప ఎన్నికలను హైజాక్ చేయబోతున్నారని చెప్పారు జగన్.పోలీసులపై ఆరోపణలు.పులివెందుల, ఒంటిమిట్ట %%జెడ్పిటిసి ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయన్నారు జగన్. వైసీపీ నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారని, జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడపతొక్కని వారిని, ఎలాంటి కేసులు లేనివారిని కూడా బైండోవర్ చేశారని మండిపడ్డారు. వైసీపీ నేతల్ని పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.. ఉందని, ప్రజలపై నమ్మకం ఉందని, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని అన్నారు జగన్. ఆ నమ్మకం ఎలా ఉన్నా.. గెలుపుపై మాత్రం జగన్ కి నమ్మకం లేదని, అందుకే ఇలాంటి ట్వీట్ వేశారంటున్నారు నెటిజన్లు



# ఆటం బాంబు కాస్త తుస్సుమంది

- కొంచమైనా తెలివి ఉపయోగించాలి కదా?
- రిగ్గింగ్ చేస్తే 400 సీట్లు బదులు, 240 సీట్లు ఎలా వస్తాయి?
- రాహుల్ గాంధీపై మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు

రాయచోటి : రాయచోటిలో ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు వేశారు. రోజురోజుకూ రాహుల్ తెలివి ఏమైందో అర్థం కాలేదన్నారు. ఆటంబాంబు పేలుతుందని అన్నారని, అది ఇప్పుడు తుస్సు మని పోయిందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ రిగ్గింగ్ చేసుకొని ఎన్నికల కమిషన్తో మూలాఖాత్ అయి ప్రభుత్వం మూడోసారి వచ్చిందని చెబుతున్నారని, కొంచమైనా తెలివి ఉపయోగించాలి కదా? అని విమర్శించారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే దగ్గర దగ్గర 282 బీజేపీ గెలుచుకొని 35 ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఒక పార్టీ పూర్తి మెజార్టీ వచ్చిందన్నారు.2019లో 303 సీట్లు గెలుచుకొని దానికంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగితే 400 సీట్లు రావాలని, కానీ 240 సీట్లు ఎలా వస్తాయి? అని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల కమిషన్తో కలిపి రిగ్గింగ్ చేస్తే 400 సీట్లు రావాలని, 240 సీట్లు ఎలా వస్తాయి? అని నిలదీశారు. రాహుల్ బాగా ఆలోచించుకోవాలన్నారు.రాహుల్ మాట్లాడే మాటలే తనకు అర్థం కాలేదన్నారు. తాను అన్ని సంవత్సరాలు పార్టీలో ఉంటే, మహారాష్ట్ర ఎన్నికల్లో 5 నెలలు ముందు సగం పార్లమెంట్ సీట్లు వచ్చాయన్నారు. 5 నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగితే తనకు పూర్తిగా డిపాజిట్లు గల్లంతయాయన్నారు. కొంచెం తెలివి ఉంటే ఉపయోగించాలని హితవు పలికారు. లేకపోతే తెలివి ఉన్నవారిని పక్కన పెట్టుకోవాలని సూచించారు.2009లో ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 156 సీట్లు కాంగ్రెస్ గెలిచిందన్నారు. 33 పార్లమెంట్ స్థానాలు వచ్చాయని గుర్తుచేశారు. పార్లమెంటులో 194 సీట్లు మెజార్టీ వచ్చిందన్నారు. ఒకేసారి ఒకేరోజు ఎన్నికలు జరిగితే 38 అసెంబ్లీ సెగ్మెంట్లో పార్లమెంటుకు మెజార్టీ వచ్చిందని తెలిపారు. అసెంబ్లీకి తక్కువ మెజార్టీ వచ్చిందన్నారు. దీన్ని ఏమంటారు రిగ్గింగ్ అంటారా? అని ప్రశ్నించారు. ప్రజలు చాలా తెలివైన వారని వ్యాఖ్యానించారు.

# ఏపీలో కాంగ్రెస్ బలో పేతానికి చర్యలు-షర్మిల

## కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలా నిర్ణయాలు తీసుకున్నారు. జేడీ శీలం కి ఉత్తర ఆంధ్రప్రదేశ్ రీజియన్, మస్తాన్ వలికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ రీజియన్ పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఆదివారం విజయవాడలో ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జేడీ శీలం, మస్తాన్ వలితో సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యల మీద ఆమె ఇరువురికి దిశా- నిర్దేశం చేశారు. ఈ సమీక్ష లో ఏఐసీసీ సెక్రటరీ గణేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ మూసాని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రోజాకు కౌంట్ డౌన్ ప్రారంభం

- ఆడుదాం ఆంధ్రాపై ముగిసిన విజిలెన్స్ విచారణ
- సోమవారం డీజీపికి నివేదిక
- ఆ తరువాత ప్రభుత్వ నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి రోజాకు కౌంట్ డౌన్ ప్రారంభం అయిందనే అభిప్రాయాలు రాజకీయవర్గాల్లో వినపడుతోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు, లోకేష్ లపై వ్యక్తిగతంగా కించపరుస్తూ విమర్శలు చేసిన వారిలో రోజా కూడా ఒకరు. మంత్రి హోదాలో అటు అసెంబ్లీ, ఇటు మీడియా పరంగా అనేకసార్లు చంద్రబాబు, లోకేష్ లపై వ్యక్తిత్వ హననం చేస్తూ విమర్శలు చేశారు. ఇలా విమర్శలు చేసిన మాజీ మంత్రి జోగి రమేష్, శాసన సభ్యులు వల్లభనేని వంశీలపై అవినీతి ఆరోపణలు, ఫలు ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని కూటమి ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. వల్లభనేని వంశీకి బెయిల్ రావడానికి చాలా సమయం కూడా పట్టింది. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారునిపై రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఫిర్యాదులు రావడంతో ఆయనపై కేసు నమోదు చేయడంతోపాటు అరెస్టు చేశారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన సతీమణిలపై కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలోనే మాజీ మంత్రి రోజా అడుదాం ఆంధ్రా కార్యక్రమంలో అనేక అక్రమాలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం విజినెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ అధికారులు అన్ని జిల్లాల్లో విచారణ జరిపారు. ఎక్కడెక్కడ ఎలా దోచాలో వివరాల లెక్కలు తీసింది. విచారణ నివేదికను డీజీపీకి సోమవారం విజిలెన్స్ సమర్పించనుంది. శాప్ చైర్మన్ రవి నాయుడు. .. ఆడుదాం ఆంధ్రా పేరుతో పెద్ద ఎత్తున డబ్బులు కొట్టేశారని ఫిర్యాదు చేయడంతో విజిలెన్స్ దర్యాప్తు చేసింది. అన్ని వివరాలతో నివేదికను సిద్ధం చేసింది. ఆడుదాం ఆంధ్రాను ఫక్తు రాజకీయ ప్రమోషన్ కోసం వాడుకున్నారు. వైసీపీ కార్యకర్తలను ఆటగాళ్ల పేరుతో తీసుకు వచ్చి వారికి డబ్బులు ఇచ్చారు. గెలవకపోయినా ఆడకపోయినా గెలిచినట్లుగా రివార్డులు ఇచ్చారు. ఈ కార్యక్రమం మొత్తం మంత్రి రోజా, నాడు శాప్ చైర్మన్ గా ఉన్న బైరెడ్డి సిద్ధార్థ



రెడ్డి కనుసన్నల్లో జరిగింది. కనీసం రూ. 120 కోట్లకుపైగా అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి..సామాగ్రి కొనుగోలు చేసిన దాని కన్నా ఎక్కువగా బిల్లులు పెట్టుకోవడం, నాసిరకం సామాగ్రి కొనుగోలు చేయడం సహా .. దొరికిన ప్రతీ దాంట్లోనూ దోచుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు అవన్నీ విజిలెన్స్ విచారణలో బయటకు వచ్చే అవకాశం ఉంది. సోమవారం డీజీపీ చేతికి విచారణ నివేదిక వస్తుంది. ఆ తర్వాత చర్యలు ప్రారంభించనున్నారు.

# పర్యాటక కేంద్రంగా తేలినీలాపురం

- ఎకోటూరిజం ద్వారా పర్యాటక కేంద్రాలు అభివృద్ధి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- తేలినీలా పురం సందర్శించిన మంత్రి



టెక్కలి, ఆగస్టు 10: విదేశి పక్షులకు అవాసంగా ఉన్న తేలినీలాపురంను పర్యాటక కేంద్రంగా తేలినీలాపురం అభివృద్ధి చేయడం జరుగుతుందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆ ప్రాంతాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎకోటూరిజంలో తేలినీలా పురంను అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ ఇప్పటికే పలు ప్రతిపాధనలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.తొలుత గ్రామస్తులతో మంత్రి మాట్లాడి స్థానిక పరిస్థితును అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు వీలుగా విడిది సౌకర్యాలు చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో మూటపేట పోర్టు నిర్మాణం జరుగుతోందని రానున్న రోజుల్లో పారిశ్రామిక కేంద్రంగా మారనుందని వివరించారు. టెక్కలి ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందడానికి మౌలిక వసతులు పెద్దఎత్తున సమకూర్చడం జరుగుతుందని అన్నారు. మూటపేట నుంచి భోగాపురం విమానశ్రయం వరకు రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పూర్తి అయితే తీర ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, ఎల్.ఎల్. నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కాజా టోల్ ప్లాజా... వాహనదారుల సహనానికి పరీక్ష

- పాస్టాగ్ రీడింగ్‌లో తరచూ సమస్య
- ఎవరి వాహనమైన అక్కడ ఆగాల్సిందే



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : గుంటూరు గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. అక్కడ ఉన్న సిబ్బంది సరిగా వ్యవహరించకపోవడంతో వాహనాల రాకపోకలకు తరచూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కొక్కసారి పది నుంచి 15 నిమిషాలు అక్కడ ఆగాల్సిందే.వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా. నిర్లక్ష్యం వల్ల తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి .ఫాస్టాగ్ రీడింగ్లో సమస్యల వల్ల ఎవరైనా సరే పది నిమిషాలు నిరీక్షించాల్సిందే బ్యారియర్ల ఊగిసలాట జరుగుతోంది. ఈ సమస్యలు కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అక్కడ సిబ్బందిపై ఉంది. ప్రతి సోమవారం, శనివారం ఈ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి విజయవాడ-గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా.. కాజా వద్ద మాత్రం ఒక్కోసారి 5 నుంచి 10 నిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. దీని నిర్వహణలో గుత్తేదారు నిర్లక్ష్యం చూపిస్తున్నారు. కోల్కతా-చెన్నై జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న ఈ టోల్ప్లాజా కీలకమైంది. విఐపిలు అధికంగానే ప్రయాణిస్తుంటాయి. సగటున నిత్యం లక్ష వరకు వాహనాలు ఈ ప్లాజాను దాటి వెళ్తాయి.

**అన్ని లైన్లలో అంతే..**

కాజ టోల్ప్లాజాలో విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే వైపు ఎనిమిది లైన్లు, గుంటూరు నుంచి విజయవాడ వెళ్లే వైపు ఎనిమిది లైన్లు ఉన్నాయి. వీటిలో చివర్లో ఉన్న ఒక్కో లైన్ నగదు వసూలు చేసి వాహనాలను పంపుతాయి. మిగిలిన ఏడేసి లైన్లు.. ఫాస్టాగ్ వాహనాల కోసం ఏర్పాటు చేసినవే. వీటిలోనే బూత్ల వద్ద ఉండే కెమెరాలు వాహనాల ఫాస్టాగ్ను వేగంగా రీడ్ చేయకపోవడంతో సమస్య తలెత్తుతోంది. సగటున 10 సెకన్లలోపే ఫాస్టాగ్ రీడై, నగదు రహిత లావాదేవి పూర్తికావాలి. కానీ వాహనదారులు దీని నిర్వహణలో వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా.. గుత్తేదారువాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా.. కాజా వద్ద మాత్రం ఒక్కోసారి 5 నుంచి 10 నిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. నిర్లక్ష్యం చూపిస్తున్నారు. కోల్కతా-చెన్నై జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న ఈ టోల్ప్లాజా కీలకమైంది. విజయవాడ, గుంటూరు మధ్య సగటున 5 నుంచి 10 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో బూత్లోని సిబ్బంది వచ్చి, రీడింగ్ యంత్రంతో స్వయంగా రీడ్ చేయాల్సి వస్తోంది. అలాగే వాహనం ముందుకు వెళ్లేందుకు వీలుగా పైకి లేవాల్సిన బ్యారియర్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదు. ఇవి పూర్తిగా పైకి లేవడంలేదు. తరచూ టోల్ సిబ్బంది వచ్చి, దాన్ని పైకి లేపాల్సి వస్తోంది. కొన్నిసార్లు వాహనం వెళ్తుండగానే బ్యారియర్ కింద పడుతోంది. దీనివల్ల వాహనాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలు నిత్యం వాహనదారులకు ఎదురవుతూనే ఉన్నాయి.

# జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలకు రంగం సిద్ధం..!

## తిరుమలలో రాజకీయాలు మాట్లాడినందుకే చర్యలు



తిరుమల : తిరుమల అంటేనే పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం. ఈ క్షేత్రంలో.. అది కూడా ఆ దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి వారు కొలువైన ఆనంద నిలయం వెలుపల రాజకీయాలు, రీల్స్ వంటివి చేయవద్దంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ టీటీడీ క్లియర్కట్గా హెచ్చరించింది.అయితే ఈ ఆదేశాలను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత మేనమామ, ఆ పార్టీ నేత రవీంద్రనాథ్ రెడ్డి అతిక్రమించారు. ఆదివారం ఉదయం శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల పలు రాజకీయ ఆరోపణలు చేశారు. ఆయన చేసిన రాజకీయ ఆరోపణల వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో తిరుమలలో ఆయన ఇలా చేయడం ఏమిటంటూ రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహార శైలిని పలువురు ప్రశ్నించారు.ఈ మేరకు రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ సోషల్ మీడియా వేదికగా టీటీడీ అధికారులను నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదే అంశాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది. కాగా, తిరుమలలో శ్రీవారి ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని.. ఎవ్వరూ రాజకీయ వ్యాఖ్యలు, రీల్స్ వంటివి చేయవద్దని ఇటీవల టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.. టీటీడీ నిర్ణయాన్ని అతిక్రమించారని విజిలెన్స్ విభాగం నిర్ణయించింది. ఆ క్రమంలో ఆయనపై చర్యలు తీసుకునే దిశగా విజిలెన్స్ విభాగం అడుగులు వేస్తోంది.

# చిత్తూరు మైనార్టీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వేధింపులు నుంచి కాపాడండి

- దళిత ఉపాధ్యాయురాలిపై కులవిక్ష
- ప్రిన్సిపాల్ వేధింపులు భరించ లేక పాఠశాలకు దీర్ఘకాలిక సెలవులు
- పట్టించు కోని ప్రభుత్వ అధికార్లు
- ధర్నాకు సన్నదమవుతున్న ఉపాధ్యాయులు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఫిర్యాదు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఆగస్టు 10 : జిల్లా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కరువైనందున చిత్తూరు లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్స్ మైనార్టీ బాలికల పాఠశాల లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న ఇ.ఆర్ శోభ రెడ్డి కాపు కులా నికి చెందినది అయినందున పాఠశాల లో ఉపద్యాయురాలు పై కులవివక్షత ,. కులంపేరు తో దూచించడం మానసికంగా వేధింపులు నుంచి కాపాడాలని కొందరు పేరు చెప్పటానికి ఇష్టపడని ఉపాధ్యాయరాలులు తెలిపారు. ఎ. పి.ఆర్ మైనార్టీ బాలికల ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఎస్సి, బిసి,మైనార్టీ, వంటి కులానికి చెందిన ఉపాధ్యాయ రాలులు ఇంగ్లీష్,ఉర్దు, సోషియల్, మేథ మేటిక్స్ , ఫిజిక్స్ , పి ఇ టి నర్సు వంటి సబ్జెక్టు 12 మంది అవుట్సోసింగ్ పద్ధతిలో ఉపాధ్యాయురాలు లు విధులు నిర్వహిస్తున్నారు. ఈఉపద్యాయు రాలులు సుమారు 5 నుంచి 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మైనార్టీ బాలికల పాఠశాల లో 180 మంది విద్యార్థునిలు 5 నుంచి 10 వ తరగతి వరకు చదువు తున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక ఒక హిందీ ఉపాధ్యాయ రాలు దీర్ఘకాలిక సెలవు పెట్టినట్లు తెలుస్తోంది. ఓ విద్యార్థి తండ్రి అనారోగ్యం మృతి చెందిన ఉదయం ప్రిన్సిపాల్ ను సెలవు కావాలని అడిగితే సాయంత్రం వరకు నిలబెట్టి మానసికంగా వేధించి అసభ్యకరంగా మాట్లాడి పంపినట్లు సమాచారం.మరో విద్యార్థి ని తల్లి ఆస్పత్రి లో చికిత్స పొందుతూ కుమార్తిని చూడాలని రమ్మని చెప్పితే సకాలంలో ప్రిన్సిపాల్ పంపక పోవడం శోచనీయ మన్నారు. ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు పాఠశాల్లోనే స్థిర నివాసం ఉండడం చేత ఆమె భర్త పాఠశాల విద్యార్థిని ,ఉపాధ్యాయరాలు పెత్తనం చేస్తూ అధికారాన్ని చాలాయిస్తున్నారు. ఇ .ఆర్ శోభ 2020ఆగస్టు డిప్యుటేషన్ మీద కమ్మని జనరల్ గురుకుల పాఠశాల నుంచి వచ్చినట్లు తెలిసింది. 2021 సెప్టెంబర్ పర్మనెంట్ ప్రిన్సిపాల్ గా ప్రమోషన్ పొంది బైరెడ్డి పల్లిమండలంలో ఉన్న ప్రభుత్వ జనరల్ గురుకుల పాఠశాల కు ప్రిన్సిపాల్ గా వెళ్లినట్లు తెలిసింది.2025 ఏప్రిల్ నెలలో తిరిగి చిత్తూరు మురకంబట్టు లో ఉన్న ఏ పి ఆర్ మైనార్టీ గురుకుల పాఠశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ చిన్న కుమారుడు పాఠశాలలో ధర్మేంట్రీ పక్క గది పర్మనెంట్ ఇవ్వడం చేత బాలికలు ఎప్పుడు ఏమి జరుగుతుందో ని భయాందోళనకు గురుయారు.అలాగే ప్రిన్సిపాల్ కుమారుడు కి డెంగు జ్వరం ఉన్నట్లు వేలూరు సి ఎం సి ఆస్పత్రి లో నిర్ధారణ చేసినట్లు తెలిచిన ప్రభుత్వ గురుకుల పాఠశాల లో ఉంచుకున్నట్లు తెలిసింది.దీంతో డెంగు జ్వరం విద్యార్థునిలకు సోకె అవకాశం ఉంది. ప్రిన్సిపాల్ వేధింపు లు భరించలేకుండా (1).కళ్యాణి ఫిజిక్స్ టీచర్,(2). తార బేగం ఉర్దు టీచర్( 3).లక్ష్మి స్వీపర్ (5).రికార్డు అసిస్టెంట్ (6).లక్ష్మీ కంప్యూటర్ అసిస్టెంట్ , నిలిసిపోవడం గమనార్హం. 5 సంవత్సరాలు అనంతరం కళ్యాణి ఫిజిక్స్ టీచర్ , తార బేగం ఉర్దు టీచర్ లు తిరిగి విధులోని వచ్చారు. అయినా ప్రిన్సిపాల్ ఈ ఇద్దరను నిలిసిపొమ్మని మానసికంగా వేదిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ కరువైనందున ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యంగా టీచర్లు ను,విద్యార్థునిలను అసభ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధించడం ఆమెకు దేవుడు ఇచ్చిన వరంగా మారింది. అదేవిధంగా అందంగా లేకున్నా టీచర్లు పాఠశాలకు రవలచన అవసరం లేదని వే దిస్తుంట్లు సమాచారం. దళిత టీచర్ ను కులం పేరుతో దూచించి మానసికంగా వేదించడమే కాకుండా అసభ్యకరంగా మాట్లాడుతున్నట్లు తెలిసింది.. అంతేకాకుండా ఈ ప్రిన్సిపాల్ బైరెడ్డి పల్లి మండలం క్షమ్మనపల్లి లో ఉన్న జనరల్ గురుకుల పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వేధింపులు ,అసభ్యకరంగా మాట్లాడుతూ మానసికంగా వేధించడం కారణంగా 5 మంది టీచర్లు నిలిచి పోయినట్లు తెలిసింది. ప్రిన్సిపాల్ భర్త ప్రిన్సిపాల్ అవతారం మెత్తి అధికారం చాలా ఇస్తూ పెత్తనం చేస్తుంట్లు రహస్య బహిరంగ మే. పాఠశాల ఆవరణలో జరిగే సమాచారం బయట చెప్పితే వారిని ఇంటికి పంపుతామని మీకు దిక్కున్న చోట చెప్పు కోమని బెదిరుస్తోంది. ఎ పీ ఆర్ మైనార్టీ బాలికల పాఠశాలలో ప్రస్తుతం ఇంగ్లీష్ ,ఫిజిక్స్ టీచర్లు లేకుండా విద్యార్థిని లు చదువులు కుంటు బడుతుంది. పాఠశాలలో ర్ రెండు రోజులు ఒక సారి విద్యుత్ బోరు మరమ్మతులకు నోచుకొంటుంది.దీంతో విద్యార్థి నిలు చే మెస్ లోకి నీరు మోపించు కొని వెట్టి చాకిరి పనులు చే పించడం మా మూలైంది. టీచర్ లు పోస్టు ఆఫీసు,బ్యాంకు పనులు తో పాటు వాచ్ మెన్ గా పనులు చెపిస్తున్నట్లు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదివారం టీచర్ లకు విశ్రాంతి అవసరమని ఆదేశించిన ప్రిన్సిపాల్ మాత్రం ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడం శోచనీయం. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక మరో 10 రోజుల్లో పాఠశాలకు దీర్ఘకాలిక సెలవులు పెట్టి వెల్లుయ్యౘఉన్నట్లు సమాచారం.




ప్రిన్సిపాల్ భర్త టీచర్లు, వద్ద ఇంటి, వంట పనులు చెపిస్తున్నట్లు తెలిసింది. నిరాకరించిన టీచర్లు ను అసభ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధించడం జరుగుతుంది. 2025 జూన్ నుంచి 2025 జులై 25 వతేది వరకు అంటే 33 రోజులు 18 సంవత్సరాలు పాఠశాలలో విధులు నిర్వహించిన హిందీ టీచర్ ప్రిన్సిపాల్ అసభ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధింపులు భరించలేక పాఠశాలకు సెలవు పెట్టినట్లు తెలిసింది. నేను చెప్పినట్లు వినకుంటే మీకు జీతాలు ఇవ్వను మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని ధీమా వ్యక్తంచేస్తు న్నట్లు తెలిసింది. రాష్ట్ర లో పలు ఉరుకులు పాఠశాలలో అవుట్సోసింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు కు ప్రతినెల జీతాలు ఇస్తున్నారు .అయితే చిత్తూరు మైనార్టీ బాలికల పాఠశాలలో మాత్రం 5 నెలలకు ఒకేసారి జీతాలు ఇస్తున్నారని టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తూ ధర్నా కచేయడానికి సన్నదమవుతున్న ట్లు తెలిసింది. అలాగె 2022 సంవత్సరం ఎస్సి,ఎస్టి, బి.సి, ట్రైబుల్ వంటి గురుకుల పాఠశాలలో ఆవుట్సోసింగ్ పద్ధతి టీచర్లు కు జీతాలు పెంచారు.అయితే మైనార్టీ పాఠశాల లో పాత జీతాలు ఏడాది కి రెండు డపాలు ఇవ్వడం చేత అనేక అవస్థలు పడుతున్నట్లు పలువురు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఎప్పటికైనా సంభదిత జిల్లా కలెక్టర్ గారు మాసమస్య లు పై కరుణించి ప్రిన్సిపాల్ పై సమగ్రమైన విచారణ జరిపి వేధింపులు నుంచి కాపాడి విద్యార్ధులు జీవితాలలో వెలుగు రేఖలు నింపి టీచర్లు విద్యార్థునిలకు న్యాయం చేయగలరని టీచర్లు కోరుతున్నారు.

# ఖైదీల వేషధారణలో ఎన్నికల ప్రచారం



పులివెందులః ఏపీలో రెండు జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలు పొలిటికల్ హీట్ పెంచాయి. ఈ రెండు స్థానాలకు 12(మంగళవారం) ఉప ఎన్నిక జరగాల్సి ఉండగా, నేటితో ప్రచారం పూర్తయింది. అయితే ఈ ఎన్నికల ప్రచారంలో రెండు పార్టీలు కొత్త పుంతలు తొక్కాయి. ముఖ్యంగా పులివెందులలో వైసీపీ పరువుని పూర్తిగా తీసేసింది టీడీపీ. ఆ స్థాయిలో ఎన్నికల ప్రచారం చేపట్టింది. ఖైదీల వలె దుస్తులు ధరించిన కొంతమంది యువకులు వీధుల్లో తిరుగుతూ వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. ఇటు కూటమి మాత్రం పులివెందులలో వైసీపీని ఓడించి, జగన్ కి గట్టి సమాధానం చెప్పాలని చూస్తోంది. పోటా పోటీ ప్రచారంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. అధికార దుర్వినియోగం జరుగుతోందంటూ ఆర్రడీ వైసీపీ రచ్చ చేస్తోంది. పులివెందుల ఉప ఎన్నిక కాబట్టి, బాబాయ్ హత్య కేసుని కూటమి హైలైట్ చేస్తోంది. బాబాయ్ ని హత్య చేయించిన అబ్బాయ్ బ్యాచ్ కి ఓట్లు వేద్దామా అంటూ ప్రశ్నిస్తూ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కించారు టీడీపీ నేతలు.

# వరుస విజయాలతో దూసుకుపోతున్న విజయవాడ సన్ షైనర్స్

- కాకినాడ కింగ్స్‌పై 24 పరుగుల తేడాతో గెలుపు
- 171 పరుగులకే ఆలౌట్ అయిన కాకినాడ కింగ్స్
- అతి తక్కువ బంతుల్లో జహీర్ అబ్బాస్ హాఫ్ సెంచరీ
- 19 బంతుల్లో 57 పరుగులు సాధించిన జహీర్ అబ్బాస్
- 19 బంతుల్లో 4 సిక్సర్లు, 7 ఫోర్లుతో చెలరేగి ఆడిన జహీర్ అబ్బాస్
- 3 ఓవర్లలో మూడు వికెట్లు తీసిన తన్నీరు భరత్



ఐపీఎల్ సీజన్ -4 లో విజయవాడ సన్ షైనర్స్ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని ఏసీఏ - వీడీసీఏ అంతర్జాతీక క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన నాలుగో మ్యాచ్ లో విజయవాడ సన్ షైనర్స్ కాకినాడ కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో విజయవాడ సన్ షైనర్స్ జట్టు కాకినాడ కింగ్స్ పై 24 పరుగుల తేడాతో విజయం సాధించి ఈ టోర్నీలో రెండవ విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 195 పరుగులు చేయగా 196 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన కాకినాడ కింగ్స్ 19.1 ఓవర్లలో విజయానికి మరో 24 పరుగుల దూరంలో ఉండగా 171 పరుగులకు ఆల్ అవుట్ అయింది. రెండో విజయం ఖాతాలో వేసుకున్న విజయవాడ సన్ షైనర్స్ టీమ్ బ్యాటింగ్ , బౌలింగ్ లో తన సత్తా చూపించింది మొదట బ్యాటింగ్ చేసిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 195 పరుగులు సాధించింది. విజయవాడ సన్ షైనర్స్ జట్టు బ్యాటర్లలో జహీర్ అబ్బాస్ 19 బంతులలో 4 సిక్స్ లు, 7 ఫోర్ లతో 57 పరుగులు సాధించి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అదేవిధంగా మరో బ్యాటర్ గరిమెళ్ళ సాయి పూర్ణ తేజ 38 బంతుల లో 2 సిక్స్ లు 3 ఫోర్ లతో 46 పరుగులు సాధించి అతనికి అండగా నిలిచాడు. వీరి ఇరువురితోపాటు ఎం.అభినవ్ 26, ధీరజ్ కుమార్ 23 ఎం.వంశీకృష్ణ 19, పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. . కాకినాడ కింగ్స్ బౌలింగ్ విభాగంలో ఎం. ఆంజనేయులు 3 వికెట్లు, కే సుదర్శన్ 2 వికెట్లు తీశారు.అనంతరం బ్యాటింగ్ కు దిగిన కాకినాడ కింగ్స్ జట్టులో పి.అర్జున్ టెండూల్కర్ 27 బంతులలో 4 సిక్సులు, 3 ఫోర్ లతో 48 పరుగులు, కెప్టెన్ శ్రీకర్ భరత్ 21 బంతులలో 3 సిక్స్ లు 2 ఫోర్ లతో 34 పరుగులు, ఎం.రవి కిరణ్ 12 బంతులలో 3సిక్సులు 2 ఫోర్ లతో 31 పరుగులు మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరు ఆశించిన మేర రాణించకపోవడంతో కాకినాడ కింగ్స్ జట్టు ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ లోన్ మెరుపు వేగంతో అర్ధ సెంచరి సాధించిన జహీర్ అబ్బాస్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న జహీర్ అబ్బాస్ కు మెడల్, పదివేల రూపాయల చెక్కును ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అందించగా, పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న జహీర్ అబ్బాస్ (విజయవాడ సన్ షైనర్స్) కు పదివేల రూపాయల చెక్కు ను ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ఆస్కార్ వినోద్ అందించారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న ఎమ్.ఆంజనేయులు (కాకినాడ కింగ్స్) కు ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్ ప్రశాంత్ పదివేల రూపాయల చెక్కును అందించారు.

# కైకలూరును కృష్ణా జిల్లాలోనే కొనసాగించండి

## ఏలూరు జిల్లాలో విలీనం చేయడం వల్ల ప్రజలుకు తీవ్ర ఇబ్బందులు

## రాజధాని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఆవేదన



ఏలూరు : కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలోనే కొనసాగించాలని రాజధాని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో సాగు, తాగు నీరుకు కైకలూరు ప్రాంత రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో విలీనం చేయడం వల్ల నీటి యుద్ధాలు తప్పవని గతంలో ఈ నియోజకవర్గ ప్రజలు వేడుకున్నా.. గత ప్రభుత్వం వారి మాటలను మాత్రం పట్టించుకోలేదని గుర్తు చేశారు.ఆదివారం కైకలూరులో అంబుల వైష్ణవి విలేకర్లతో మాట్లాడుతూ.. భౌగోళికంగా ప్రభుత్వ శాఖలన్నీ కృష్ణా జిల్లాలోనూ పరిపాలన ఏలూరు జిల్లాలో జరగడంతో ఈ ప్రాంత ప్రజలతోపాటు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలను తిరిగి కృష్ణా జిల్లాలో కలిపేందుకు ఏర్పాటు చేసిన సబ్ కమిటీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి వినతిపత్రం అందజేస్తానని అంబుల వైష్ణవి స్పష్టం చేశారు.అలాగే ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆమె పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రతి ఒక్కరూ రూ.116 విరాళం అందించి రాజధాని నిర్మాణానికి సహకరించాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి విజ్ఞప్తి చేశారు.గతంలో రాజధాని అమరావతి పరిరక్షణ సమితి (ఐకాస) నేతలకు కృష్ణాజిల్లా ముదినేపల్లికి చెందిన దీంతో రాజధాని బ్రాండ్ అంబాసిడర్గా అంబుల వైష్ణవి పేరును సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతరం తాను చదువుకుంటున్న పాఠశాలను రూ.4లక్షలతో అభివృద్ధి చేసింది. అలాగే 400 మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించాలని గతంలో పిలుపునిచ్చారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
BANAGANAPALLI
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
11.11.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground Floor, H No 1-7-9-1,
Main Road, Opposite RTC Bus Stand,
Banaganapalle, Nandyal District,
Andhra Pradesh State, Pin - 518124.
Phone No - 09188903092, 09567937837.
Email id - mgban3542@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 11 ఆగస్టు 2025
suryaeditpage@gmail.com

## అపార్ట్మెంట్లు



నాడు కొమ్మకొమ్మన
వేళ్ళాడుతూ పిట్టల గూళ్ళు
నేడు కాలనీ కాలనీకి
కడుతున్న అపార్ట్మెంట్లు!
కీకారణ్యమైనా జనారణ్యమైనా ఒకటే
ఏ గూటి పాట్లు ఆ గూటివి
ఉదయం ఎగిరి పోవడాలు
సాయంత్రం గూటికి చేరడాలు!
పగలంతా నిశబ్దం నివాసం
రాత్రంతా సమస్యల ఆవాసం
పక్షులవి కిచకిచల పలుకులు
మనషులవి కీచులాటల బతుకులు!
రెక్కాడితే కాని ఎగరని పక్షులు
రెక్కాడితే కాని నిండని డొక్కలు
భవనాలన్నీ వనాలను తలపిస్తున్నాయి!
మనుషులు మానవత్వం వొదిలి
విహరిస్తున్నారు!!

**జగ్గయ్య.జి, 9849525802**


## నా కలల సుందరి




తన రూపం
ఎల్లోరా%శౌ% శిల్పం
తన ముంగురులు
మొగలి తీగలు
తన స్వరం%శౌ
%కోయిల గానం
తన మనసు
పాలంత స్వచ్ఛం
తన మాటలు
తేనె పలుకులు
తను కదిలొస్తే
నా తనువు గాల్లో
తేలిపోతుంది
తను కనపడకుంటే
నా కనులకు కునుకుండదు
తను దూరమైతే
నా మనసుకు ఏదో కలత
తను దగ్గరకొస్తే
నా గుండె చప్పుడు రెట్టింపు
తనతో మాట్లాడాలనుంది
మాట్లాడాలంటే నాకు
బిడియం
తను ఎక్కడ
వద్దంటుందేమోనని
తనకి దూరంగా ఉంటే
ఏదో కోల్పోయిన బాధ
తనకి దగ్గరగా ఉంటే
ఎలా స్పందిస్తుందోనన్న
భయం
దూరంగా ఉండలేక
దగ్గరగా వెళ్లలేక
నా మనసు వ్యాకులతకి
లోనవుతోంది.

**– కోనేటి నరేష్
8499847863.**


## పుడమి పులకరింత



ఇదేమిటి మనపై
కాలం పగపట్టినట్లు
మాటలు బిగిసిపోతున్నాయి.
నిన్ను ప్రశ్నగా మార్చి
సమాధానం కాకుండా చేసి
ఏం చేయాలనో ?
నిశ్శబ్దాన్ని గుంటగా మార్చి
ఏదో పూడ్చాలన్న
మాయజాలం వినిపిస్తుంది.
ఇష్టానికి అనుమాన
అవమానాలా?
సంతోషాలను ఓర్చలేక
పక్కనే పిచ్చి భయలా?
గొప్ప నిర్మాణంలో పునాది
శత్రువా?
ఒకే వేరు గల ఊహలో
వింత పూతలు,పూలు,
కాయలు
గాయం పచ్చగా
కాలం బాధగా మారి
మనసు వెనక్కి నడుస్తున్నా
నమ్మకాన్ని పూజిద్దాం.
ఒకరికి ఒకరం వరంగా
గెలుపు కోరుకుందాం.
ఎప్పటికీ నిజాన్నే నేను.
ఎప్పుడూ నిజానివే నీవే.
మార్పు మరణంలోనే
సాధ్యం.

**చందలూరి నారాయణరావు
9704437247**


## కాలం ...కవ్విస్తుంది



నిజాన్ని
కాల్చేసినా...పూడ్చేసినా
మాయచేసి మసిపూసినా
ఏదో ఒకరోజు
కాలం...దాన్ని
వెలికతీయకమానదు
ప్రతిభను
అడ్డుకోవాలని...ఓడించాలని
ఎంత ప్రయత్నించినా
ఏదో ఒకరోజు
కాలం...దాని నుండి
బయటపడేయకుండదు
న్యాయం చేయక
బాధించి...భయపెట్టి
అవకాశం
ఇవ్వనంతమాత్రాన
ఏదో ఒకరోజు
కాలం.... వెతుక్కుంటూ
రాకుండదు
కాలం ...కవ్విస్తుంది
అంతే
గెలిపించక మానదు
మన పట్టుదల
వీడకూడదంతే

**డా. బాలాజీ దీక్షితులు పి.వి
8885391722**

## ఊపిరి లాగే...



ఉన్నప్పుడు ఉనికి తెలీదు
దూరమైతే కునుకు పట్టదు
ప్రాణం లాగే...
ఉన్నంత సేపూ ఉత్సవం
వెన్నంటి లేనప్పుడు నిర్జీవ శిల్పం
దాని పేరు స్నేహం
వీడిపోని జీవన పరిమళం.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
ఫోన్ : 9440836931.**



# చంద్ర వంశరాజులు, పురూరవ, పరశురాముల కథ

## శ్రీ మహాభాగవత కథ-48



**వనం జ్వాలా నరసింహారావు
80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

శ్రీరామచంద్రుడి కుమారుడు కుశుడికి అతిథి, అతడికి, నిషధుడు జన్మించారు. అలా ఆ పరంపరలో, పద్దెనిమిదోవాడిగా మరువు అనే రాజశ్రేష్టుడు జన్మించాడు. ఆయన కలాపమనే గ్రామంలో వుంటున్నాడు. కలియుగాంతంలో ఈ సూర్యవంశం నశిస్తుంది. అప్పుడు మరువు తిరిగి సూర్యవంశాన్ని పునరుద్ధరిస్తాడు. మరువు కుమారుడు ప్రసుశ్రుతుడు. అతడి కుమారుడు సంధి. అతడికి అమర్షణుడు, అమర్షణుడికి మహస్వంతుడు జన్మించారు. మహస్వంతుడి కుమారుడు విశ్వసాహ్యుడు. అతడి కొడుకు బృహద్బలుడు. ఇతడినే భారత యుద్ధంలో అభిమన్యుడు సంహరించాడు. బృహద్బలుడి తరువాత ఆ వంశక్రమంలో చివరగా సుమిత్రుడు జన్మిస్తాడు. అతడి తరువాత సూర్యవంశం వుండదు.

ఇక్ష్వాకుడి మరో కుమారుడు నిమి. ఇతడు వశిష్టుడి శాపానికి గురై మరణిస్తాడు. అలాగే నిమి శాపవశాన వశిష్టుడు మిత్రావరుణుల వల్ల ఊర్వశికి జన్మించాడు. శాపగ్రస్తుడై మరణించిన నిమి కళేబరాన్ని వృద్ధులైన మునులు మథించగా, ఒక కుమారుడు జన్మించాడు. లోకం ఆయన్ను 'జనకుడు' అని పిలవసాగింది. అతడినే వైదేహుడని, మిథిలుడని కూడా అన్నారు. అతడి వల్ల నిర్మించబడిన నగరమే మిథిలానగరం. జనకుడి వంశంలో ఒకరి తరువాత ఒకరిగా, హ్రస్వరోముడికి సీరధ్వజుడు జన్మించాడు. అతడు యజ్ఞం చేయడానికి భూమిని దున్నిస్తుంటే నాగలి కర్రుకు సీత జన్మించింది. సీరధ్వజుడికి కుశధ్వజుడు, అలా, ఆవరుసలో చివరకు కృతికి మహావశి జన్మించారు. వీరిని మైథిల ప్రభువులనేవారు. వీరంతా ఆత్మజ్ఞానం కలవారే!

ఇదిలా వుండగా, జగన్నాథుడైన శ్రీమహావిష్ణువు నాభి కమలం నుండి పుట్టిన బ్రహ్మకు అన్ని విధాల సాటిరాగల వాడైన అత్రి జన్మించాడు. ఆయన ద్వారా చంద్రుడు జన్మించి, తారా సమూహానికి ప్రభువైనాడు. ఒకనాడు అతడు దేవతల గురువు బృహస్పతి ఇంట్లో చొరబడి ఆయన భార్యను ఎత్తుకొచ్చాడు. అదే సమయంలో దేవాసుర యుద్ధం జరుగుతుండడం వల్ల, శుక్రుడు, రాక్షసులు చంద్రుడి పక్షం చేరి బృహస్పతిని తరిమేశారు. శివుడు, దేవేంద్రుడు బృహస్పతికి అండగా నిలిచారు. చివరకు బ్రహ్మ జోక్యం చేసుకోవడం వల్ల చంద్రుడు గర్భిణైన తారను ఆమె భర్త బృహస్పతికి అప్పచెప్పాడు. తార మగబిడ్డను కన్నది. బృహస్పతి, చంద్రుడు ఇద్దరూ ఆ బిడ్డ తనదే అను వివాదపడ్డారు. బిడ్డకు తండ్రి ఎవరని బ్రహ్మ తారను అనునయంగా అడగ్గా, సిగ్గుతో ఆమె, చంద్రుడని సమాధానం ఇచ్చింది. ఆ బిడ్డకు బుధుడు అని పేరు పెట్టి చంద్రుడికి అప్పగించాడు బ్రహ్మ.

చంద్రుడి కొడుకు బుధుడికి, ఇళాకన్యకు పురూరవుడు జన్మించాడు. పురూరవుడి శౌర్యపరాక్రమాలు విన్న ఊర్వశి భూలోకానికి వచ్చి పురూరవుడిని ఆకట్టుకుంది. తనను ప్రేమించమని ఆమెను వేడుకున్నాడు. ఊర్వశి రెండు గొర్రెలను చూపించి, ఆరెంటినీ ఎప్పుడూ వెంటవుండి కాయాలనీ, తన ఎదుట అతడు వివస్త్ర కాకూడదనీ నిబంధన విధించింది. దానికి ఒప్పుకుని ఇద్దరూ ఒకటై ఆనందించసాగారు. ఊర్వశీ, పురూరవులు రాత్రీ–పగలు తేడా లేకుండా గడపసాగారు. దేవేంద్రుడు ఊర్వశి లేదన్న విషయం తెలుసుకుని, ఆమెను వెతకడం కొరకు గంధర్వులను పంపాడు. వారు భూలోకం వచ్చి ఊర్వశి గొర్రెలను పట్టుకోగా అవి అరిచాయి. వెంటనే ఊర్వశి గొడవ చేయడంతో, తన ఒంటిమీద బట్ట వున్నదీ–లేనిదీ చూసుకోకుండా పురూరవుడు, దిగంబరంగా, దొంగల వెంటబడి, వారినుండి గొర్రెలను విడిపించాడు. ఆయన దిగంబరుడిగా కనిపించడంతో ఊర్వశి మాయమై పోయింది. ఆయన ఆమె కోసం వెతకగా సరస్వతీ నది ఒడ్డున కనిపించింది. రమ్మని అడిగితే రానని, ఏడాది తరువాత తన దగ్గరికి వస్తే ఆయన కుమారులను చూపిస్తానని అన్నది. ఆయన రాజధానికి తిరిగి వెళ్లిపోయాడు.

సంవత్సరం తరువాత ఊర్వశి దగ్గరికి వెళ్తే ఆమె తనను తీసుకుపోవాలంటే గంధర్వులను ప్రార్థించాలి అన్నది. ఆయన అలా చేయగా, వారు ఆమెకు మారుగా అతడికి ఒక అగ్నిస్థాలిని ఇచ్చారు. అది ఊర్వశి కాదని తెలుసుకుని అడవిలో వదిలేశాడు. కొంతకాలానికి త్రేతాయుగం ప్రవేశించింది. పురూరవుడి మనస్సులో మూడు వేదాలు మూడు కర్మ మార్గాలుగా పొడగట్టాయి. అప్పుడాయన అడవికి పోయి, అక్కడ జమ్మి వృక్షంలో నుండి పుట్టిన ఒక రావి చెట్టును చూశాడు. ఆ రావితో రెండు అరణులు తయారు చేశాడు. ఒకదాన్ని తానుగాను, మరొకదాన్ని ఊర్వశిగాను, రెంటి మధ్యలో వున్న కొయ్యను కుమారుడిగాను భావించి, మంత్ర పఠన చేస్తూ మథించసాగాడు. అప్పుడు జాతవేదుడు అనే అగ్ని సంభవించింది. ఆ అగ్ని మూడు రూపాలలో వర్ధిల్లి, పురూరవ కుమారుడని కల్పించబడింది. ఆ అగ్ని పురూరవుడిని పుణ్యలోకాలకు పంపడానికి కారణమైంది. ఊర్వశిని కనుక్కోవడానికి ఆ అగ్నితో యజ్ఞం చేశాడు పురూరవుడు. అతడే వేద విభాగం కూడా చేసి ఊర్వశి వున్న గంధర్వలోకానికి వెళ్లాడు. ఊర్వశి ఆతడికి తన కడుపు పంటగా ఆరుగురు కుమారులను చూపింది. వారి సంతతి వాడే గంగా ప్రవాహాన్ని పుక్కిట పట్టిన జహ్నుడు. అతడి సంతతికి చెంది, కుశాంబుడికి జన్మించినవాడే గాధి.

గాధికి సత్యవతి అనే కుమార్తె పుట్టింది. ఆమెను ఋచికుడు అనే బ్రాహ్మణుడు వివాహమాడాడు. సత్యవతికి జమదగ్ని జన్మించాడు. సత్యవతే కౌశికి అనే నది పేరుతో లోకపావనిగా ప్రవహించింది. జమదగ్ని రేణువు కుమార్తె రేణుకను వివాహమాడాడు. పురుషోత్తముడైన విష్ణుమూర్తి అంశగా పరశురాముడు జమదగ్నికి పుత్రుడుగా జన్మించాడు.

ఇదిలా వుండగా, హైహయవంశంలో కార్తవీర్యార్జునుడనే రాజు దత్తాత్రేయుడిని ఆరాధించి వేయి చేతులను పొందాడు. అణిమాదిసిద్ధులను పొంది భూమ్మీద వెలుగొందాడు. ఒకనాడు అతడు విర్రవీగుతూ రేవానది సచ్ఛమైన జలాల్లో క్రీడిస్తూ, తన చేతులతో నదీప్రవాహాన్ని అడ్డుకున్నాడు. పైకుబికిన నీరు దండయాత్రకై బయల్దేరిన రావణాసురుడిని చుట్టుముట్టింది. రావణుడు వెంటనే కార్తవీర్యార్జునుడి మీద యుద్ధానికి దిగాడు. కార్తవీర్యార్జునుడు రావణుడిని పట్టి, మోకాళ్లతో తన్ని, తన సేవకులతో బోనులో పెట్టించి, తనతో మాహిష్మతీ నగరానికి తీసుకువచ్చాడు. ఆ తరువాత విడిచి పెట్టి, ఎక్కడా వీరుడనని చెప్పుకోవద్దని అవమానకరంగా మాట్లాడాడు.

మరో రోజున కార్తవీర్యుడు వేటకు వెళ్లి, జమదగ్ని ఆశ్రమానికి పోయాడు. ఆయన రాజును గౌరవించి, తన హెూమధేనువును రప్పించి, రాజుకూ–అతడి సేనకూ మృష్టాన్నాన్ని సమకూర్చాడు. రాజు ఆ హెూమధేనువును పట్టి తెమ్మన్నాడు తన భటులను. అది అంబారావం చేస్తున్నా వినిపించుకోకుండా భటులు దాన్ని లాక్కొచ్చారు. రాజు వెళ్లిన తరువాత ఆశ్రమానికి వచ్చిన పరశురాముడికి తండ్రి ఈ విషయం చెప్పాడు. రాజుమీద యుద్ధానికి బయల్దేరాడు పరశురాముడు. అతడిని 'వెర్రి బాపనయ్' అని హేళన చేశాడు కార్తవీర్యార్జునుడు. అతడి సైనికులు పరశురాముడిని ఆయుధాలతో బాధించారు. ఆ సేనలను తన బాణవర్షంతో ముంచెత్తి రూపుమాపాడు పరశురాముడు. కార్తవీర్యార్జునుడు స్వయంగా యుద్ధానికి దిగాడు. భీకరమైన బ్రాహ్మణ–క్షత్రియ యుద్ధం కొనసాగింది. ధనుర్విద్యలో మేటైన పరశురాముడు తన గండ్రగొడ్డలితో కార్తవీర్యార్జునుడి చేతులను, తరువాత తలను తెగనరికాడు. పరశురాముడు హెూమధేనువును తోలుకొచ్చి తండ్రికి అప్పచెప్పాడు. రాజును చంపిన పాప పరిహారార్థం ఏడాది పాటు తీర్థయాత్రలు చేయమని కొడుక్కు సలహా ఇచ్చాడు జమదగ్ని. ఆయన అలా చేసి ఆశ్రమానికి తిరిగి వచ్చాడు.

కొంతకాలం తరువాత ఒకనాడు జమదగ్ని భార్య రేణుకాదేవి నీళ్లు తేవడానికి గంగానదికి వెళ్లింది. అదే సమయంలో అక్కడ అప్సరసలతో కలిసి స్నానం చేస్తున్న చిత్రరథుడనే గంధర్వుడిని ఆసక్తిగా చూస్తూ నీరు తెచ్చే విషయం మర్చిపోయింది. ఆలశ్యంగా వచ్చిన భార్యను చూసి దానికి కారణాన్ని దివ్యజ్ఞానంతో పసిగట్టాడు జమదగ్ని. కొడుకులను పిలిచి ఆమెను చంపమని ఆజ్ఞాపించాడు జమదగ్ని. వారు ఆయన మాట వినకపోవడంతో కొడుకులనూ, భార్యనూ చంపమని పరశురాముడిని ఆదేశించాడు. ఆయన తండ్రి చెప్పినట్లే వారిని నరికి చంపేశాడు. ఆ తరువాత తండ్రిని సమీపించి వారిని బతికించమని ప్రార్థించాడు. ఆయన అలాగే అని వారిని బతికించాడు.

పరశురాముడు ఆశ్రమంలో లేని సమయంలో కార్తవీర్యార్జునిడి కుమారులు ఆశ్రమానికి వచ్చి భీభత్సాన్ని సృష్టించి, జమదగ్ని శిరస్సు ఖండించి వెళ్లిపోయారు. పరశురాముడు రాగా, అతడిని చూసి, తల్లి ఇరవై ఒక్క సార్లు తల కొట్టుకుని ఏడ్చింది. పరశురాముడు వెంటనే పోయి కార్తవీర్యార్జునుడి కుమారులందరినీ హతం చేశాడు. అంతటితో ఆగకుండా 21 సార్లు దండెత్తి ఎక్కడెక్కడున్న రాజులందరినీ వెతికి–వెతికి మరీ చంపాడు. భూమ్మీద రాజు అనే పదం లేకుండా చేశాడు. తరువాత శమంత పంచకంలో రాజుల రక్తాన్ని తొమ్మిది మడుగులు చేసి, తన తండ్రి శిరస్సును ఆయన దేహానికి కూర్చి యాగం చేశాడు. జమదగ్ని సశరీరుడై తపోబలం వల్ల వినువీధిలో సప్తర్షి మండలంలో సప్తమ మునిగా విరాజిల్లాడు. పరశురాముడు తరువాతి మన్వంతరంలో సప్తర్షులలో స్థానాన్ని అలంకరిస్తాడు. ఆ తరువాత అతడు మహేంద్రగిరికి తపస్సుకై పోయాడు.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

# కృష్ణతత్వం తెలిపే "కృష్ణ చరిత శతకం"




ప్రక్రియ ఏదైనా సరే అందులో పిల్లలకు అర్థమయ్యే రీతిలో రచనలు రాయ డంలో సిద్ధహస్తులు బాల సాహిత్యకారులు. అంతే కాకుండా తాము రచనలు చేయడం మాత్రమే కాకుండ, బడి పిల్లలతో రచనలు చేయిస్తూ బాల సాహిత్యా న్ని బతికిస్తున్నారు అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అంతేకా కుండా మాతృభాష మీద విద్యార్థులకు చక్కటి మమతాను రాగాలను వాత్సల్యాన్ని విద్యార్థులకు కలిగిస్తూ మాతృభాష మీద పట్టు పెంచేలాబాల సాహిత్య కారు లు కృషి చేస్తున్నారు.విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను తట్టి లేపి భవిష్యత్తులో గొప్ప రచయితలు కావడానికి బాల్యంలోనే విద్యార్థులకు సాహిత్య బీజాన్ని వేయడానికి భాషాభిమానులు ఉపాధ్యాయులు నడుం బిగించారు.

తెలుగు భాషా ఉపాధ్యాయులు యువ కవి ఉండ్రాళ్ళ రాజేశం గారు తాను వివిధ రకాల సాహిత్య ప్రక్రియలలో రచనలు చేస్తూ విద్యార్థుల చేత రచనలు చేయిస్తూ ప్రోత్సహిస్తున్నారు. అంతేకాకుండా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తు విద్యార్థులలో సాహిత్యాభిలాషను పెంపొందిస్తున్నారు. ఉండ్రాళ్ల గారు. దాదాపు తను ప్రచురించినవి పాతిక పుస్తకాలు. తాను రాసినవి కొన్ని ,సంపాదకులుగా వ్యవహరించినవి మరి కొన్ని.

జాతీయ భావాలు కలిగి ఉండి సామాజిక స్పృహను కలిగిస్తూ వివిధ సాహిత్య ప్రక్రియలలో సిద్ధహస్తులుగా ఉన్న ఉండ్రాళ్ల రాజేశం గారి కలం నుండి జాలువారిన ఆట వెలుగు పద్యాలతో కూడిన పుస్తకము . ఇది కృష్ణ తత్వాన్ని తెలిపే కృష్ణ చరితం శతకం. ఇందులోని ప్రతి పద్యం శ్రీకృష్ణుని లీలామృతాలన్నీ కూడా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి .

యాదవ కులంలో పుట్టిన కవి గారు తమ యాదవ కుల దైవాన్ని స్తుతిస్తూ స్మరించుకుంటు 108 ఆట వెలది పదాలతో కృష్ణ చరిత శతకం రచించాడు. ఇందులో బాలకృష్ణ ,చిన్ని కృష్ణ ,రుక్మిణి కృష్ణ ,యశోద కృష్ణ అని నాలుగవ పాదంలో మకుటంగా చేర్చడం బాగుంది. సరళమైన పదాలతో, చదవడానికి మనో జనరంజకంగా భారతంలోని శ్రీకృష్ణుని మొత్తం జీవిత చరిత్రను అవగతం చేశారు కవి గారు.

**"కష్టం మించ కుండ కలమును కదిలించి / రచన సేద్యమందు రాయ నాకు
దారి చూపగలవు దండిగా గణపయ్య/ కల్మషంబు లేని సకల కార్యకృష్ణ"**

అంటూ ఆది దేవుడైన గణపతిని స్మరిస్తూ మొదలుపెట్టడం, ఎలాంటి ఆటంకాలు కలుగకుండ చూడమంటూ
విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నాడు. అందుకే కాబోలు అవలీలగా విజయవంతంగా శతకాన్ని పూర్తి చేశాడు.

**"చేవ గలిగి మురళి గోవర్ధనగిరిని / చిటిక నేలు నెత్తి చిత్రముగను
దాపుగాంచి జనులు దండిగా జేజేలు / పూజ చేసినారు పూర్ణ కృష్ణ"**

యనుచు చిటికెన వ్రేలు మీద గోవర్ధనగిరి నెత్తి యాదవ పశుసంపదను, మనుషులను కాపాడినాడు కృష్ణుడు. అలాంటి కృష్ణున్ని పూజించిన తీరు ఈ పద్యంలో చక్కగా వివరించారు రచయిత ఉండ్రాళ్ళ .

స్నేహ బంధానికి చక్కటి తార్కానంగా శ్రీకృష్ణ కుచేల బంధాన్ని క్రింది పద్యంలో రమ్యంగా వివరించాడు రాజేశం గారు.

**"ద్వారమందు నిలిపి దండించ బోవగా/ బాల్య మిత్రుడి గని వచ్చి నిలచి
స్వాగతంబు పలికే సకల మర్యాదలతో / చిత్రపంచినాడు కుచేల కృష్ణ"**


శిష్యుడు గురువు ఇచ్చిన గురుదక్షిణ సకటి క్రింది పద్యంలో వివరించిన తీరు బాగుంది .

**"సకల శాస్త్రమందు సాందీప గురువర్య విద్య నేర్పినాడు విలువతోడ
గుర్తుగా చూపి గురుదక్షిణముగాను కొడుకునిచ్చినాడు గోపికృష్ణ"**

108 పద్యాలలో ప్రతి ఒక్క పద్యం కృష్ణుడిని తలుచుకుంటూ శ్రీకృష్ణుడి లీలలను ఆటవెలది పద్యాలతో అందించే ప్రయత్నం చేసినాడు రచయిత. చదవడానికి చాలా సులభంగా ఉన్నటువంటి పద్యాలు భావ సహితంగా ఆబాల గోపాలన్ని అలరిస్తున్నది అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నేటి కాలం పిల్లలకు శ్రీకృష్ణుడు లీలలను ఆయన తత్వాన్ని ఈ కృష్ణ చరిత శతకము ద్వారా తెలియ చెప్పవచ్చు. అంతే కాక చదివినట్లయితే తప్పక భక్తి తత్వాన్ని అలవరుచుకొని ఆ భగవంతుని లీలలను ఆస్వాదిస్తారని వాస్తవము . ఇందులో ఎంత మాత్రం సందేహం లేదు. ఈ పుస్తకము ముఖ చిత్రం చిన్ని కృష్ణుని తో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దినారు. ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 53. పుస్తకము ధర 50 రూ.ఇలాంటి మరెన్నో భక్తి శతకాలు యువకవి ఉండ్రాళ్ళ రాజేశం గారి కలం నుండి రావాలని ఆశిస్తూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా వస్తున్న కృష్ణ తత్వమును తెలియజేసే కృష్ణ చరిత శతకాన్ని రాసినందుకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేద్దాం .

**పుస్తక ప్రతులకు: ఉండ్రాళ్ళ రాజేశం, 9966946084**
**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

# "వరాల బేరం" పిల్లల కథల సంపుటి




బాలసాహిత్యం అనగానే పిల్లల ఎద లో ప్రవేశించి వారి ఊహాల్ని ,కలల్ని లక్షల అక్షరాల మూటగా మార్చడమే. అంతేకాకుండా కమ్మటి మకరందాన్ని పిల్లలకి అందించడమేయని చెప్పవచ్చు. బాల సాహిత్య వేత్తలకు భాష పట్ల ఎంతో మమకారం ఉంటుందనేది వాస్తవం. అంతేకాకుండా సామాజిక బాధ్యత కూడా బాల సాహిత్య కారుల్లో ఉంటుంది .వారు రాసే వివిధ రకాల సాహిత్య ప్రక్రియలు పద్యమైనా, గేయమైన, కథ ఏదైనా సరే కడుపు నింపేటటువంటి కమ్మటి ముద్దలాగా ఉంటాయి.

టెక్నాలజీ పెరిగిపోయినటువంటి నేటి కాలంలో పిల్లలందరూ టీవీలు సెల్ఫోన్లతోనే కాలక్షేపం చేస్తూ వివిధ రకాలైన ఆన్లైన్ గేమ్ లు ఆడుతూ మానసిక వ్యాధులను కొనితెచ్చుకుంటున్నారు. ఇలాంటి సమయంలో చక్కటి భాషతో కూడుకున్నటువంటి మాధుర్యాన్ని పంచేటటువంటి, మాటలతో చక్కటి కథలను అందించే ప్రయత్నం చేశారు రచయిత కళ్ళేపల్లి తిరుమల రావు గారు. ఈయన రాసిన తొలి కథల సంపుటి వరాల బేరం. ఇందులో మొత్తం కథలు 31. ప్రతి కథలో చక్కటి సందేశాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ కథలన్ని వివిధ రకాల పత్రికల్లో ప్రచురించ బడ్డాయి. వృత్తిరీత్యా తెలుగు పండితులుగా పనిచేస్తున్న రచయిత తిరుమల రావు గారు 1991 లోనే సాహిత్యంలోకి అడుగుపెట్టారు. తన తొలి పిల్లల కథల సంపుటిగా "వరాల బేరం" తీసుకురావడం అభినందనీయం.

"యుద్ధము ఎందుకు"? అనే కథలో ఇద్దరు రాజులు యుద్ధం చేసుకోవడం ద్వారా నష్టాలే సంభవిస్తాయి. అందుకే ఒకరు ఒకరు సహాయం చేసుకుంటూ ఎదగాలనే చక్కటి సందేశాన్ని చెబుతూ, యుద్ధాన్ని మాన్పించే కథ చాలా బాగుంది.. ఈ కథ ద్వారా పిల్లల్లో శాంతిని నెలకొల్పాలి అనే భావన నాటే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రచయిత అభినందనీయులు.

ఎరో కథ" వరాల బేరం". ఈ కథలో బసవయ్య సోమరితనంగా బతకాలని నిర్ణయించుకున్నాడు. దేవుడిని చూడాలనుకుని స్వామి దగ్గరికి వెళ్లడం దేవుడిని బంగారు నాణెములు అడుగుతానని చెప్పడం ,ఆ స్వామీజీ అతని కళ్ళు తెరిపించాలని దేవుడు నాకు కలలో కనిపించి నీకు బంగారు నాణెములు ఇస్తాడట కానీ నీ చేయి ,కాలు,నాలుక ,కండ్లు తనకు కావాలని అడిగాడు. మరిస్తావా ? అనీ స్వామీజీ చెప్పాడు. అప్పుడు బసవయ్య శరీరంలోని అన్ని అవయవాలను ఇచ్చిన తర్వాత బతకడమే వృధా అందుకే వాటిని ఉపయోగించుకుని బతకడమే తన విధి అని తెలుసుకొని సోమరితనాన్ని విడిచిపెట్టి పని చేసుకుంటూ బతికాడు. ఈ కథలో "సోమరితనం వద్దుబి కష్టం చేసుకోవడమే ముద్దు "అనే సందేశాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు రచయిత. కథల సంపుటికి ఈ కథ పేరే శీర్షిక గా పెట్టడం జరిగింది.

"పని గుట్టు "కథలో ప్రపంచంలో చాలామంది వివిధ రకాల పనులను చూసి, అనుకరించడం ద్వారానే నేర్చుకుంటారు. ఎవరో నేర్పుతారని ఎదురు చూడకూడదు.

మనకు కావలసిన దాన్ని మనమే నేర్చుకోవాలి. ఏ పనికిపోయినా ఇదే పనిలోని లోగుట్టు అనే మంచి విషయాన్ని రచయిత అందించారు.

నేటి విద్యార్థులకు చక్కటి సరిపోయినటువంటి కథ " తగినంత సమయం". పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి మరి రోజు చదువుతున్నావని తండ్రి అడిగినప్పుడల్లా ఇప్పటినుండి చదవడం ఎందుకు? పరీక్షలకు నెల రోజుల ముందే చదువుతానని చెప్పడం, దానికి తండ్రి అన్ని పాఠ్యాంశాలు ఒకేసారి చదవలేం గుర్తు పెట్టుకోలేము. పరీక్షలు వచ్చినప్పుడు చదవడానికి సమయం కావాలి. ఈ సంవత్సరం ప్రారంభం నుండే చదవాలి . అప్పుడే ఎక్కువ మార్కులు సాధిస్తాం అని చెప్పాడు. చెప్పిన మాటలు విన్న సంతోష్ బద్ధకాన్ని వదిలిపెట్టి ఏరోజు పాటల 60 చదివి పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించారు ఈ కథలో ఎప్పటి పని అప్పటి పూర్తి చేసుకోవాలని చక్కటి నీతిని అందించడం గొప్ప విషయం

ఇలా ప్రతి కథలో రచయిత మంచి సందేశాన్ని అందించే ప్రయత్నం చేశారు. దేని ప్రత్యేకత దానికకే ఉంది. "వరాల బేరం" కథల సంపుటి ప్రతి విద్యార్థి చేతిలో తప్పనిసరిగా ఉండాల్సింది ఆబాల గోపాలన్ని అలరించేటటువంటి చక్కటి కథల సంపుటి. తొలి ప్రయత్నం లోనే రచయిత కళ్లేపల్లి తిరుమల రావు గారు అందించడం గొప్ప విషయం.ఆద్యంతం ఆసక్తిగా ఉన్నాయి. ఇలాంటి కథలు మరెన్నో రచయిత కాలం నుండి జాలువారాలను కోరుకుంటూ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం

పుస్తకముఖ చిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు .
పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 94. పుస్తకం ధర 140.
పుస్తక ప్రతులకు : కళ్ళేపల్లి తిరుమలరావు, మచిలీపట్నం కృష్ణాజిల్లా ,
చరవాణి: 6302756516
**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్:9441762105**

## నాసిరకం ఆలోచన..!



ఎక్కడో ఒక మూలన పుట్టిన
నాసిరకమైన ఆలోచన
మస్తిష్కాన్ని కలుషితం చేస్తుంది
ఒక కలుపు మొక్క
చిగురించడం మొదలౌతుంది
ఒక పిడికు అదుపుతప్పి
నేరుగా మనసును చీల్చుతుంది
ఒక స్వార్థానికి రూపమిచ్చి
ఆ రూపానికి రంగులద్ది
సమాజంతో బేరమాడుతుంది
సహజత్వాన్ని కోల్పోతు
ఒక ఆలోచన పరిధి దాటుతుంది
చిన్న చూపుల బాణాలను
జీవన యదపైకి సంధిస్తూ
అంతర్మథనాన్ని చీల్చేస్తుంది
గమ్యాలను తారుమారు చేస్తూ
గురి తప్పించి సంతోషిస్తుంది
నాసిరకం ఆలోచనతో
గలవారు
చంచల స్వభావులై వుంటారు
మెరుగుపడే వాటిని
మెడలు వచ్చుతూ వెల్తుంది
కల్మషాల ముళ్ళ పొదపై
పడుకోమని ఉసిగొల్పుతుంది
ఒక వైపు ఓదార్పు
మరో వైపు మానసికానందం
ఇదే నేటి నైజమై సాగుతుంది
దృఢ సంకల్పం పైన తెర కప్పి
పట్టు సడలిపోయే కర్తవ్యానికి
పునాదులు వేయమంటుంది
ఎలా విడగొట్టి పడగొట్టాలా అని
కాలానికేసి ఎదురు చూస్తుంది
కాని పనికి ఆత్రుత పెడుతూ
సరిపోయే వాటిని దాచిపెడుతుంది
ఈ నాసిరకం ఆలోచనా విధానం
ఉత్తేజానికి మత్తును పెంచుతూ
విజయం పైన నీళ్ళు చల్లుతూ
అమలుకాని పనుల కోసం
రేయి పగలు తిరగమంటుంది
ఈ ఆలోచన ప్రతిస్పందన
ఈ ఆలోచన వికృతికి ఆలంబన

**– నరెద్దుల రాజారెడ్డి,
9666016636**

## ముసుగు

ఏకాంతంలో ఎలా ఉన్నా,
అది దాటొచ్చినప్పుడల్లా,
ముఖానికి ముసుగు తొడుక్కోవాలి.
నిజాలు మాట్లాడే నాలుకను
మౌనంగా మార్చుకోవాలి,
నడిచే ప్రతి దారి మీద
నాటకమంటూ సాగిపోవాలి.
తరచూ మన లోపల పోరాటం సాగినా,
బయట ఒక్క చిరునవ్వే చాలు %–
%"బాగున్నా" అన్న తప్పుడు మాటలతో
బాధల్ని మోసుకెళ్లాల్సిందే.
ఎవ్వరూ అడగని ప్రశ్నలకు
ప్రతి రోజు మనమే సమాధానాలవుతాం.
మనస్సు లేని మాటలు మాట్లాడుతూ,
మనసున్న జీవితం కోల్పోతాం.

**– బాలాజీ పోతుల8179283830**


## తిరోగ 'మనం'

సంచలనం సృష్టిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం
సహజమైన తెలివితేటలు వాడటానికి గ్రహణం !
పాఠ్య గ్రంథాల పఠనంపై విద్యార్థుల వైముఖ్యం
పక్కదారి పట్టిస్తున్న ' కృత్రిమమేథ ' వైనం !
సద్వినియోగం చేయవలసిన సమయంపై అలక్ష్యం
శ్రమపడని శరీరాలకు చేరువగా అనారోగ్యం !
జడత్వానికి దారి చూపుతున్న వంటరితనం
జనజీవన స్రవంతికి తీరని అపచారం !
పరిసరాల సుభ్రతపై ప్రజల నిర్లక్ష్యం
ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పర్యావరణం !
నిరీక్షించటానికి వెచ్చిస్తున్న విలువైన సమయం
న్యాయం పొందటానికి సరిపోని జీవితకాలం !
అత్యాశ లక్ష్యాలతో ఆవిరవుతున్న సంతోషం
అందనిద్రాక్షగా మిగులుతున్న సంతృప్తి సందేశం !
తికమక పెడుతున్న సముపార్జనా ధ్యేయం
తల్లిదండులకు తనయులకు మధ్య పెరుగున్నదూరం !
వైవాహికా జీవితాలలో అధికమవుతున్న అసహనం
విడాకులతో విచ్ఛిన్నమవుతున్న అనుబంధం!
వంటలు చేసుకోవటంపై పెరుగుతున్న అసహ్యం
వెంటనే పంపే వాణిజ్య సంస్థల ఆహారంపై ఆరాటం!
శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న అవినీతి సమాజం
శాపగ్రస్తంగా మారుతున్న నీతిమంతుల జీవితం!
నేరస్థుల హస్తాలలోకి సాంకేతిక పరిజ్ఞానం
నిస్సహాయులను వంచించి దోపిడీతో అదృశ్యం !
పరాయి వివాహితులపై పెరుగుతున్న వ్యామోహం
పతనం అవుతున్న నైతికవిలువల సామర్థ్యం !
సామాజికమాధ్యమాల వినియోగంలో ఆరోహణాక్రమం
సాంఘిక జీవన విధానంలో అవరోహణాక్రమం !
సంధిగ్ధావస్థలోకి నెడుతున్న పరిపాలకుల నిర్ణయం
సంకుచిత స్వభావంతో ప్రజాపాలన " తిరోగమనం ".

**ఎ.సి.నాథ్.
9290434551**

## పుస్తకాల తోటలో (42)

**డా: అమ్మిన @ 77298 83223**




నిరంతరం పిల్లలతో మమేకమై ఉండే ఉద్యోగ వృత్తి ఉపాధ్యాయ అధ్యాపకత్వం, అందుకే తెలుగు బాల సాహిత్యం పెంచి పోషిస్తున్న వారిలో అధిక భాగం బోధకులే!!

ఇటీవల బోధకులంతా బోధనా వృత్తికి తోడు సృజనాత్మకతను కూడగట్టుకుని రాస్తూ... రాయిస్తూ.. తెలుగు బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తు... సుసంపన్న సమయం ఇది. అందులో భాగంగానే సిద్దిపేటకు చెందిన ఉపాధ్యాయ కవి గుండ్ల రాజు వ్రాసిన బాల గేయాల సంపుటి "పసిడి పలుకులు", గేయం అంటేనే లయాత్మకంగా పాడుకోవడానికి అనుగుణంగా ఉండే అలతి అలతి పదాల జావళి. గేయ లక్షణాలు దరిదాపుగా పాటిస్తూ నేటి ఆధునిక బాల బాలికలకు సుపరిచయం అయిన వస్తువులను ఎంచుకొని అందమైన పదాల గుంభనంతో ఎంచక్కని గేయాలు రాశారు రాజు, మొత్తం 59 గేయాల హారం అయిన ఈ పుస్తకంలో సామాజిక అంశాలే కాక, సాహిత్య విషయాలు పొదగబడ్డాయి రచయితకు గల మాతృభాషా మమకారం ఆదర్శనీయంగా ఉంది,

ఆంగ్ల మాధ్యమ విద్యార్థులకు సైతం ఇంపుగా అర్థమయ్యే శైలి ఈ పుస్తకానికి ఆదనపు ఆకర్షణ అందులో భాగంగానే ఇందులో మనం "అచ్చుల పాట" "ఋతుధర్మాలు" ఎంచక్కా చదువుకోవచ్చు,

మార్గశిర పుష్య మాసములో/ హేమంత ఋతువు వచ్చునులే/ మంచు బిందువులు చల్లునులే/, అంటూనే మాఘ పాల్గుణ మాసములో/ శిశిర ఋతువు వచ్చునులే/ చెట్ల ఆకులను రాల్చునులే.... అంటూ అటు తెలుగు నెలల వరుసను, ఇటు ఋతు ధర్మాల తీరును అందంగా అన్వయిస్తూ జతచేసి గుర్తుండి పోయేలా వ్రాయడంలో రచయిత రాజు తీసుకున్న నేర్పరితనం అభినందనీయం.

ఇదే దారిలో పయనించే "తెలుగు మాసములు" గేయం కూడా తెలుగు నెలల క్రమం గుర్తు చేస్తూనే సామాజిక, ప్రకృతి పరమైన విషయాలు విశేషాలకు నెలలతో గల సంబంధాలు జత చేసి చెప్పిన వైనం ఎంతో ఉపయుక్తంగా ఉంది.

అలాగే "విహారయాత్ర" గేయం ద్వారా మన దేశంలోని దర్శనీయ స్థలాల విశేషాలు వివరించారు, ఆ వివరాలు తెలియాలి అంటే విధిగా ఆ గేయం చదవాల్సిందే మరి.

పుణ్య చరిత నా భారత నేల/ ధన్య చరిత నా భారత నేల... అనే పల్లవి తో ప్రారంభమైన "భారత నేల" గేయం .. మన దేశ సంస్కృతి, చరిత్ర, భౌగోళిక విశేషాలను కళ్ళకు కట్టింది, ఇదే మార్గాన నడిచిన "భారత మాత" గేయం ద్వారా కూడా మన దేశ కీర్తి శిఖరాలను దర్శించవచ్చు.

ప్రతి కవికి తన స్థానిక ప్రాంతాల మీద పట్టు అనురాగపు అభిమానం కలిసి ఉండటం సహజలక్షణం, అందుకే ఈ గేయ కవి గుండ్ల రాజు సైతం తన మాతృభాషాభిమానంతో పాటు మాతృభూమి కార్యకర్తలను సైతం అభిమానపు అంబుధిలోస్నాన మాడించారు,

"మా సిద్దిపేట" అంటూ సిద్దిపేట సొగసులను ఆరబోయడంతో పాటు మా బడి, జి. ప. ఉ. పా. చిన్నకోడూరు, నాపల్లె, జి. ప. ఉ. పా. తొగుట, వంటి గేయాల్లో ఆయా ప్రాంతాల తీరుతెన్నులు విశేషాలు వింతలు గురించి "కొండ అద్దమందు...." అన్న చందంగా చక్కగా గేయీకరించారు రచయిత రాజు,

విద్యాలయాల విశిష్టతల గురించి, గురువుల గొప్పతనం గురించి, కోయిల, చిలుక, రైతు స్నేహం, అమ్మానాన్న విద్యార్థి చదువు తదితర సామాజిక అంశాల గురించి భావి పౌరులకు గుర్తుండి పోయే తీరుగా బుల్లి బుల్లి గేయాలు అందించి తెలుగు బాలసాహిత్యాన్ని వికసింప చేసిన సిద్దిపేట సాహితీ రత్నం గుడ్ల రాజు అభినందనీయులు, ఈ చక్కని అక్షర గేయమాల ప్రతి ఒక్కరూ సొంతం చేసుకోవడం సముచితం.

**పసిడి పలుకులు (బాల గేయాలు), రచన: గుండ్ల రాజు, పేజీలు: 65, వెల: 70 /- రూ, ప్రతులకు:- రచయిత, సెల్:98852 57050.**

# జొమాటోలో పంచకట్టు దోస 101 రెట్లు వృద్ధిని నమోదు చేసి, హైదరాబాద్‌లో మరింత విస్తరణకు సిద్ధమైంది

**2020లో 1.5 వేలకు పైచిలుకు వార్షిక ఆర్డర్లు 2024 నాటికి 1.5 లక్షలకు పైగా వృద్ధి-హైదరాబాద్ వ్యాప్తంగా ఐదు అవుట్‌లెట్‌లకు విస్తరించింది**

హైదరాబాద్, ఆగస్టు, 2025: కారం చట్నీలు, అసలైన రాయలసీమ దోసెలతో గుర్తింపు దక్కించుకున్న పంచకట్టు దోసె 2019లో ఒక ఫుడ్ ట్రక్కుతో ప్రారంభమై, ఇప్పుడు హైదరాబాద్ వ్యాప్తంగా ఐదు అవుట్‌లెట్‌లకు విస్తరించగా, త్వరలో మరో రెండు ప్రారంభం కానున్నాయి. జొమాటోలో చేరినప్పటి నుంచి, దాని వార్షిక ఆర్డర్లు 2020లో దాదాపు 1,500 నుంచి 2024 నాటికి 1.5 లక్షలకు పైగా వృద్ధి చెందాయి. ఇవన్నీ తన వీధి సైడ్ ఆకర్షణను చెక్కుచెదరకుండా ఉంచాయి. పంచకట్టు దోస వ్యవస్థాపకుడు నాగ భరణ చిలమకూరి తమ ప్రయాణం గురించి మాట్లాడుతూ, "పంచకట్టులో, ప్రతి భోజనం సరళంగా, మనోహరంగా, రాయలసీమ సంప్రదాయానికి అనుగుణంగా ఉండేలా చూసుకునేందుకు మేము కృషి చేస్తాము.
జొమాటోలో ఆన్‌బోర్డింగ్ ద్వారా మా వంటకాలపై ఉన్న ఈ ప్రేమను పెద్ద సంఖ్యలో వినియోగదారులతో పంచుకునేందుకు మాకు సహాయపడింది. దీనితో మేము వేగంగా అభివృద్ధి చెందుతూ, శాఖలను విస్తరించుకోగలిగాము" అని వివరించారు.

## హైదరాబాద్‌లో ఔషధ లాజిస్టిక్స్‌కు సెల్సియస్ దిశానిర్దేశం



భారతదేశంలో టెక్నాలజీ ఆధారిత కోల్డ్ చైన్ పరిష్కారాల్లో అగ్రగామిగా ఉన్న సెల్సియస్ లాజిస్టిక్స్, ఆగస్టు 12న హైదరాబాద్‌లో ప్రత్యేక ఈవెంట్‌ను నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మా సంస్థలను ఒకచోట చేర్చే ఈ సమావేశం, ఉష్ణోగ్రత సున్నితంగా ఉండే ఔషధ ఉత్పత్తుల రవాణా కోసం అధునాతన, సురక్షిత మరియు ఖర్చుతో కూడిన పరిష్కారాలను ప్రదర్శించనుంది.

ఈ సమావేశంలో కోల్డ్ చైన్ రంగంలో తాజా సాంకేతిక అభివృద్ధులు ప్రత్యక్షంగా ప్రదర్శించబడతాయి. సురక్షిత, సమయానుకూల సమాచారం, సామర్థ్యం వంటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ పరిష్కారాలు, ఫార్మా సరఫరా వ్యవస్థలో మార్పునకు దారి చూపే విధంగా ఉండనున్నాయి. ఈ కార్యక్రమం భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే కాక, భవిష్యత్తు ఔషధ సరఫరా శ్రేణి మరింత అభివృద్ధి చెందేందుకు ప్రాముఖ్యతను చూపించనుంది.

## విస్తరణ మధ్య బిఎఫ్ఐఎల్ లాభాలలో పెరుగుదల

ప్రిసిషన్ ఇంజనీరింగ్ రంగంలో ప్రముఖ సంస్థగా నిలిచిన బాలూ ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిఎఫ్ఐఎల్) 2025 జూన్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరం త్రైమాసికం 26లో తన అన్ఆడిటెడ్ కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాలను ప్రకటించింది. సంస్థ మొత్తం ఆదాయం రూ. 2,332 మిలియన్లకు చేరుకుని 33% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఇది అధిక విలువ కలిగిన ఉత్పత్తుల మిశ్రమం మరియు మెరుగైన ఆపరేటింగ్ లెవరేజ్ వల్ల సాధ్యమైంది. గ్రాస్ ప్రాఫిట్ 50.1% పెరిగి రూ. 891 మిలియన్లకు చేరింది, ఇక ఇబిఐటిడిఎ రూ. 723 మిలియన్లుగా ఉండి 67.3% వృద్ధిని చూపించింది. పన్నులు కట్ చేసిన తర్వాత లాభం రూ. 570 మిలియన్లకు చేరింది, ఇది 66.9% సంవత్సరం వృద్ధి.

ఈ త్రైమాసికంలో కంపెనీ సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారించింది. ఖాళీ షెల్ ప్రొడక్షన్ లైన్, ప్రపంచంలోని అతి పెద్ద 25టన్ హైడ్రాలిక్ హ్యామర్ ఫోర్జింగ్ లైన్, అధునాతన 7-అక్ష మరియు 11-అక్ష మెషీనింగ్ లైన్లను సమీకరించడం వంటి చర్యలు తీసుకుంది. ఫోర్జింగ్ సామర్థ్యం 100,000 టన్నుల నుంచి 150,000 టన్నులకి పెరగనుండగా, మెషీనింగ్ సామర్థ్యం 45,000 టన్నుల నుంచి 80,000 టన్నుల వరకు పెరుగనుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రపంచవ్యాప్తంగా తమ స్థానాన్ని బలపర్చడంలో కంపెనీ దృఢంగా ఉంది.


## ఎక్స్ట్రూషన్ విజృంభణలో దక్షిణ భారతంలో అల్యూమినియం



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అల్యూమినియం ఎక్స్ట్రూషన్ రంగంలో కీలక కేంద్రమై అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమల అభివృద్ధి, ఎగుమతి సామర్థ్యం, విభిన్న రంగాల్లో పెరుగుతున్న డిమాండ్ ఈ రెండు రాష్ట్రాలను దేశీయ ఉత్పత్తుల్లో ఆత్మనిర్భరత సాధించడంలో కీలకంగా మార్చాయి. హైదరాబాదులో గ్లోబల్ అల్యూమినియం, కుప్పంలో హిండాల్కో, అలాగే తెలంగాణలో సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ స్థాపిస్తున్న భారీ ఎక్స్ట్రూషన్ ప్లాంట్ ఈ అభివృద్ధికి ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

ఈ రంగ అభివృద్ధిని చాటేందుకు సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు ఢిల్లీలో జరగనున్న అల్యూమెక్స్ ఇండియా 2025 ప్రదర్శన వేదికగా మారనుంది. అలెమై ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో 200కిపైగా ఎగ్జిబిటర్లు, 12,000కిపైగా సందర్శకులు పాల్గొననున్నారు. ఈ ఈవెంట్ ద్వారా సాంకేతికత, పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తి పద్ధతులు, ఎంఎస్ఎంఇల కోసం ప్రభుత్వం అందించే మద్దతు వంటి అంశాలపై చర్చించనున్నారు. అల్యూమినియం రంగాన్ని గ్లోబల్ స్థాయిలో నిలబెట్టడమే ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యం.

## సిగ్నేచర్ గ్లోబల్ లాభాల్లో 386% వార్షిక వృద్ధి



దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌గా పేరు పొందిన సిగ్నేచర్ గ్లోబల్, ఆర్థిక సంవత్సరం 26 తొలి త్రైమాసికంలో (క్యూ1) ₹0.34 బిలియన్ నికర లాభాన్ని సాధించింది, ఇది గతేడాది ఇదే కాలంలో ఉన్న ₹0.07 బిలియన్‌తో పోలిస్తే 386% అధికం. ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణం రెవెన్యూ రెకగ్నిషన్ పెరగడం. కంపెనీ ఆదాయం గత ఏడాది ₹4.0 బిలియన్ నుండి ఈ త్రైమాసికంలో ₹8.7 బిలియన్‌కు పెరిగింది (118% వృద్ధి), ముఖ్యంగా పలు ప్రాజెక్టులు పూర్తయినందున. ఇప్పటివరకు కంపెనీ మొత్తం 15.7 మిలియన్ చ.అ. అడుగులు. అభివృద్ధి చేసింది.

క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో కంపెనీ ప్రీ-సేల్స్ ₹26.4 బిలియన్‌గా నమోదవగా, గతేడాది అదే కాలంలో ఇది ₹31.2 బిలియన్. అయితే, క్లోవర్డేల్ ఎస్పీఆర్ అనే ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ప్రారంభం కారణంగా సేల్స్ ధర చ.అ. అడుగులు కు ₹12,457 నుండి ₹16,296 కు పెరిగింది. ఈ త్రైమాసికంలో కలెక్షన్లు ₹9.3 బిలియన్‌గా ఉండగా, నెట్ డెబ్ట్ ₹8.9 బిలియన్ వద్ద స్థిరంగా ఉంది. సిగ్నేచర్ గ్లోబల్ సోహనాలో 9.96 ఎకరాల భూమిని కొనుగోలు చేయగా, ఇది 0.53 మిలియన్ చ.అ. అభివృద్ధి సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ భవిష్యత్ ప్రాజెక్టుల ద్వారా మరింత వృద్ధిని సాధించేందుకు సిద్ధంగా ఉంది.

## స్నాప్ 2025 ద్వారా సింబయాసిస్ ఎంబీఏ అడ్మిషన్లు ప్రారంభం




ప్రముఖ బిజినెస్ స్కూళ్లలో ఒకటైన సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) 2025 సంవత్సరానికి ఎంబీఏ ప్రవేశాల కోసం స్నాప్ (స్నాప్) టెస్ట్ రిజిస్ట్రేషన్ ప్రారంభించింది. ఆగస్టు 1, 2025 నుంచి నవంబర్ 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు డిసెంబర్ 6, 14, మరియు 20 తేదీల్లో జరగనున్న సిబిటి (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)లో గరిష్టంగా మూడుసార్లు రాయవచ్చు. ఉత్తమమైన స్కోరు ఆధారంగా అడ్మిషన్ ఉంటుంది. పరీక్షను దేశవ్యాప్తంగా 79 నగరాల్లో నిర్వహించనున్నారు.


ప్రవేశ ప్రక్రియలో స్నాప్ స్కోరు (50 మార్కులు), గ్రూప్ ఎక్సర్‌సైజ్ (10 మార్కులు), మరియు వ్యక్తిగత ఇంటరాక్షన్ (40 మార్కులు) ఆధారంగా మొత్తం 100 మార్కుల మెరిట్ లిస్ట్ రూపొందించబడుతుంది. అభ్యర్థులు కనీసం 50% (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 45%) మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండాలి. విదేశీ అర్హత కలిగిన వారు ఏఐయు నుండి సమానత ధృవీకరణ పొందాలి. స్నాప్ ద్వారా ,ఎస్ఐబిఎం పూణే,, ఎస్సిఎమ్‌హెచ్‌ఆర్‌డి, ఎస్ఐఐబి, ఎస్ఐబిఎం బెంగళూరు, ఎస్ఐహెచ్ఎస్, సియోమ్, ఎస్ఐబిఎం హైదరాబాద్, మరియు ఇతర ప్రముఖ ఇన్స్టిట్యూట్లలో ప్రవేశం పొందవచ్చు.

## దిగొచ్చిన పసిడి ధర



గోల్డ్ లవర్స్‌కు గుడ్‌న్యూస్. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధరలు కొండెక్కి కూర్చున్నాయి. గత ఐదారు రోజులుగా బంగారం ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. దీంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. కొనాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇలాంటి సమయంలో శనివారం ధరలు స్వల్ప ఊరటనిచ్చాయి. తులం బంగారం ధర రూ. 270 తగ్గింది. వెండి ధరలు కూడా ఉపశమనం కలిగిస్తున్నాయి. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 270 రూపాయలు తగ్గి.. రూ.1,03, 040 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర 250 రూపాయిలు తగ్గి.. తులం బంగారం ధర రూ. 94,450 దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర 210 రూపాయిలు తగ్గి 10 గ్రాముల ధర రూ.77,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. వెండి ధర మాత్రం కాస్త ఉపశమనం కలిగించింది. కేజీ వెండి రూ.1,17, 000 దగ్గర ట్రేడ్ అవుతుంది.

## ఒక నెలలో రూ.18 వేల కోట్లు వెనక్కి ..



భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు నిరంతరం డబ్బును ఉపసంహరించుకుంటున్నారు. ఒక ఆగస్టు నెలలోనే దలాల్ స్ట్రీట్ నుంచి రూ.18 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. మొదటి త్రైమాసికంలో కంపెనీల బలహీన ఫలితాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు, రూపాయి విలువ పతనం కారణంగా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు ఆగడం లేదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీని కారణంగా మార్కెట్లో కూడా చాలా ఒత్తిడి కనిపిస్తోందని అన్నారు. గత వారంలో స్టాక్ మార్కెట్ మందకొడిగా కొనసాగింది. వారంలో చివరి ట్రేడింగ్ రోజైన శుక్రవారం.. మార్కెట్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 765.47 పాయింట్లు పడిపోయి 79,857.79 వద్ద ముగిసింది. సూచి పతనానికి ప్రధాన కారణాలలో ఒకటి మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు వేగంగా డబ్బును ఉపసంహరించుకోవడమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

ఇప్పటివరకు రూ.1.13 లక్షల కోట్లు%ొ%

%విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్ పిఐ ) 2025లో ఇప్పటివరకు భారత స్టాక్ మార్కెట్ నుంచి రూ.1.13 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నారు. డిపాజిటరీ డేటా ప్రకారం.. ఆగస్టు 1 %-% 8 మధ్య, ఎఫ్ పిఐ లు షేర్ల నుంచి రూ.17,924 కోట్లు ఉపసంహరించుకున్నారు. జూలైలో కూడా రూ.17,741 కోట్లు ఉపసంహరించుకున్నారు. కానీ మార్చి, జూన్ మధ్య కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో ఎఫ్ పిఐ లు రూ.38,673 కోట్లు పెట్టుబడి పెట్టారు. మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాకు చెందిన హిమాన్షు శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకుంటున్న విదేశీ పెట్టుబడిదారులు ఉపసంహరణలకు భారత్-అమెరికా వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, బలహీనమైన త్రైమాసిక ఫలితాలు, రూపాయి విలువ తగ్గడం కారణమని అన్నారు. జూలై చివరలో అమెరికా భారతీయ వస్తువులపై 25% సుంకం విధించింది. దానికి గత వారం అదనంగా 25% సుంకాన్ని జోడించింది. ఇది మార్కెట్లో భయాన్ని, షేర్ల విక్రయానికి కారణం అయ్యిందని అభిప్రాయపడ్డారు.

ఏంజెల్ వన్ విశ్లేషకుడు వకార్ జావేద్ ఖాన్ మాట్లాడుతూ.. ఈపరిస్థితి ఎఫ్ పిఐ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని, పెట్టుబడిదారులు రిస్క్-విముఖత వ్యూహాన్ని అనుసరించారని అన్నారు. అమెరికా బాండ్ దిగుబడి పెరుగుదల కారణంగా విదేశీ మూలధనం అమెరికా వైపు కదులుతోందని పేర్కొన్నారు. అయితే, ఈ కాలంలో, ఎఫ్ పిఐ లు సాధారణ రుణ పరిమితిలో రూ.3,432 కోట్లు, విఆర్ ఆర్ లో రూ.58 కోట్లు పెట్టుబడి పెట్టాయి. భవిష్యత్తులో ఎఫ్ పిఐ సెంటిమెంట్ బలహీనంగా ఉండవచ్చని, వచ్చే వారం మార్కెట్ దిశను వాణిజ్య చర్చలు, సుంకాల వివాదాలు నిర్ణయిస్తాయని ఖాన్ తెలిపారు.

## ఐసీఐసీఐ సంచలన నిర్ణయం బ్యాంకు ఉద్యోగుల్లో ఆందోళన

**సామాన్య ఖాతాదారులను వదులుకునే వ్యూహం-పెద్ద ఖాతాదారులకే ప్రాధాన్యం**
**-ఆర్థిక అసమానతలు పెరిగే అవకాశాలున్నాయనే అభిప్రాయం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి

ఐసీఐసీఐ బ్యాంక్ తాజాగా తీసుకున్న నిర్ణయం బ్యాంకు ఖాతాదారులు, ఆ బ్యాంకు ఉద్యోగుల్లో సంచలనం రేకెత్తించింది. కొత్త సేవింగ్స్ ఖాతాలకు మెట్రో, పట్టణ బ్రాంచ్‌లలో నెలవారీ సగటు బ్యాలెన్స్ రూ.50,000 ఉంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో ఈ మొత్తం రూ.25,000, గ్రామీణ బ్రాంచ్‌లలో రూ.10,000గా నిర్ణయించింది. ఈ కొత్త నియమాలు 2025 ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తాయి. కానీ పాత ఖాతాదారులకు ఎలాంటి మార్పు లేదు. ఈ నిర్ణయం వెనుక బ్యాంక్ వ్యూహం ఏమిటి? సామాన్యులపై దీని ప్రభావం ఎలా ఉంటుంది? ఆ బ్యాంకు ఉద్యోగులు విధుల్లో ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి అనే అంశాలపై ఆర్థిక వర్గాల్లో చర్చ ప్రారంభం అయింది. బ్యాంకు ప్రకటించిన ఈ నిర్ణయం తరువాత వరుసగా సెలవులు రావడంతో ఆ బ్యాంకు ఉద్యోగుల నుంచి స్పందన పెద్దగా కనపడలేదు. అయితే ఆ బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించే మార్కెటింగ్ విభాగం, డిఎస్ఏ (డైరెక్ట్ సేల్స్ ఏజెంట్లు)ల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేక వ్యక్తం అవుతుంది. రుణాలు ఇప్పించే కార్యక్రమంతోపాటు తమకు క్రెడిట్ కార్డులు, సేవింగ్స్ ఖాతాల ప్రారంభం వంటి వాటిల్లో బ్యాంకు టార్గెట్ లు విధిస్తుంది. ఇంత మొత్తం పెంచడం వలన సేవింగ్స్ ఖాతాలు ప్రారంభింప చేయలేమని తద్వారా కొత్త వ్యక్తులతో పరిచయాలు తగ్గి రుణాల మంజూరులో టార్గెట్ లు సాధించలేమని వీరు చెబుతున్నారు.

సగటు బ్యాలెన్స్ నిర్దేశిత స్థాయి కంటే తక్కువగా ఉంటే, బ్యాంక్ జరిమానా విధిస్తుంది. ఇది షార్ట్‌ఫాల్ మొత్తంపై 6% లేదా రూ. 500. ఏది తక్కువ అయితే అది వసూలు చేస్తారు. అయితే, జన్‌ధన్ ఖాతాలు, పెన్షన్ ఖాతాలు, సాలరీ ఖాతాలు, బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు వంటి ప్రత్యేక ఖాతాలకు ఈ నియమం నుంచి మినహాయింపు ఉంది. ఈ కొత్త నియమం మధ్యతరగతి, కొత్తగా ఉద్యోగం మొదలుపెట్టినవారు, తక్కువ ఆదాయం ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రూ.50,000 సగటు బ్యాలెన్స్ ఉంచడం చాలామందికి భారమే. చిన్న పొరపాటు లేదా ఆర్థిక ఒడిదొడుకుల వల్ల బ్యాలెన్స్ తగ్గితే జరిమానా తప్పదు. దీనివల్ల కస్టమర్లు తక్కువ మినిమం బ్యాలెన్స్ నియమాలున్న ప్రభుత్వ బ్యాంకులు లేదా ఇతర ప్రైవేట్ బ్యాంకుల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.

సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు:

ఈ నిర్ణయం ప్రకటించిన వెంటనే సోషల్ మీడియా వేదికలు విమర్శలతో మారుమోగాయి. ఐసీఐసీఐ ఇకపై పెద్ద మొత్తాలు ఉన్నవారి కోసమే!" అని కొందరు, "సాధారణ ప్రజలను దూరం చేసే వ్యూహం" అని మరికొందరు వ్యాఖ్యానించారు. మధ్యతరగతి కస్టమర్లను వదిలేసి ధనికులను టార్గెట్ చేస్తున్నారు. ఇది బ్యాంకింగ్‌లో అసమానతలను మరింత పెంచే నిర్ణయని ఒక ఖాతాదారుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "మేం హై-వాల్యూ కస్టమర్ల కోసం ఉన్నాం." ఈ వ్యూహం బ్యాంక్ లాభాలను పెంచవచ్చు, కానీ సామాన్య ప్రజలకు ఇది ఆర్థిక ఆటంకంగా మారే ప్రమాదం ఉందని మరో ఆర్థిక నిపుణులు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో అసమానతలను మరింత పెంచుతుందని ఆడిటర్లు హెచ్చరిస్తున్నారు.

# 'ట్రంప్' టారిఫ్ ప్రభావం పరిమితమే

**పరిశీలనలో రెండు అనుబంధ కంపెనీల ఐపీఓలు-ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**

హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశంపై విధించిన సుంకాల ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అభిప్రాయపడ్డారు. మనదేశం నుంచి ఎగుమతులు ఏదో ఒక దేశానికో లేక ఒకట్రెండు ఉత్పత్తులకో పరిమితం కాకుండా ఎన్నో దేశాలకు మరెన్నో ఉత్పత్తులు వెళ్తున్నాయని ఆయన వివరించారు. యూఎస్‌కు మనదేశం నుంచి అధికంగా ఎగుమతి అయ్యే మందులు, ఆభరణాలు, ఆక్వా ఉత్పత్తులు, మరికొన్ని ఇతర వస్తువులపై టారిఫ్ ప్రభావం ఉంటుందన్నారు. ఫార్మాపై టారిఫ్‌లను ప్రస్తుతానికి మినహాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మొత్తం మీద చూస్తే అంతగా ప్రభావం ఉండదనిపిస్తోందని, కానీ వేచి చూడాల్సి ఉందని తెలిపారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఇబ్బంది పడే పరిశ్రమలకు అండగా నిలవాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు, ఇందులో బ్యాంకులు కూడా భాగస్వాములు అవుతాయన్నారు.

ఐపీఓలపై తుది నిర్ణయానికి రాలేదు

ఎస్‌బీఐ గ్రూపులోని రెండు అనుబంధ కంపెనీలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు తీసుకువెళ్లే విషయమై ఆలోచిస్తున్నట్లు, ఇంకా తుది నిర్ణయానికి రాలేదని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఎస్‌బీఐకున్న 19 బ్యాంకింగేతర అనుబంధ కంపెనీలపై రూ.6,500



కోట్లు పెట్టుబడి పెడితే, ఇప్పుడు ఆ పెట్టుబడుల విలువ రూ.4 లక్షల కోట్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. విలువ పెరగడమే కాకుండా ఈ సంస్థలు అత్యున్నతమైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనుబంధ కంపెనీలు అన్నీ ఆయా రంగాల్లో టాప్-3 స్థానంలో ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 30 ఆరోగ్య బీమా శాఖలు

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి 30 ఆరోగ్య బీమా శాఖలను ఏర్పాటు చేసింది. ఈ పూర్తి స్థాయి 'డిజిటల్' శాఖలను శ్రీనివాసులు శెట్టి శనివారం హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్లో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మిర్యాలగూడ, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వనపర్తి, జహీరాబాద్‌లలో ఈ శాఖలు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, అనంతపురం, భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కడప, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, పాలకొల్లు, రాజాం, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, తెనాలి, విజయనగరంలలో కొత్త శాఖలను నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఛైర్మన్ మాట్లాడుతూ, కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు సైతం ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరైన పాలసీలను మాత్రమే విక్రయించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు, వినియోగదార్లకు ప్రయోజనం లేని పాలసీలను విక్రయించడం లేదని (మిస్‌సెల్లింగ్) ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యధిక సంఖ్యలో ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 2,185 ఆస్పత్రులు, దేశవ్యాప్తంగా 17,000 ఆస్పత్రులతో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు టై-అప్‌లు ఉన్నట్లు వెల్లడించారు. క్లెయిముల పరిష్కారంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. వినియోగదార్లకు అనువైన పాలసీలను ఆవిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, త్వరలో తమకు ఎటువంటి 'కవర్' కావాలో ఎంచుకునేందుకు అవకాశం ఉన్న ఆరోగ్య బీమా పాలసీని తీసుకురానున్నట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వివరించారు.

## $140 బిలియన్లకు అధిపతి.. పసిడిలో మాత్రం పైసా పెట్టలేదు..

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన పెట్టుబడిదారుడిగా గుర్తింపు పొందిన ఫేమస్ పర్సన్ వారెన్ బఫెట్. స్టాక్ మార్కెట్ పెట్టుబడుల్లో వారెన్ బఫెట్‌ను ఒక తిరుగులేని రారాజు అని మార్కెట్ నిపుణులు చెబుతుంటారు. ప్రస్తుతం ఆయన సంపద విలువ 140 బిలియన్ డాలర్లు.. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12 లక్షల కోట్లు. మీకు తెలుసా.. ఇన్ని లక్షల కోట్లకు అధిపతి అయిన ఆయనకు.. బంగారంలో పైసా కూడా పెట్టుబడి పెట్టలేదంటే నమ్ముతారా.. కానీ ఇదే నిజం.. అసలు ఆయన పడిసిని పట్టించుకోకపోవడానికి కారణాలు ఏంటి.. అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

బఫెట్ బంగారాన్ని ఎందుకు కొనడు..?

మీరు ఒక ఔన్స్ బంగారాన్ని కొనుగోలు చేసి, దానిని సంవత్సరాలుగా ఉంచుకుంటే, సంవత్సరాల తర్వాత కూడా మీ దగ్గర అదే మొత్తంలో బంగారం ఉంటుందని.. అది పెరగడం లేదా కొత్తగా ఏమీ ఉత్పత్తి చేయదని వారెన్ బఫెట్ నమ్ముతాడు. బంగారాన్ని ఆభరణాలకు, కొన్ని పారిశ్రామిక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారని, కానీ పెట్టుబడిగా అది దీర్ఘకాలంలో పొలాలు లేదా వ్యాపారాలు వంటి ఉత్పాదక ఆస్తుల కంటే బలహీనంగా ఉంటుందని ఆయన చెప్పారు. 2011లో, బంగారానికి రెండు ప్రధాన ప్రతికూలతలు ఉన్నాయని ఆయన వాటాదారులకు వెల్లడించారు. ఇది చాలా ఉపయోగకరంగా ఉండదు, కొత్తగా ఏమీ ఉత్పత్తి




చేయదు. ఈ ఆలోచన కారణంగానే, బఫెట్ ఎప్పుడూ నేరుగా బంగారంలో పెట్టుబడి పెట్టలేదు. కానీ ఆయన ఒకప్పుడు బంగారు మైనింగ్ కంపెనీ బారిక్ గోల్డ్‌లో డబ్బు పెట్టుబడి పెట్టాడు. కానీ కేవలం ఆరు నెలల్లోనే దాని నుంచి బయటపడ్డాడు.

పడిసి గురించి ఆయన అభిప్రాయం తప్పా..?

2011లో బంగారం ధర %వి%1,750గా ఉంది, నేడు అది దాదాపు %వి%3,350గా మారింది. అంటే, 14 ఏళ్లలో అది రెట్టింపు అయ్యింది. ఈనేపథ్యంలో బఫెట్ నిర్ణయం తప్పని చాలా మంది అభిప్రాయపడ్డారు. కానీ నివేదికలను గమనిస్తే.. బంగారం వార్షిక రాబడి కేవలం 5 శాతం మాత్రమే. అదే కాలంలో యుఎస్ స్టాక్ మార్కెట్ 14 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. దీని ప్రకారం బఫెట్ ఆలోచన సరైనదని తేలింది. 2011 నుంచి 2020 వరకు బంగారం ధర పడిపోయి.. తరువాత పాత స్థాయికి తిరిగి వచ్చింది. నిజమైన బూమ్ 2020 తర్వాత పసిడికి వచ్చింది. 5 ఏళ్లలో 90 శాతం మేర ధరలో పెరుగుదల వచ్చింది. పెట్టుబడిదారులకు వారెన్ బఫెట్ చెప్పే ప్రసిద్ధమైన మాట ఏమిటంటే 'ఇతరులు అత్యాశతో ఉన్నప్పుడు భయపడాలి.. ఇతరులు భయంతో ఉన్నప్పుడు ఆశ పడాలి'. బంగారం విషయంలో ఇదే వర్తిస్తుందని అంటారాయన. బంగారం ధర పెరగడానికి భయమే కారణమనేది ఆయన అభిప్రాయం.

## భారతీయ ఇన్వెస్టర్లకు గుడ్ న్యూస్.. విదేశీ ఫండ్స్‌కి సెబీ గ్రీన్ సిగ్నల్



భారత పెట్టుబడిదారులు%ొ% ముఖ్యంగా సాధారణ ఇన్వెస్టర్లు, మ్యూచువల్ ఫండ్స్‌కి విదేశీ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి కొత్త అవకాశాలు త్వరలోనే రానున్నాయి. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా %-% సెబీ తాజాగా కొన్ని సడలింపులతో కూడిన ప్రతిపాదనలు ళచేసింది. ఈ ప్రతిపాదనలతో విదేశీ పెట్టుబడుల వైపు మరింత సులభంగా అడుగులు వేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనల్లో ప్రధానంగా ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీస్ సెంటర్ ఐఎఫ్ఎస్‌సి లో ఉన్న రిటైల్ స్కీమ్స్‌కి కొత్త మార్గం చూపించబడింది. ఇప్పటి వరకు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలంటే కఠినమైన అర్హతలు ఉండేవి. కానీ ఇప్పుడు భారతీయ కంపెనీలు స్పాన్సర్ మరియు మేనేజర్ %తీ% పాత్రలో రిజిస్టర్ అయి ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ ఎఫ్‌పిఐ ఎస్ గా పనిచేసే అవకాశం ఇవ్వాలని సెబి సూచిస్తోంది. ఐఎఫ్ఎస్‌సి నిబంధనల ప్రకారం పెట్టుబడి పరిమితి 10% గానే కొనసాగుతుంది. అంటే, ఒక పెట్టుబడిదారు మొత్తం పెట్టుబడుల్లో గరిష్టంగా 10% మాత్రమే ఈ మార్గంలో పెట్టుబడి పెట్టగలరు.

సెబి మరో కీలక సూచన

ఇప్పటివరకు స్పాన్సర్ మరియు మేనేజర్ అనే పదాలు ఉపయోగిస్తున్న చోట ఫండ్ మేనేజ్మెంట్ యాన్టీ లేదా అసోసియేట్ అనే పదాలతో భర్తీ చేయాలని ప్రతిపాదించింది. దీని వలన నిబంధనలు మరింత స్పష్టతతో అమలవుతాయని, పెట్టుబడిదారులకు కూడా క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు.

ఇంకో ముఖ్యమైన అంశం

భారతీయ మ్యూచువల్ ఫండ్స్‌కి విదేశీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఇప్పటివరకు పరిమితంగానే ఉండేది. కానీ ఇప్పుడు, భారత మార్కెట్‌తో సంబంధం ఉన్న ఇండియా ఎక్స్‌పోజర్ కలిగిన విదేశీ ఫండ్స్‌లో కూడా పెట్టుబడి పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని సెబి ప్రతిపాదించింది. అంటే, విదేశాల్లో రిజిస్టర్ అయినా%ొ% వాటి వ్యాపారం, ప్రాజెక్టులు, లేదా పెట్టుబడులు భారతదేశంతో సంబంధం ఉంటే%ొ% వాటిలో మన మ్యూచువల్ ఫండ్స్ కూడా ఇన్వెస్ట్ చేయొచ్చు. ఈ ప్రతిపాదనలన్నింటిపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు సెబి కోరుతోంది. 2025 ఆగస్టు 29 లోపు ఈ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తమ వెబ్‌సైట్‌లో ప్రకటించింది. అంటే, పెట్టుబడిదారులు, నిపుణులు, లేదా ఫైనాన్స్ రంగంలోని సంస్థలు%ొ% తమ అభిప్రాయాలను ఈ గడువులోపు పంపాలి.

ఈ మార్పులు ఆమోదం పొందితే, భారతీయ పెట్టుబడిదారులకు ప్రపంచ మార్కెట్లలో పెట్టుబడి పెట్టే దారులు మరింత విస్తరిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్ అనుభవం, డైవర్సిఫికేషన్, మరియు అధిక లాభాల అవకాశాలు అందుబాటులోకి రావచ్చు. అయితే, విదేశీ పెట్టుబడులు పెట్టేప్పుడు కరెన్సీ మార్పిడి రిస్క్, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, మరియు చట్టపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సిందే. "సెబి ప్రతిపాదనలు ఆమోదం పొందితే%ొ% భారత పెట్టుబడిదారులు విదేశీ మార్కెట్లలో మరింత బలంగా అడుగుపెడతారా? లేక రిస్క్ ఎక్కువై జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుందా? వచ్చే నెలాఖరునే దానికి సమాధానం దొరకనుంది."

## ఈ వారం రానున్న ఐపీఓలు ఇవే..ఇన్వెస్టర్లకు కాసుల వర్షం




దేశంలో ఆగస్టు 11 నుంచి ప్రారంభమయ్యే వారం ఇన్వెస్టర్లకు ఐపీఓ ఆఫర్‌లతో సందడి చేయనుంది. ఈ వారంలో 4 కొత్త ఐపీఓలు స్టాక్ మార్కెట్‌లోకి రానున్నాయి హొఇందులో బ్లూస్టోన్ జ్యువెలరీ, రీగల్ రిసోర్సెస్ వంటి మెయిన్‌బోర్డ్ ఐపీఓలు కూడా ఉన్నాయి. అంతేకాదు, ఇప్పటికే మొదలైన 7 ఐపీఓలలో పెట్టుబడి పెట్టే అవకాశం కూడా ఉంది. ఈ ఐపీఓలలో 2 మెయిన్‌బోర్డ్, మిగిలినవి ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. ఈ వారంలో 11 కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్ కానున్నాయి.

కొత్తగా ప్రారంభమయ్యే ఐపీఓలు

ఐకోడెక్స్ పబ్లిషింగ్ సొల్యూషన్స్ ఐపీఓ:పరిమాణం: రూ. 42.03 కోట్లు,తెరవబడే తేదీ: ఆగస్టు 11, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 13, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 98 - 102,లాట్ సైజు: 1200 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 19, 2025 (ఎన్ ఎస్ఈ ఎస్ ఎం ఈ )ఈ ఐపీఓ చిన్న ఎస్ఎంఈ విభాగంలో ఆకర్షణీయమైన అవకాశంగా కనిపిస్తోంది. ఇన్వెస్టర్లు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు.

బ్లూస్టోన్ జ్యువెలరీ ఐపీఓ:పరిమాణం: రూ. 1540.65 కోట్లు,తెరవబడే తేదీ: ఆగస్టు 11, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 13, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 492 - 517,లాట్ సైజు: 29 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 19, 2025 (ఎన్ ఎస్ఈ ఎస్ ఎం ఈ )జ్యువెలరీ రంగంలో బలమైన బ్రాండ్‌గా ఉన్న బ్లూస్టోన్ ఈ ఐపీఓ ద్వారా భారీ మొత్తం సేకరించేందుకు సిద్ధంగా ఉంది. ఈ ఐపీఓ మెయిన్‌బోర్డ్ విభాగంలో ఆకర్షణీయంగా ఉంది.

మహేంద్ర రియల్టర్స్ ఐపీఓ:పరిమాణం: రూ. 49.45 కోట్లు,తెరవబడే తేదీ: ఆగస్టు 12, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 14, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 75 - 85,లాట్ సైజు: 1600 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 20, 2025 (ఎన్ ఎస్ఈ ఎస్ ఎం ఈ )రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేసే ఈ కంపెనీ చిన్న ఇన్వెస్టర్లకు మంచి ఎంపిక కావచ్చు.

రీగల్ రిసోర్సెస్ ఐపీఓ:పరిమాణం: రూ. 306 కోట్లు,తెరవబడే తేదీ: ఆగస్టు 12, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 14, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 96 - 102,లాట్ సైజు: 144 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 20, 2025 (ఎన్ ఎస్ఈ ఎస్ ఎం ఈ )మెయిన్‌బోర్డ్ ఐపీఓగా రీగల్ రిసోర్సెస్ ఆకర్షణీయమైన రాబడులను అందించే అవకాశం ఉంది.

ఇప్పటికే మొదలైన ఐపీఓలు

జెఎస్ డబ్ల్యూ సిమెంట్ ఐపీఓ:పరిమాణం: రూ. 3600 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 7, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 11, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 139 - 147,లాట్ సైజు: 102 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 14, 2025 (ఎన్ ఎస్ఈ బిఎస్)సిమెంట్ రంగంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న జె ఎస్ డబ్యలూ సిమెంట్ మెయిన్‌బోర్డ్ ఐపీఓ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

సవాలియా ఫుడ్స్ ప్రొడక్ట్స్ ఐపీఓ:పరిమాణం: రూ. 34.83 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 7, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 11, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 114 - 120,లాట్ సైజు: 1200 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 14, 2025 (ఎన్ ఎస్ఈ ఎస్ ఎం ఈ )ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఈ ఐపీఓ బాగా ఆదరణ పొందుతోంది.

కాన్‌ప్లెక్స్ సినిమాస్ ఐపీఓ:పరిమాణం: రూ. 90.27 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 7, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 11, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 168 - 177,లాట్ సైజు: 800 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 14, 2025 ( ఎస్ఈ ఎస్ ఎం ఈ) సినిమా రంగంలో ఈ ఐపీఓ ఆసక్తికరంగా ఉంది.

ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ ఐపీఓ:పరిమాణం: రూ. 400.60 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 7, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 11, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 260 - 275,లాట్ సైజు: 54 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 14, 2025 (బిఎస్ ఈ , ఎన్ ఎస్ఈ) ప్లాస్టిక్ ఉత్పత్తుల రంగంలో ఈ ఐపీఓ గట్టి ఆదరణ పొందింది.

స్టార్ ఇమేజింగ్ ఐపీఓ:పరిమాణం: రూ. 69.47 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 8, 2025,ముగింపు తేదీ: ఆగస్టు 12, 2025,షేరు ధర బ్యాండ్: రూ. 135 - 142,లాట్ సైజు: 1000 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 18, 2025 (బిఎస్ ఈ , హొఎస్ఎం ఈ)ఈ ఐపీఓ ఇంకా పూర్తి ఆదరణ పొందలేదు, కానీ ఆసక్తికరమైన అవకాశం.

మెడిస్టెప్ హెల్త్‌కేర్ ఐపీఓ:పరిమాణం: రూ. 16.10 కోట్లు,తెరవబడిన తేదీ: ఆగస్టు 8, 2025 ముగింపు తేదీ: ఆగస్టు 12, 2025,షేరు ధర: రూ. 43,లాట్ సైజు: 3000 షేర్లు,లిస్టింగ్ తేదీ: ఆగస్టు 18, 2025 (బిఎస్ ఈ , ఎన్ ఎస్ఈ)హెల్త్‌కేర్ రంగంలో ఈ ఐపీఓ భారీ ఆదరణతో ముందుకు సాగుతోంది.

## జియో యూజర్లకు ఉచిత నెట్‌ఫ్లిక్స్ మెంబర్‌షిప్..



మీరు అదనపు డబ్బు చెల్లించకుండా నెట్‌ఫ్లిక్స్‌లో మీకు ఇష్టమైన షోలు, సినిమాలను చూడాలనుకుంటే రిలయన్స్ జియో మీ కోసం ఒక గొప్ప ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇప్పుడు జియో కొన్ని ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లతో మీకు ఉచిత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది.ఒకే ప్లాన్‌లో మొబైల్, నెట్‌ఫ్లిక్స్:నెట్‌ఫ్లిక్స్ నెలవారీ సబ్‌స్క్రిప్షన్ సాధారణంగా కొన్ని వందల రూపాయల నుండి ప్రారంభమై అంతకంటే ఎక్కువ వరకు ఉంటుంది. కానీ జియో ఈ ప్రత్యేక ప్లాన్‌లతో మీ మొబైల్ రీఛార్జ్, నెట్‌ఫ్లిక్స్ కలిసి కవర్ అవుతాయి. దీనితో పాటు మీరు జియోటీవీ, జియోక్లౌడ్ సౌకర్యాన్ని కూడా పొందుతారు. అంటే మీరు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా మరిన్ని ప్రయోజనాలను పొందుతారు. రూ.1,299 ప్లాన్,చెల్లుబాటు: 84 రోజులు,మొత్తం డేటా: 168 జిబి (రోజుకు 2 జిబి ),ఇతర ప్రయోజనాలు: అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్సు ఎంఎస్,బోనస్: నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్, జియో టీవీ, జియోక్లౌడ్ యాక్సెస్,ఎక్కువ డేటా అవసరం లేకుండా రోజూ స్ట్రీమ్ చేసే వినియోగదారులకు ఈ ప్లాన్ అనువైనది.రూ.1,799 ప్లాన్,చెల్లుబాటు: 84 రోజులు,మొత్తం డేటా: 252 జిబి (రోజుకు 3జిబి ),ఇతర ప్రయోజనాలు: అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్ ఎంఎస్‌లు.బోనస్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, జియోటీవీ, జియోక్లౌడ్ యాక్సెస్. మీరు ఎక్కువగా స్ట్రీమింగ్, గేమింగ్, వీడియో కాలింగ్ లేదా పెద్ద ఫైల్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటే ఈ ప్లాన్ మీకు మంచిది.

ఈ ఆఫర్ ఎలా పొందాలి:మై జియో యాప్, జియో వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇష్టమైన చెల్లింపు యాప్ నుండి రూ.1,299 లేదా రూ.1,799కి రీఛార్జ్ చేసుకోండి. రీఛార్జ్ యాక్టివేట్ అయిన తర్వాత మీ నెట్ ఫ్లిక్స్ ఖాతాను లింక్ చేయండి (లేదా కొత్తదాన్ని సృష్టించండి). అలాగే వెంటనే స్ట్రీమింగ్ ప్రారంభించండి. ఇతర %జీ% జియో ప్లాన్‌లలో మీరు జియో హాట్ స్టార్ అమెజాన్ ప్రైమ్ వంటి సబ్‌స్క్రిప్షన్ ఆఫర్‌లను కూడా పొందవచ్చు, తద్వారా మీ వినోదం ఎప్పటికీ ఆగదు.ఈ ఎయిర్‌టెల్ ప్లాన్‌లలో నెట్‌ఫ్లిక్స్ అందుబాటులో..181 రూపాయల ప్లాన్ ఎయిర్‌టెల్ ఈ బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ కేవలం రూ.181కే అందుబాటులో ఉంది. ఇది 30 రోజుల చెల్లుబాటుతో మొత్తం 15 జిబి డేటాను అందిస్తుంది. దీనితో పాటు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే సభ్యత్వం అందుబాటులో ఉంది. ఇది సోనీ లివ్, హెూయిచోయ్, లయన్స్‌గేట్ ప్లే, సన్ ఎన్ ఎక్స్‌టి, చౌపాల్ వంటి 22 కంటే ఎక్కువ ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. 451 రూపాయల ప్లాన్ ఈ ప్లాన్‌లో వినియోగదారులు మొత్తం 50 జిబి డేటాను పొందుతారు. ఇది 30 రోజుల చెల్లుబాటుతో ఉంటుంది. ఇందులో జియో సినిమా (హాట్‌స్టార్) కు ఉచిత సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది.



# మళ్లీ అమెరికాలో పాక్ ఆర్మీ చీఫ్ పర్యటన

వాషింగ్టన్ : పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికాలో పర్యటించారు. అక్కడి రాజకీయ, సైనిక ఉన్నతాధికారులతోపాటు ప్రవాస పాకిస్థానీలతోనూ భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ట్రంప్ విందులో పాల్గొన్న మునీర్.. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి అక్కడ పర్యటించారు. ముఖ్యంగా భారత్పై అధ్యక్షుడు ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ తాజా పరిణామం చోటుచేసుకుంది. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ ( అమెరికాలో అధికారిక పర్యటన చేస్తున్నట్లు పాక్ ఆర్మీ ఓ ప్రకటన చేసింది. అయితే, ఆయన ఎప్పుడు చేరుకున్నారు? ఎన్ని రోజులు ఉంటారనే విషయాలను వెల్లడించలేదు. యూఎస్ సెంట్రల్ కమాండ్ కమాండర్ జనరల్ మైఖేల్ ఈ. కురిల్లా పదవీవిరమణ కార్యక్రమంలో మునీర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ద్వైపాక్షిక సైనిక సహకారంలో కురిల్లా నాయకత్వం ఎంతగానో దోహదపడిందన్నారు. ఈ సందర్భంగా యూఎస్కు చెందిన ఇతర సైనికాధికారులతో మునీర్ భేటీ అయ్యారు. పాక్ ప్రవాసులతో ముచ్చటించిన మునీర్, పాక్కు మంచి భవిష్యత్తు ఉందని, పెట్టుబడులు తేవడంలో సహకరించాలని చెప్పారు.

పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ జూన్లోనూ అమెరికాలో పర్యటించారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తోనూ విందు చేశారు. ఓ ఆర్మీ చీఫ్కు అమెరికా అధ్యక్షుడు విందు ఇవ్వడం అత్యంత అరుదు. అప్పట్లో భారత్ అభ్యంతరాల్ని బేఖాతరు చేస్తూ జరిగిన ఆ సమావేశంలో ఇరు దేశాలు వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.

# ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక 'మేక్ ఇన్ ఇండియా'

### నవ భారతానికి చిహ్నంగా ఎదుగుతున్న బెంగళూరు - 'ప్రపంచంతో భారత్ పోటీ పడుతోంది - మెట్రో ఎల్లో లైను ప్రారంభించిన మోడీ రైల్లో ప్రయాణిస్తూ ఆహ్లాదవాతావరణంలో నేతలు - మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన

బెంగళూరు : పాకిస్థాన్ను మట్టికరిపించిన 'ఆపరేషన్ సిందూర్ ' విజయం వెనుక 'మేక్ ఇన్ ఇండియా', మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరికొత్త భారత్ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నారు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. నవ భారతానికి చిహ్నంగా బెంగళూరు ఎదుగుతోందన్నారు. పర్యటనలో భాగంగా బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్ నుంచి మూడు కొత్త వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. బెంగళూరు నుంచి బెళగావి, అమృత్సర్, నాగ్పూర్లను అనుసంధానించే మూడు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లనుప్రారంభించారు. అనంతరం బెంగళూరు-బెళగావి వందేభారత్ రైలులో ప్రయా ణించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా..నగరంలోని ఆర్వీరోడ్డు- బొమ్మసంద్ర మధ్య ఎల్లో లైన్ మార్గాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**'ప్రపంచంతో భారత్ పోటీ'**

ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే నాయకత్వం వహించే స్థితిలో ఉందన్నారు. "మన నగరాలు స్మార్టా, వేగంగా, సమర్థవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. 21వ శతాబ్దంలో పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు చాలా అవసరం. బెంగళూరు వంటి నగరాలను భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉంచాలి. బెంగళూరుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. బెంగళూరు ఎల్లప్పుడూ నగర స్థాపకుడు కెంపే గౌడ వారసత్వాన్ని నిలబెట్టుకుంది. ఆయన కలలను నిజం చేస్తోంది. బెంగళూరును న్యూ ఇండియా ఎదుగుదలకు చిహ్నంగా మనం చూస్తున్నాం. దీని ఆత్మ ఆధ్యాత్మిక, సాంకేతిక జ్ఞానాన్ని కలిగి ఉంది" అని మోదీ స్పష్టం చేశారు.



PTI

**ఎల్లో లైన్ను ప్రారంభించిన మోదీ**

బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. నగరంలోని ఐటీహబ్ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధాని ఆర్వీ రోడ్డు నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ప్రయాణ సమయంలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, శోభా కర్లాందజే, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కెఎస్ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్వీ స్టేషన్ వైపు ప్రధాని కాన్వాయ్ వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో గుమిగూడిన ప్రజలు 'మోదీ, మోదీ' అని నినాదాలు చేశారు. మోదీ కాన్వాయ్పై పూల వర్షం కురిపించారు.

బెంగళూరు మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్ను ప్రధాని మోదీ ప్రారంభించారని అధికారులు తెలిపారు. ఆర్వీ రోడ్డు నుంచి బొమ్మసంద్ర వరకు 19 కి.మీలకు పైగా ఉన్న ఈ మార్గంలో దాదాపు 16 స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,160 కోట్లని స్పష్టం చేశారు. ఎల్లో లైన్ ప్రారంభంతో బెంగళూరులో ఆపరేషనల్ మెట్రో రైలు నెట్ వర్క్ 96 కి.మీలకు పైగా పెరుగుతుందన్నారు. "కొత్త ప్రాజెక్ట్ వల్ల హొసూర్ రోడ్, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ జంక్షన్ వంటి అనేక రద్దీగా ఉండే కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఎల్లో లైన్ కోసం 3 రైలు సెట్లు వచ్చాయి. నాలుగోది ఈ నెలలో వస్తుంది" అని అధికారులు స్పష్టం చేశారు.

**కేంద్రం కంటే ఎక్కువ ఖర్చు: సిద్ధరామయ్య**

బెంగళూరు మెట్రో కోసం కేంద్రం కంటే రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువ ఖర్చు చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. "ఒప్పందం ప్రకారం మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం, రాష్ట్రం సమానంగా నిధులు సమకూర్చాల్సి ఉంది. అయినప్పటికీ.. రాష్ట్రం ఎక్కువ ఖర్చు చేస్తోంది" అని తెలిపారు. అభివృద్ధి విషయంలో మహారాష్ట్ర, గుజరాత్ల మాదిరే కర్ణాటకకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

**బెంగళూరులో మెట్రో ఎల్లోలైన్ ప్రారంభం**

బెంగళూరులోని ఎల్లో లైన్ మొత్తం 19.15 కిలోమీటర్ల పొడవు, 16 స్టేషన్లతో ఉంటుంది. ఈ కొత్త లైన్ RV Road (రాగిగుడ్డ) నుంచి బొమ్మసంద్ర వరకు ప్రయాణాన్ని సౌకర్యవంతం చేస్తుంది. ఈ కొత్త మెట్రో లైన్ ప్రారంభంతో బెంగళూరులోని హొసూర్ రోడ్, సిల్క్ బోర్డు వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఈ మార్గం ప్రజల కోసం సమయాన్ని పొదిగించి, రద్దీని తగ్గించడంలో కీలక పాత్ర పోషించనుంది.

**44.65 కిలోమీటర్ల బెంగళూరు మెట్రో ఫేజ్-3**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ బెంగళూరు మెట్రో ఫేజ్-3 ప్రాజెక్ట్కు శంకుస్థాపన చేశారు. దీని విలువ రూ. 15,610 కోట్లపైగా ఉంది. ఈ ప్రాజెక్టు 44.65 కిలోమీటర్ల పొడవుతో, 31 ఎలివేటెడ్ స్టేషన్లతో సుసాధ్యం అవుతుంది. ఈ ప్రాజెక్ట్తో బెంగళూరులో ప్రజా రవాణా మరింత మెరుగుపడనుంది. ప్రధాని మోదీ ఆ తర్వాత RV రోడ్ (రాగిగుడ్డ) నుంచి ఎలక్ట్రానిక్ సిటీ వరకు మెట్రోలో ప్రయాణించారు.




**ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులు**

ప్రధాని మోదీ బెంగళూరులోని కొన్ని ఇతర నగర కనెక్టివిటీ ప్రాజెక్టులును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను కూడా తగ్గించడంలో సహాయపడతాయి.

తాజా వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవంతో దేశంలో మొత్తం వందే భారత్ రైళ్ల సంఖ్య 150కి చేరింది. కర్ణాటకలో 11 రైళ్లు ఉన్నాయి. మహారాష్ట్ర, పంజాబ్, జమ్మూ కాశ్మీర్లో కూడా హై-స్పీడ్ రైలు నడుస్తున్నాయి.


**నవ్వులు.. పువ్వులు..**

ఇదిలా ఉంటే ప్రధాని మోదీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే.శివకుమార్, ఇతర నాయకులు బెంగళూరు మెట్రో రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా నాయకులంతా కొద్ది సేపు ఉల్లాసంగా కనిపించారు. మోదీ సహా అందరూ కాసేపు నవ్వుకున్నారు. అయితే ఎందుకు నవ్వుకున్నారో మాత్రం తెలియదు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# హర్యానాలో భూకంపం

### 3.1 తీవ్రతతో భూకంపం - జనం పరుగులు




హర్యానాలో భూకంపం సంభవించింది. ఝుజ్జర్లో 3.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్న సమయంలో 3.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్సీఎస్) తెలిపింది. భయంతో జనాలు ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. అయితే ఆస్తి, ప్రాణ నష్టం గురించి ఎలాంటి వివరాలు అధికారులు వెల్లడించలేదు.

ఈ భూకంపం మధ్యాహ్న 4:10 గంటలకు వచ్చినట్లుగా తెలుస్తోంది. 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించిందని ఎన్సీఎస్ తెలిపింది. అయితే దీనిపై మరిన్ని వివరాలు అందాల్సి ఉంది. ప్రస్తుతం అధికారులు అప్రమత్తం అయ్యారు. పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# నోటీసు లేకుండా పేరు తొలగించం

### ఓటర్ జాబితా సవరణలపై ఈసీ స్పష్టీకరణ

### బిహార్ సర్ పై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు



న్యూఢిల్లీ : ముందస్తు నోటీసు జారీ చేయకుండా బిహార్ ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించబోమని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. చట్టం ప్రకారం, ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చని వ్యక్తు ల పేర్ల ప్రత్యేక జాబితాను తయారు చేయడం లేదా పంచుకో వడం అవసరం లేదని పోల్ ప్యానెల్ చెప్పింది. కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదని కూడా పేర్కొంది.బిహార్ రాష్ట్రంలో అసెంబ్లీ పోల్స్ ముందు ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్నికల జాబితాకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. అయితే ఇప్పుడు తమ అఫిడవిట్లో సర్ మొదటి దశ పూర్తయిందని ఈసీ తెలిపింది. ఆగస్టు 1న ముసాయిదా ఓటర్ల జాబితాను సక్రమంగా ప్రచురించిందని పేర్కొంది.

"విధానపరంగా, న్యాయసూత్రాలకు కట్టుబడి 2025 ఆగస్టు 1న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించకుండా ఈ క్రింది వాటిని చేపట్టకూడదని చెబుతున్నాం. (1%అ%) ప్రతిపాదిత ఓట్ల తొలగింపు, దాని కారణాలను సూచిస్తూ సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు జారీ చేయడం, (2) వాదనలు వినిపించడానికి, సంబంధిత పత్రాలను అందించడానికి సహేతుకమైన అవకాశాన్ని కల్పించడం (3) సమర్థ అధికారం ద్వారా సహేతుకమైన మరియు మాట్లాడే ఉత్తర్వును ఆమోదించడం" అని అది పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి అర్హత కలిగిన ఏ ఓటర్లను మినహాయించకుండా చూసుకోవడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పోల్ ప్యానెల్ తెలిపింది. పోల్ ప్యానెల్ తన ప్రత్యేక సమాధానంలో "చట్టం ప్రకారం ప్రతివాది ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చని వ్యక్తుల పేర్ల ప్రత్యేక జాబితాను తయారు చేయవలసిన అవసరం లేదు లేదా పంచుకోవాల్సిన అవసరం లేదు. లేదా ఏ కారణం చేతనైనా ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎవరినీ చేర్చకపోవడానికి గల కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదు" అని తెలిపింది.

ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి పేరును మినహాయించడం అంటే ఓటర్ల జాబితా నుంచి ఒక వ్యక్తిని తొలగించినట్లు కాదని పోల్ ప్యానెల్ పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించే ముందు, ఏ కారణం చేతనైనా గణన ఫారాలు అందని వ్యక్తుల బూత్-స్థాయి జాబితాను రాజకీయ పార్టీలతో పంచుకోవాలని చెప్పింది. వారిని సంప్రదించడానికి సహాయం కోరాలని సిఈఓ, ఇతరులను ఆదేశించినట్లు ఈసీ తెలిపింది



# ట్రంప్-పుతిన్ భేటీకి జెలెన్స్కీ ఆహ్వానం

### ఇంకా క్లారిటీ ఇవ్వని వైట్ హౌస్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్-రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ సర్వత్రా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. ఈనెల 15న అలాస్కాలో ఇద్దరూ సమావేశం అవుతున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు సాధ్యం కాలేకపోయింది. సౌదీ అరేబియా వేదికగా అమెరికా చర్చలు జరిపింది. కానీ ప్రయోజనం దక్కలేదు. దీంతో ట్రంపే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఎలాగైనా రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదర్చాలని మొండిపట్టుపట్టారు.

దీంతో ఆగస్టు 15న ఇద్దరు నేతలు సమావేశం అవుతున్నారు.

వీరిద్దరి భేటీ ఒకెత్తు అయితే.. ఈ సమావేశానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ హాజరవుతారా? లేదా? అన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ సమావేశానికి జెలెన్స్కీని కూడా ఆహ్వానించాలని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకే టేబుల్పై త్రైపాక్షిక చర్చలు జరపాలని ట్రంప్ యోచిస్తున్నట్లు సమాచారం. పుతిన్-జెలెన్స్కీని ఎదురెదురుగా కూర్చోబెట్టి శాంతి ఒప్పందానికి ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ ప్రణాళిక రచిస్తున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెలువడుతున్నాయి. ఈ మేరకు వైట్ హౌస్ కూడా ఆదివారం ప్రకటించింది. ముగ్గురి మధ్య శాంతి చర్చలు జరగనున్నట్లు వైట్హౌస్ తెలిపినట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ వార్తలు ఎంత వరకు నిజమో తెలియదు.

అయితే ప్రస్తుతం.. పుతిన్తో మాత్రమే ద్వైపాక్షిక సమావేశాన్ని ప్లాన్ చేస్తోందని వైట్ హౌస్కు చెందిన ఒక అధికారి మాట్లాడినట్లుగా రాయిటర్స్ నివేదించింది. అయితే జెలెన్స్కీ కూడా ఉంటే బాగుంటుందని.. ఇందుకోసం వైట్హౌస్ పరిశీలిస్తున్నట్లు ఎన్బీసీ న్యూస్ నివేదించింది. అయితే శాంతి చర్చల్లో భూభాగం మార్పిడి ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను జెలెన్స్కీ తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో జెలెన్స్కీ హాజరవుతారా? లేదా? అన్నది ఇంకా తెలియలేదు. ఇంకోవైపు యూరోపియన్ దేశాలు మాత్రం.. జెలెన్స్కీ ఉండాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నాయి. ఏం జరుగుతుందో అంతా సస్పెన్సా ఉంది.

శాంతి ఒప్పందానికి అంగీకరించకపోతే రష్యాపై 100 శాతం సుంకం విధిస్తామని గతంలో ట్రంప్ బెదిరించారు. అంతమాత్రమే కాకుండా రష్యాతో సంబంధాలు పెట్టుకునే ఏ దేశానికైనా ఇదే గతి పడుతుందని బెదిరించారు. అందులో భాగంగానే భారత్పై 50 శాతం సుంకాన్ని ట్రంప్ విధించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం తీవ్ర పరిణామాలకు దారి తీస్తోంది. శాంతి చర్చలు ఫలిస్తే.. భారత్పై సుంకాలు తగ్గిస్తారా? కొనసాగిస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

# ఆపరేషన్ సిందూర్లో చెస్ ఆడాం

### ప్రభుత్వం మాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది - భారత్ లో చురుకైన భద్రతా వైఖరి బలోపేతంపై దృష్టి

### చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఒక కొత్త అధ్యాయమని తెలిపారు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. నిఘా నేతృత్వంలోని జరిగిన ఆపరేషన్ అదని చెప్పారు. భారత్ చురుకైన భద్రతా వైఖరిని బలోపేతం చేయడంలో స్వదేశీ సాంకేతికత, సైనిక చర్య పాత్రను ఆపరేషన్ సిందూర్ నొక్కిచెబుతుందని అన్నారు.

ఈ మేరకు ఐఐటీ మద్రాస్లోని 'అగ్నిశోధ్' – ఇండియన్ ఆర్మీ రీసెర్చ్ సెల్ ను ఇటీవల ప్రారంభించిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. ఇది రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపు వేసిన ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ఆపరేషన్ సిందూర్ అంశంపై జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడారు. ఆ సమయంలో కీలక విషయాలు వెల్లడించారు.

"ఆపరేషన్ సిందూర్లో మేం చెస్ ఆడాం. శత్రువు తదుపరి కదలిక ఏమి ఉండబోతుందో, మేం ఏమి చేయబోతున్నామో మాకు తెలియదు. దీనిని గ్రే జోన్ అంటారు. గ్రే జోన్ అంటే మనం సంప్రదాయ కార్యకలాపాలకు వెళ్లడం లేదు. మనం చేస్తున్నది సంప్రదాయ ఆపరేషన్ కంటే తక్కువ. మనం చెస్ కదలికలు చేస్తున్నాం. శత్రువు కూడా చెస్ కదలికలు చేస్తున్నాడు. ఎక్కడో మనం వారికి చెక్మేట్ ఇస్తున్నాం. ఎక్కడో మన సొంతదాన్ని కోల్పోయే ప్రమాదంతో చంపడానికి వెళ్తున్నాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు.

"ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగినది దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 23వ తేదీన మరుసటి రోజే మేమందరం కూర్చున్నాం. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ చాలు చాలు అని చెప్పడం ఇదే మొదటిసారి. ముగ్గురు చీఫ్లు ఏదో ఒకటి చేయాలని చాలా స్పష్టంగా ఉన్నారు. 'ఏం చేయాలో మీరే నిర్ణయించుకోండి' అనే స్వేచ్ఛ ఇచ్చారు. మొదటిసారి విశ్వాసం, రాజకీయ దిశానిర్దేశం, రాజకీయ స్పష్టత చూడడం ఇదే. అదే మా మనోధైర్యాన్ని పెంచుతుంది" అని చెప్పారు.



"25వ తేదీన నార్తర్న్ కమాండ్ను సందర్శించాం. అక్కడ మేం తొమ్మిది లక్ష్యాలను నాశనం చేశాం. చాలా మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. ఏప్రిల్ 29న మేం మొదటిసారి ప్రధానమంత్రిని కలిశాము. ఆపరేషన్ సిందూర్ అనే చిన్న పేరు మొత్తం దేశాన్ని ఎలా కలుపుతుందో ముఖ్యం. అది మొత్తం దేశాన్ని ఉత్తేజపరిచిన విషయం. అందుకే మీరు ఎందుకు ఆగిపోయారని మొత్తం దేశం అడుగుతోంది? దానికి తగినంత సమాధానం ఇచ్చాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నిక బరిలో విపక్ష అభ్యర్థి?

### ఇండియా కూటమి పార్టీలతో ఖర్గే మంతనాలు



జగదీప్ ధన?ర్ అనూహ్యంగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడు దల చేసింది. సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు పోలింగ్ జరగనుంది. అదేరోజు ఫలితం విడుదల కానుంది. ఇక ఉపరాష్ట్రపతి పదవిని కైవసం చేసుకునేందుకు అధికార ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మద్దతు ఉంది. ఈజీగా ఈ ఎన్నిక గెలవనుంది. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కూడా పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకోసం మల్లిఖార్జున ఖర్గే విపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఏకాభిప్రాయం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి.అధికారికంగా చర్చలు ఇంకా ప్రారంభం కానప్పటికీ.. అనధికారికంగా మాత్రం కూటమి నేతల మధ్య చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఉమ్మడి అభ్యర్థిని నామినేట్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే బీజేపీ తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాతే ఇండియా కూటమి తమ అభ్యర్థిని నిలబెట్టాలని ఆలోచన కలిగి ఉన్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఎన్నిక ఫలితం ఎలా ఉన్నప్పటికీ ఒక బలమైన రాజకీయ సందేశం పంపించాలని ప్రతిపక్ష పార్టీలు యోచన చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా విపక్షాల ఐక్యతను కూడా చూపించాలని కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల రాహుల్ గాంధీ విందు కూడా ఇచ్చారు. ఈ విందులో 25 పార్టీల నుంచి అనేక మంది నాయకులు పాల్గొన్నారు. వీరిలో ఖర్గే, సోనియా గాంధీ, రద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, అభిషేక్ బెనర్జీ, ఉద్ధవ్ థాకరే, తిరుచ్చి శివ, టిఆర్ బాలు, సిపిఐ ఎం కి చెందిన ఎంఏబేబీ,సిపిఐకి చెందిన రాజా, సిపిఐ ఎంఎల్ కి చెందిన దీపాంకర్ భట్టాచార్య, కమల్ హాసన్ ఉన్నారు.



# బిహార్ డిప్యూటీ సీఎంకు 2 ఓటర్ ఐడీలు

### లఖీసరాయ్, బంకీపూర్ లలో ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ సంచలన ఆరోపణలు

### రుజువులతో సహా కోర్టు ఎదుట హాజరవుతానని తేజస్వి యాదవ్ ప్రకటన

పాట్నా : బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హాకు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. లఖీసరాయ్, బంకీపూర్లలో ఆయనకు ఓట్లు ఉన్నాయని పేర్కొంటూ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. దీనికి సంబంధించిన ఎన్నికల సంఘం పోర్టల్లోని స్క్రీన్ షాట్లను కూడా షేర్ చేసింది. ఒక స్క్రీన్షాట్ ప్రకారం లఖీసరాయ్లో విజయ్ కుమార్ సిన్హాకు ఐఎఫ్ 3939337 అనే ఈపీఐసీ నంబరుతో ఓటు ఉంది. మరొక స్క్రీన్షాట్ ప్రకారం, బంకీపూర్లో విజయ్ కుమార్ సిన్హాకు ఏఎఫ్ ఎస్ 0853341 అనే ఈపీఐసీ నంబరుతో ఓటు ఉంది. ఓట్లను తొలగించేందుకు బీజేపీతో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చేతులు కలిపిందంటూ ఇటీవలే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా రెండు ఓట్ల వ్యవహారాన్ని బిహార్ రాష్ట్ర కాంగ్రెస్ తెరపైకి తేవడం గమనార్హం.

"ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హాయే అందరి కంటే పెద్ద మోసగాడని తేలింది. ఆయనకు రెండుచోట్ల (లఖీసరాయ్, బంకీపూర్) ఓట్లు ఉన్నాయి. ఆ రెండుచోట్ల కూడా ఓటరు జాబితా సమగ్ర సవరణ ఫామ్ను విజయ్ సిన్హా నింపారు. రెండు చోట్ల ఓటరు జాబితా ముసాయిదాలలోనూ ఆయన పేరుంది" అని బిహార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది

**రెండు చోట్ల ఓట్లు ఎలా వచ్చాయి ?**

డిప్యూటీ సీఎం విజయ్ సిన్హాకు రెండు చోట్ల ఓట్లు ఎలా వచ్చాయి? గత ఎన్నికల్లో ఆయన రెండుచోట్ల కూడా ఓట్లు వేశారా? అని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. ఓటరు జాబితా సమగ్ర సవరణ కోసం ఆయన రెండు చోట్ల దరఖాస్తులను నింపడం రూల్స్కు వ్యతిరేకం కాదా? అని నిలదీసింది. ఆ రెండుచోట్లకు సంబంధించిన ఓటరు జాబితా ముసాయిదాల్లో డిప్యూటీ సీఎం పేరును ఎలా చేర్చారని హస్తం పార్టీ అడిగింది. ఈ మోసం చేసినందుకు విజయ్ సిన్హాపై ఎఫ్ఐఆర్ ఎప్పుడు నమోదు చేస్తారు? ఆయన ఎప్పుడు రాజీనామా చేస్తారు? అని ప్రశ్నించింది. ఎన్నికల సంఘం (ఈసీ) రూల్స్ కేవలం దళితులు, బీసీలు, పేదలు, కార్మికులకేనా? బీజేపీ సభ్యులకు అవి వర్తించవా? బీజేపీ, ఈసీ లింకు వల్లే ఈ మోసం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. "దేశవ్యాప్తంగా బీజేపీ సభ్యులకు ఈసీ డబుల్, ట్రిపుల్ పౌరసత్వాలను అందిస్తోంది. కొన్నిచోట్ల ఒకే ఓటరు ఐడీతో 80 ఓట్లు వేస్తున్నారు. ఇంకొన్ని చోట్ల ఒక్కో వ్యక్తి నాలుగుసార్లు ఓట్లు వేస్తున్నాడు. దొంగలు దొంగలు దగ్గరి బంధువులు అన్నట్టుగా ఈ కథ ఉంది" అని హస్తం పార్టీ ఆరోపించింది.

**'ఈటీవీ భారత్' క్రాస్ చెక్లో వెల్లడైన వివరాలివీ**

డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా రెండు ఓట్ల సమాచారాన్ని ఈసీ అధికారిక వెబ్సైట్ లో 'ఈటీవీ భారత్' క్రాస్ చెక్ చేసింది. దీంతో ఆ రెండు చోట్ల కూడా విజయ్ సిన్హా అనే పేరుతో ఓట్లు ఉన్నట్లు తేలింది. తండ్రి పేరు కూడా సరిపోలింది. అయితే ఓటరు నంబరు ఐఎఫ్ 3939337లో తండ్రి పేరు శార్దా రమణ్ సింగ్ అని, ఓటరు నంబరు ఐఎఫ్ ఎస్ 0853341లో తండ్రి పేరు శార్దా రమణ్ అని ఉన్నట్లు గుర్తించాం. మొదటి ఓటరు ఐడీలో విజయ్ సిన్హా వయసు 57 ఏళ్లు ఉండగా, రెండో ఓటరు ఐడీలో విజయ్ సిన్హా వయసు 60 ఏళ్లుగా ఉందని వెల్లడైంది.

**రెండుచోట్లా ఓటుహక్కు పత్రాలపై విజయ్ సిన్హా సంతకాలు : తేజస్వియాదవ్**

బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హాకు రెండు ఓట్లు ఉండటం అనేది మోసపూరిత చర్య అని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ విమర్శించారు. ఈ మోసాన్ని తాము ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. డిప్యూటీ సీఎంకు రెండు ఓట్లు ఉన్న అంశం, ఓటరు జాబితా సమగ్ర సవరణ తర్వాత అప్లోడ్ చేసిన ఓటరు జాబితాతో వెలుగులోకి వచ్చిందని ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం అఫిడవిట్ ప్రకారం ఆయనకు బంకీపూర్లో మాత్రమే ఓటుహక్కు ఉందని తేజస్వియాదవ్ అన్నారు. లఖీసరాయ్, బంకీపూర్లకు చెందిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) ఇచ్చిన ఓటుహక్కు పత్రాలపైనా విజయ్ సిన్హా సంతకాలు చేశారని, అందువల్లే రెండు ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఇందుకుగానూ డిప్యూటీ సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ మోసపూరితమైనా అయి ఉండాలి. లేదంటే విజయ్ కుమార్ సిన్హా అయినా మోసం చేసి ఉండాలని తేజస్వియాదవ్ వ్యాఖ్యానించారు.

**రుజువులతో సహా కోర్టు ఎదుట హాజరవుతా**

డిప్యూటీ సీఎం పేరిట ఉన్న రెండు ఓటరు ఐడీల సమాచారాన్ని తమకు సమర్పించాలంటూ గతంలో పాట్నా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) తనకు ఇచ్చిన నోటీసులపైనా తేజస్వి స్పందించారు. ఆ నోటీసు తనకు ఆగస్టు 7న సాయంత్రమే అందిందన్నారు. స్పీడ్ పోస్టు ఆగస్టు 8న ఉదయం తనకు చేరిందన్నారు. ఆ మరుసటి రోజే తాను ఈసీకి సమాధానం ఇచ్చానని తేజస్వి తెలిపారు. ఈ అంశంపై తాను మాట్లాడటానికి ముందే మీడియా ట్రయల్ మొదలైందని మండిపడ్డారు. తనకు తదుపరిగా ఆగస్టు 16న నోటీసు అందుతుందనే విషయం మీడియాకు ముందే తెలిసిపోయిందని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2 ఓట్ల అంశంపై డిప్యూటీ సీఎంకు, పాట్నా, లఖీసరాయ్ జిల్లాల అధికార యంత్రాంగాలకు నోటీసులు పంపుతారా లేదా అని ఆయన ఈసీని ప్రశ్నించారు. తనపై చర్యలను తీసుకునేందుకు యత్నిస్తున్నారు కానీ, డిప్యూటీ సీఎంపై చర్యలను తీసుకోరా అని ఎన్నికల సంఘాన్ని తేజస్వి నిలదీశారు. రుజువులతో సహా కోర్టు ఎదుట హాజరవుతానని ఆయన స్పష్టం చేశారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని బీజేపీ ధ్వంసం చేస్తోందని ధ్వజమెత్తారు.

# ప్రపంచానికి మేమే బాస్ అనుకుంటే ఎలా?

### వాళ్లకు భారత్ వృద్ధి నచ్చలేదు - అందుకే సుంకాల పేరుతో బెదిరింపులు -రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్



న్యూఢిల్లీ : భారత్ వేగంగా అభివృద్ధి చెందడాన్ని కొన్ని దేశాల నేతలు చూడలేకపోతున్నారని కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. అందరికీ మేమే బాస్ అనుకునే వాళ్లకు భారత్ వృద్ధి నచ్చలేదని అన్నారు. తమతో సమానంగా భారత్ మారకూడదనే అహంకారంతో..దేశాభివృద్ధిని కుంటుపడేలా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను ఉద్దేశిస్తూ మండిపడ్డారు. ఇందులో భాగంగానే ఆ దేశాల ఉత్పత్తుల కంటే భారత వస్తువులు, ఉత్పత్తులు మరింత ఖరీదయ్యేలా చేయడానికి అధిక సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా దేశాభివృద్ధిని ఎవరూ ఆపలేరని అన్నారు.

భారత్ అతిత్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా మారనుందని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం మోదీ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని అన్నారు. మన దేశాన్ని తయారీ, ఆవిష్కరణల శక్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన 'మేకిన్ ఇండియా' వల్ల వివిధ రంగాల్లోస్వదేశీ ఉత్పత్తులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశ రక్షణ ఎగుమతులు రూ.24,000 కోట్లు దాటాయని.. ఇవి రక్షణ రంగ బలాన్ని, అభివృద్ధిని సూచిస్తున్నాయని అన్నారు.

మధ్యప్రదేశ్లోని భోపాల్లో రాజ్నాథ్ సింగ్ రైలు, మెట్రో కోచ్ తయారీ యూనిట్ 'గ్రీన్ఫీల్డ్ రైల్ కోచ్ తయారీ కేంద్రం'కు శంకుస్థాపన చేశారు. 60 హెక్టార్లకు పైగా విస్తరించి ఉన్న ఈ ఫ్యాక్టరీ మెట్రో రైళ్లు, వందే భారత్ రైళ్లకు కోచ్లను తయారు చేస్తుంది. రూ.1,800 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టు మొదటి దశ 2026లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఉద్యమకారులకు గుర్తింపు నివ్వాలని వారి సాధక బాధకాలనాదుకోవాలని, మనం ఎంత నినదించినా పూర్వపు బారాసా ప్రభుత్వం పట్టించుకోలేదు, ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలని వారినాదుకోవాలని వారి ఆర్థిక స్వావలంబల కొరకై 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని, తమ ఎన్నికల మేనిఫెస్టోలోనే పెట్టింది కాంగ్రెస్ పార్టీ.. ఇస్తే గిస్తే, మంచి చేస్తే అది కాంగ్రెస్ పార్టీ నే చేస్తుంది గానీ, ఈరోజు వరకు ఏ ఒక్క ఆపోజిషన్ పార్టీ ఉద్యమకారులను మేమాదుకుంటామని ప్రకటించిన దాఖలాలు లేవు, ఇటువంటి పరిస్థితులలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని, గెలిపించే ప్రయత్నం చేయాలి కానీ, అక్కడ నామినేషన్లు వేసి వోడగొట్టే ప్రయత్నం చేయకూడదు, ఇక్కడ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూనే మన ఉద్యమకారుల హక్కులను నెరవేర్చుకునేలా ఒత్తిడి తీసుకురావాలి, దానికి అనుగుణమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

# కాజా టోల్ ప్లాజా... వాహనదారుల సహనానికి పరీక్ష



● ఫాస్ట్ టాగ్ రీడింగ్‌లో తరచూ సమస్య ● ఎవరి వాహనమైన అక్కడ ఆగాల్సిందే

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : గుంటూరు గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. అక్కడ ఉన్న సిబ్బంది సరిగా వ్యవహరించకపోవడంతో వాహనాల రాకపోకలకు తరచూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కొక్కసారి పది నుంచి 15 నిమిషాలు అక్కడ ఆగాల్సిందే.వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా. నిర్లక్ష్యం వల్ల తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి .

**ఫాస్టాగ్ రీడింగ్లో సమస్యల వల్ల.....:**ఎవరైనా సరే పది నిమిషాలు నిరీక్షించాల్సిందే..బ్యారియర్ల ఊగిసలాట జరుగుతోంది. ఈ సమస్యలు కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అక్కడ సిబ్బందిపై ఉంది. ప్రతి సోమవారం, శనివారం ఈ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి విజయవాడ-గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్ప్లాజా దాటాల్సి ఉండగా.. కాజా వద్ద మాత్రం ఒక్కోసారి 5 నుంచి 10 నిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. దీని నిర్వహణలో గుత్తేదారు నిర్లక్ష్యం చూపిస్తున్నారు.

కోల్కతా-చెన్నై జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న ఈ టోల్ప్లాజా కీలకమైంది. విజయవాడ, గుంటూరు మధ్య నిత్యం పెద్దసంఖ్యలో రాకపోకలు సాగించే వారంతా ప్లాజా మీదుగానే వెళ్తారు. అటు చెన్నై, ఇటు విశాఖ, కోల్కతా వైపు వెళ్లే సరకు రవాణా వాహనాలు అధికంగానే ప్రయాణిస్తుంటాయి. సగటున నిత్యం లక్ష వరకు వాహనాలు ఈ ప్లాజాను దాటి వెళ్తాయి.

**అన్ని లైన్లలో అంతే..**కాజ టోల్ప్లాజాలో విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే వైపు ఎనిమిది లైన్లు, గుంటూరు నుంచి విజయవాడ వెళ్తే వైపు ఎనిమిది లైన్లు ఉన్నాయి. వీటిలో చివర్లో ఉన్న ఒక్కో లైన్ నగదు వసూలు చేసి వాహనాలను పంపుతాయి. మిగిలిన ఏడేసి లైన్లు.. ఫాస్టాగ్ వాహనాల కోసం ఏర్పాటు చేసినవే. వీటిలోనే బూత్ల వద్ద ఉండే కెమెరాలు వాహనాల ఫాస్టాగ్ను వేగంగా రీడ్ చేయకపోవడంతో సమస్య తలెత్తుతోంది. సగటున 10 సెకన్లలోపే ఫాస్టాగ్ రీడై, నగదు రహిత లావాదేవి పూర్తికావాలి. కానీ వాహనదారులు సగటున 5 నుంచి 10 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో బూత్లోని సిబ్బంది వచ్చి, రీడింగ్ యంత్రంతో స్వయంగా రీడ్ చేయాల్సి వస్తోంది. అలాగే వాహనం ముందుకు వెళ్లేందుకు వీలుగా పైకి లేవాల్సిన బ్యారియర్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదు. ఇవి పూర్తిగా పైకి లేవడంలేదు. తరచూ టోల్ సిబ్బంది వచ్చి, దాన్ని పైకి లేపాల్సి వస్తోంది. కొన్నిసార్లు వాహనం వెళ్తుండగానే బ్యారియర్ కింద పడుతోంది. దీనివల్ల వాహనాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలు నిత్యం వాహనదారులకు ఎదురవుతూనే ఉన్నాయి.

# తెలుగు రాష్ట్రాలలో వర్షాల జోరు..

ఆగస్టు 14-17 వరకు హై అలర్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం మళ్లీ మారనుంది. ఎందుకంటే ఈ నెల 13 నుంచి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం (ఎల్ పి ఏ) ఏర్పడబోతోంది. ఈ కారణంగా రెండు రాష్ట్రాల్లో గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆ విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం.తెలుగు రాష్ట్రాల ప్రజలకు కీలక అలర్ట్ వచ్చేసింది. ఎందుకంటే వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారబోతుంది. ఈ నెల 13వ తేదీ నుంచి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం (ఎల్ పి ఏ) ఏర్పడబోతోంది. ఈశాన్య బంగాళాఖాతం వరకు కొనసాగుతున్న ద్రోణి కారణంగా, తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు తెలంగాణతోపాటు ఏపీలో కూడా ప్రభావం చూపించనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 10) తెలంగాణలోని 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రేపు, అంటే 11వ తేదీన, ఈ ప్రభావం 19 జిల్లాల్లో కనిపించనుంది. అంటే దాదాపు రాష్ట్రం మొత్తం వర్షం ప్రభావం కనిపించనుంది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్లో కూడా రాబోయే 5 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రధానంగా రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.ఈ క్రమంలో ఆగస్టు 14 నుంచి 17 వరకు తెలంగాణ అంతటా వర్షాల హెచ్చరిక జారీ అయింది. ముఖ్యంగా హైదరాబాద్లో ఒకటి లేదా రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా. స్వాతంత్ర దినోత్సవం (ఆగస్టు 15) నాడు కూడా వర్షాలు జోరుగా కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అందుకే, ఆ రోజు బయటకు వెళ్లే ప్లాన్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండండి.వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్న జాగ్రత్తలు ఎప్పుడు ఎల్లుండి అవి ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండండి వరదలు వచ్చే ప్రాంతాలకు దూరంగా ఉండండి.అత్యవసర సందర్భాల్లో స్థానిక అధికారుల సూచనలు పాటించండి తాజా వాతావరణ అప్డేట్స్ కోసం రేడియో, టీవీ లేదా సోషల్ మీడియాను ఫాలో అవ్వండి ముసురు మళ్లీ వస్తోంది, కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండండి. వర్షం ఆనందాన్ని తెచ్చినా, జాగ్రత్తలు మర్చిపోవద్దు.

# దళితులపై వైసీపీ దాష్టికాలు

● అధినేత జగన్ బాటలోనే భూమన కుటుంబం ● అవసరమైతే ప్రత్యక్షంగా ప్రతిదాడులకు దిగుతాం
● టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ బాటలోనే భూమన కరుణాకరరెడ్డి, ఆయన కుమారుడు ప్రయాణం చేస్తున్నారని, తిరుపతిలో పవన్ అనే దళితుడిపై దాడులకు తెగబడ్డారని టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ ఆరోపించారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. తిరుపతి పట్టణంలో భూమన కరుణాకర్ రెడ్డి, అతని కుమారుడు, అనుచరులు పవన్ అనే ఒక దళిత యువకుడిపై కర్రలతో, లాఠీలతో విరుచుకుపడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పవన్ అనే దళిత యువకుడిని గదిలో బంధించి, నిస్సహాయుడిని చేసి చితకబాదడం అన్యాయమన్నారు. రక్తం కారేలాగ చావబాదారని వివరించారు.వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు దళితులు, దళిత మహిళలు, దళిత అధికారులు, దళిత డాక్టర్లు, జడ్జీలు, న్యాయమూర్తులపై అనేకసార్లు దాష్టికాలు చేశారని తెలిపారు.. జామకాయ కోశాడని అనపర్తిలో ఓ దళితుడిని ఉరితీసి చంపారని,మందుల రేట్లు పెంచారని ప్రశ్నించినందుకు ఓంప్రకాశ్ ఉరితీసి చంపారని, మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను పెడరెక్కలు విరిచికట్టి నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లారని చెప్పారు. చివరకు అతడిని పిచ్చోడ్ని చేసి చంపారని విమర్శించారు. ఓ మహిళా డాక్టర్ పై దాడి చేశారు. ఇలా అనేక అఘాయిత్యాలకు పాల్పడిన కేసులు వైసీపీ హయాంలో కోకొల్లలని చెప్పారు. ఆ కేసులకు విచారణ లేదని, శిక్షలు లేవన్నారు.దళితులకిచ్చే పారితోషికాన్ని కూడా జగన్ ఇవ్వలేదు. జగన్ దళితులకు ఎకరం భూమి ఇస్తానని చెప్పి మోసం చేశాడు. దళితులను మోసం చేసినవారిని జైల్లో పెడతానన్నాడు. దళత బాధితుల ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇస్తానన్నాడు. రక రకాల మాయమాటలు చెప్పాడు. ఏ ఒక్క బాధితుడికి న్యాయం జరగలేదు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళు దళితులపై దాడులు నిరాటంకంగా సాగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ దాడులను నిరోధించింది. వైసీపీ పవర్ పోయినా ఈ 14 నెలలు అదే మదంతో వ్యవహరిస్తున్నారు. అధికార మదంతో ఆనాడు వ్యవహరిస్తే, ధన మదంతో నేడు వ్యవహరిస్తున్నారు. దళితులపై దాడులు చేయడానికి వైసీపీ నాయకులకు ఏం అధికారముంది? భూమన కరుణాకర్ రెడ్డికి, అతని కుమారుడికి, అనుచరులకు దళితులపై దాడులు చేసే అధికారం ఏవరిచ్చారు? వైసీపీ నాయకులకు దళితుల ఓట్లు కావాలిగానీ, దళితులొద్దు. దళితులు మీకు బానిసలవ్వాలా? మీ ఇంటి కుక్కల్లాగ పడివుండాలా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో పెట్టిన 29 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అనేక మంది దళితుల్ని రాజకీయంగా పైకి తెచ్చింది. ఎన్టీ రామారావు హయాంలో పి. మహేంద్రనాథ్ అనే దళితుడిని మొట్ట మొదటి రెవెన్యూ మంత్రిని చేసింది టీడీపీనే. బాలయోగి అనే దళితుడిని లోక్ సభ స్పీకర్ గా చేసింది కూడా టీడీపీనే. జగన్ దళితులకు మేనమామ అని చెప్పి కంస మామగా మారాడు. వైసీపీ నాయకులు దళిత సమాజానికి ఏం చేశారో చెప్పాలి. వైసీపీలోని దళిత నాయకులకు కించిత్తు చిత్తశుద్ధి కూడా లేదు, ఇప్పటికైనా వైసీపీలోని దళిత నాయకులు మారాలి. జగన్ ఏనాడైనా దళిత జీవితాలు బాగు చేశాడా? నెత్తిమీద పుండ్లతో చీము కారుతున్న వ్యక్తి నెత్తిని జగన్ ముద్దాడాడని జుగుప్సాకర జూపూడి ప్రభాకర్ రావు గొప్పలు చెప్పుకుంటున్నారు. జూపూడిలాంటివారు జగన్ పంచన చేరి దళిత జాతికి ద్రోహం చేస్తున్నారు. జూపూడి మాల మహానాడు పేరుతో కోట్లు పోగు చేసుకున్నది నిజం కాదా? వైసీపీలో ఉన్న దళిత నాయకులు ఇప్పటికైనా కళు తెరవాలి. జగన్ ఆటలు ఇకసాగవు. ఇక్కడ ఉన్నది కూటమి ప్రభుత్వం. దళితుల జోలికి వస్తే తాట తీస్తుంది. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. మిమ్మల్ని ఏ విధంగా అదుపులో పెట్టాలో చంద్రబాబునాయుడుగారికి బాగా తెలుసు. జగన్ బూటకపు మాటలు ఇక సాగవు. మీ ఆట కట్టిస్తాం. ఇకపై దళితులపై దాడులు జరిగితే మేమే ప్రత్యక్షంగా ప్రతిదాడులకు దిగాల్సిన పరిస్థితులు ఉంటాయనే విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు.

## కీలక పరిణామం...
# సృష్టి హాస్పిటల్ కేసులోకి ఈడీ ఎంట్రీ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సృష్టి హాస్పిటల్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మనీల్యాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కేసు వివరాలు ఇవ్వాలని ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. మనీల్యాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కేసు వివరాలు ఇవ్వాలని ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా ఆమె కోట్లు సంపాదించినట్లు సమాచారం. కాగా, కొన్నిరోజుల క్రితం విజయవాడ పోలీసులు నవజాత శిశువును అమ్ముతున్న గ్యాంగ్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్లో అజితిసింగ్ నగర్కు చెందిన ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ గ్యాంగ్ హైదరాబాద్నుంచే పనిచేసేది. పిల్లలను అమ్మే గ్యాంగులు విజయవాడలో మూడు, నాలుగు ఉన్నాయి. ఈ గ్యాంగులతో సృష్టికి సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆ గ్యాంగ్ హైదరాబాద్లోని సృష్టి ఆఫీస్కు, విజయవాడ బ్రాంచ్కు వెళ్లినట్లు సమాచారం.

## 13న హైదరాబాదులో..
# మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం

● ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
● సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు జాతి రత్నం, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు పురస్కరించుకొని "మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం-2025" ఏర్పాటు చేశారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని నాంపల్లిలో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళా మందిరంలో ఈ సభ జరుగుతుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, సభాధ్యక్షులుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, గౌరవ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి, ఏపీ అసెంబ్లీ పూర్వ ఉప సభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ విచ్చేయనున్నారు. మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల గ్రహీతలుగా అమెరికా అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణ, 'సోలాపూర్ తెలుగు భాష అభివృద్ధి మండలి' అధ్యక్షులు కమటం మల్లికార్జున్ విచ్చేయనున్నారు.

తెలుగుజాతికి సదా స్మరణీయుడైన మహోన్నత నాయకుడు మండలి వెంకట కృష్ణారావు. వారు అతి చిన్న వయసులోనే రాజకీయరంగంలో ప్రవేశించి పార్లమెంటు సభ్యులయ్యారు. ఆ తరువాత కాలంలో అవనిగడ్డ శాసనసభ్యులుగా ఎన్నికై మూడు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా తెలుగువారికి విశిష్ట సేవలందించారు. వీరు ప్రముఖ గాంధేయవాది. పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారు. రాజకీయాలను సంఘ సేవగా మలుచుకొని విజయం సాధించారు.

1975 ఏప్రిల్లో హైదరాబాదులో వైభవంగా జరిగిన 'ప్రపంచ తెలుగు మహాసభ'ల కార్యనిర్వాహకుడుగా వ్యవహరించి తెలుగు వారి ఐక్యతను ప్రపంచానికి చాటారు. మహాసభల తీర్మానం మేరకు రాష్ట్రేతర ప్రాంతాల్లో, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు వారి విద్యా సాంస్కృతిక అవసరాలు తీర్చడానికి, ఆయా ప్రాంతాల్లో తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ, పరివ్యాప్తికి అంతర్జాతీయ తెలుగు సంస్థను స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రపంచంలోని తెలుగువారందరితో సంప్రదింపులు జరిపి, వారి బాగోగులు తెలుసుకొని వారందరినీ ఒకే వేదిక పై నిలిపి, తెలుగుజాతి వికాసానికి, తెలుగు భాషాసంస్కృతుల అభివృద్ధికి తన జీవితాన్ని ధారపోశారు. వారి స్మృత్యర్థం 2007లో అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి మండలి వెంకట కృష్ణారావు గారి పేరు పెట్టడం జరిగింది. 2025 ఆగస్టు 4వ తేదీ ప్రారంభమైన వారి శతజయంతి వేడుకలు ఏడాదిపాటు జరుగుతున్నాయి. అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రేతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణ, పరివ్యాప్తికి విశేష కృషి సల్పిన వ్యక్తులకు / సంస్థలకు మండలి వెంకట కృష్ణారావు పేరిట ప్రతి సంవత్సరం 'సంస్కృతి పురస్కారా'న్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రదానం చేస్తోంది. ఈ పురస్కారానికి వారి తనయులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ తొలి ఉపసభాపతి, ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారు. 32 ఏళ్ళ క్రితం తెలుగు భాషా సాహిత్య సంస్కృతుల్లో విశేష కృషి చేసిన పండితులను పురస్కారాలతో, శాలువతో సత్కరించాలనే ఉద్దేశ్యంతో అప్పాజోస్యుల సత్యనారాయణ ఈ సంస్థను ప్రారంభించారు.

1994 నుంచి ప్రతిభామూర్తి జీవిత కాల సాధన' పేరిట పురస్కారం ఇవ్వటం ప్రారంభమైంది. ఈ అవార్డు క్రింద ఈ ఫౌండేషన్ లక్ష రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికను ప్రదానం చేసి సత్కరిస్తోంది. 2003 నుంచి 'విశిష్టమూర్తి జీవితకాల సాధన' పురస్కారాన్ని ప్రారంభించారు. ఈ పురస్కారం క్రింద 50 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తున్నారు. 2014 నుంచి భాషా-సాహితీ-పరిశోధనా రంగాలలో కృషి చేసిన ప్రముఖులకు 25 వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కరిస్తున్నారు. 2001 నుంచి 'రంగస్థలం సేవామూర్తి జీవితకాల సాధన' పురస్కారాన్ని 10 వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ప్రదానం చేస్తున్నారు. ఇప్పటివరకు 22 పురస్కారాలను ప్రదానం చేశారు. అంతేకాక అజో-విభో-కందాళం ఫౌండేషన్ సాహిత్య విమర్శనా గ్రంథాలు, పద్యకృతులు, పరిశోధనా పుస్తకాలు 30 వరకు ప్రచురించి అపూర్వమైన సాహిత్య సేవలందిస్తోంది. అప్పాజోస్యుల సత్యనారాయణ గారు భారతదేశంలోనూ, విదేశాల్లోనూ తెలుగు నాటకాల్ని ప్రదర్శింపజేసి తెలుగు నాటక పరివ్యాప్తికి కృషి చేస్తున్నారు.మహారాష్ట్రలోని సోలాపూర్లో 5 దశాబ్దాల క్రితం తెలుగు భాష, సాహిత్య, సంస్కృతుల పరిరక్షణ, పరివ్యాప్తే ధ్యేయంగా 'తెలుగు భాషాభివృద్ధి మండలి' ఏర్పాటైంది. 1996లో తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో తెలుగు-మరాఠి సాహిత్యాల చర్చ సదస్సు, 2003లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం సమన్వయంతో తెలుగు సాహిత్య కళా మహోత్సవం, 2010లో తెలుగు విశ్వవిద్యాలయంతో కలిసి ప్రాంతీయ తెలుగు మహాసభలను నిర్వహించింది. 2011లో సోలాపూర్ పట్టణంలోని 30 మంది తెలుగు ప్రముఖులను 'సమాజ్ భూషణ్' పురస్కారంతో సన్మానం చేసింది. గత 2 దశాబ్దాలుగా ప్రతి ఏటా వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తూ ఇప్పటి వరకు ఉచితంగా 2,000 మందికి తెలుగు బోధించారు. 2006లో తెలుగు భాషకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాచీన భాష' హోదాను సాధించుకునే సందర్భంలో దేశవ్యాప్తంగా తెలుగు ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈ సంస్థ 10 వేల మంది తెలుగు ప్రజల సంతకాలు సేకరించి, తెలుగు విశ్వవిద్యాలయానికి పంపి 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతినిచ్చా' అని ఎలుగెత్తి చాటింది. శ్రీ కమటం మల్లికార్జున్ సహజంగా నాటకరంగ కళాకారులు. దుర్యోధన ఏకపాత్రాభినయం ప్రేక్షకులను ముగ్ధులను చేస్తుంది. వీరు తెలుగు భాషాభివృద్ధి మండలి, సార్వజనిక్ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

# పెన్షనర్ల జేఏసీ మహాధర్నాకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రేపు 11.08.2025న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెన్షనర్లకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రుల ఉపకమిటి ,ఆఫీసర్ల కమిటీలు చర్చలకు మాత్రమే పరిమితం అయిపోయాయని, రాష్ట్ర కాబినెట్ నిర్ణయాలకు కూడా విలువ లేకుండా పోయిందన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పెండింగ్ బిల్లులు,డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఉద్యోగుల పెన్షనర్ల కు నగదురహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ప్రభు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గడప గడపకు బీసీ వాదం - బీసీ నాదం

● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ● కోఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వతంత్ర భారత దేశానికి 78 సంవత్సరాలు గడిచినా, తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారి కూడా బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం లేదు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లాంటి ప్రధాన పార్టీలకు అసలు ఆ ఆలోచన కూడా రాలేదు. అధికారం కోసం కసితో పోటీ పడే ఈ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకులుగా ఉపయోగించాయి కానీ, నాయకత్వ బాధ్యతలు అప్పగించడానికి సిద్ధపడలేదు. ఇక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో పరిస్థితి విభిన్నంగా ఉంది.

ఉత్తరప్రదేశ్లో ములాయంసింగ్ యాదవ్ సమాజ్వాదీ పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చారుబీ ఇప్పుడు ఆయన కుమారుడు అఖిలేశ్ యాదవ్ ఆ పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు. బీహార్లో లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్జేడీ పార్టీని స్థాపించి, తన కుమారుడు తేజస్వీ యాదవ్కు నాయకత్వం అప్పగించారు. తమిళనాడులో స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే నాయిబ్రాహ్మణ వర్గానికి గౌరవాన్ని తీసుకొచ్చింది. జార?ండ్లో ఆదివాసుల హక్కుల కోసం జేఎంఎం పార్టీ స్థాపించిన శిబూ సోరెన్ ముఖ్యమంత్రి అయ్యారు.కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న మన బీసీ లు మాత్రం ఇప్పటికీ ఒక సమష్టిగత రాజకీయ శక్తిగా ఎదగలేకపోతున్నారు. అధికారం అనేది మన అస్తిత్వాన్ని నిరూపించుకునే సాధనంగా మారాలి. సంఘాలు స్థాపించడం, సెమినార్లు పెట్టడం సరిపోదు. ఇప్పుడు సమయమొచ్చింది ఐక్యంగా, బలమైన భావజాలంతో, సమష్టి నాయకత్వంతో మన రాజ్యాధికారం కోసం ముందడుగు వేసే కాలం ఇది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల "ఆవు తోడేలు ఆట"లతో బీసీల గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేశారు. కేంద్రాన్ని సంప్రదించకుండా, బీసీలతో చర్చించకుండా, ఒక్కరోజూ అఖిలపక్షాన్ని తీసుకెళ్లకుండా ఢిల్లీకి వెళ్లి, బీసీలకు 9వ షెడ్యూల్ హామీ ఇచ్చారు.

ఇది మరోసారి మోసం చేయడమే. బీసీలకు పదేపదే రిజర్వేషన్ల కోసం ఆశలు పెంచి చివరికి వంచించడమే ఈ పార్టీల పని. రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశమంతా తిరుగుతూ బీసీల వెనుకబాటుతనం గురించి అనేక రాష్ట్రాలలో తన ప్రసంగాలతో ప్రజలను ఆకర్షించాడు. వారు అధికారం లో ఉన్న తెలంగాణ రాష్ట్రం నుండి సమస్య పరిష్కారానికి ఢిల్లీ కి వారి నాయకత్వం వస్తే, చూసి చూడనట్టు వ్యవహరిస్తూ, కనీసం పార్లమెంట్లో చర్చించకుండ, బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాడు . తాత్కాలిక అవసరాల కోసం మెజార్టీగా ఉన్న బీసీ ఓట్లు దండు కోవడానికి తెలివితో అధికారం కోసం తహతాపడ్డట్టు స్పష్టంగా మనకు కనిపిస్తున్నది బీసీలరా తస్మాత్ జాగ్రత్త. ఇక బీజేపీ గురించి చెప్పాలంటే, ఈ పార్టీ 2018లో కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ గారు కులగణన చేస్తామన్నారు. కానీ ఇప్పటికీ చేయలేదు. ఎన్నికల ముందు హామీ, తర్వాత మౌనం%ఔ% ఇదే వారి రాజకీయ ధోరణి. ఒకవైపు హిందుత్వ ముసుగులో ఓట్లు గెలుచుకుంటూ, కులగణనపై విముఖత చూపుతున్నారు. ప్రజలు ఇక ఈ మోసాలను తట్టుకోలేరు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్పాలి న్యాయ మైన తీర్పు చెప్పే రోజు దగ్గరిలోనే ఉంది.

గత 10 సంవత్సరాలలో తెలంగాణలో బీసీలు తీవ్రంగా నష్టపోయారు. పాలక వర్గాలుగా ఉన్న వెలమ, రెడ్డి సామాజిక వర్గాలు అభివృద్ధి పేరుతో "ఇన్సైడర్ ఇన్ఫర్మేషన్"తో రియల్ ఎస్టేట్, ఐటీ, పరిశ్రమలు, సినిమా విద్యా, వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి వేల కోట్లు సంపాదించాయి. గత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ హయాంలలోనూ ఇదే కొనసాగింది. అభివృద్ధి పేరుతో అగ్రకులాల ఆర్థిక శక్తికే వేదికలయ్యాయి ప్రభుత్వాలు. ఇకపై బీసీ ఉద్యమం సామాజిక న్యాయాన్ని సాధించడానికి మాత్రమే కాదు, రాజ్యాధికారాన్ని సాధించడానికి కూడా సిద్ధంగా ఉండాలి. "హిస్సా, ఇజ్జత్, హుకుమత్" (వాటా, గౌరవం, అధికారం) అనే నినాదాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లాలి. ఈ సమాజంలో మన స్థానం మనమే నిర్మించుకోవాలి.

# కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్‌కు నివాళులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో దివంగత నేత పుంజాల శివశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గా గవర్నర్ గా దేశం లో క్లిష్టమైన పరిస్థితిలో దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రత్యేక సలాహదారునిగా దేశం కోసం ఎంతో కృషి చేశారని అదేవిధంగా బీసీ సంక్షేమ కొసం ఎన్నొ కొత్త చట్టాలను రిజర్వేషన్ అమలు చేయడం తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమం లో బీసీ ఉద్యమ నాయకులు గాలీబు అమరేంద్ర, హిందూ బీసీ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర పటేల్, కోలా జనార్ధన్, అంబేద్కర్ ఆజాద్ అధ్యక్షుడు కొంగర నరహరి, హిందూ బీసీ మహాసభ ప్రధాన కార్యదర్శి చింతల గారి వెంకటస్వామి, కందికట్ల నరసింహ ముదిరాజ్ పటేల్ బత్తుల రాంనర్సయ్య పటేల్, జక్కుల నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్ని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



# ట్రంప్ బెదిరింపులకు తలొగ్గం

**రష్యా చమురు దిగుమతులను కొనసాగిస్తుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు, వాణిజ్య చర్చలు ప్రతిష్టంభనకు చేరుకున్న తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నాటకీయంగా పెరిగాయి. అమలులోకి వచ్చే కొత్త దిగుమతి పన్ను, కొన్ని భారతీయ ఎగుమతులపై సుంకాలను 50 శాతం వరకు పెంచుతుంది, వాషింగ్టన్ భారతదేశం రష్యా చమురు కొనుగోళ్లను వ్యతిరేకిస్తున్నందున ఆసియా దేశం ఏదైనా అమెరికా వాణిజ్య భాగస్వామిపై అత్యధిక సుంకాన్ని విధించవలసి వస్తుంది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం "చాలా దురదృష్టకరం" అని పేర్కొంది మరియు అనేక ఇతర దేశాలు తమ జాతీయ ఆర్థిక ప్రయోజనాల కోసం రష్యన్ చమురును కూడా దిగుమతి చేసుకుంటున్నాయని పేర్కొంది. ట్రంప్ ఆగ్రహం ఎంత వ్యక్తం చేసినా బెదిరింపులకు దిగినా తగ్గేదే లేదన్న తీరుగా భారత్ ముందుకు పోతుండటం. పలు దేశాలు దీనిని అనుసరించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై సుంకాలతో విరుచుకుపడుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేయాలంటూ ట్రంప్ భారత్పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి చమురు కొనుగోళ్లు ఆపేస్తే.. ప్రపంచ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు 10శాతం పెరిగే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రపంచ ముడి చమురు సరఫరాలో రష్యా వాటా పది శాతం ఉంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిచిపోతే.. ఈ లోటును భర్తీ చేసేందుకు ఇతర దేశాలు ముందుకు వచ్చే వరకు అంతర్జాతీయంగా చమురు ధరలు వేగంగా పెరిగే అవకాశాలున్నాయి.

### దిగుమతి ఖర్చులు పెరుగడం


ముడి చమురు ధరలు పెరగడం వల్ల ఆయా దేశాల దిగుమతి ఖర్చులు పెరుగడంతో పాటు ఉత్పత్తి ఖర్చులు, ద్రవ్యోల్బణంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశాలున్నాయి. దాంతో గ్లోబల్ జీడీపీ వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అస్థిరత, అనిశ్చితి సమయంలో జరుగుతుండడం వల్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉంది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు నిలిపివేస్తే.. దేశానికి ముడి చమురు దిగుమతి బిల్లుపై అదనంగా సుమారు 12 బిలియన్ డాలర్ల భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమైన 2025-26లో మిగిలిన కాలానికి రష్యా చమురు కొనుగోలు ఆపితే.. అదనపు ఖర్చు 9 బిలియన్ డాలర్లు కాగా.. 2026-27లో ఇది 11.7 బిలియన్ల డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయి. 2024-25లో భారతదేశం మొత్తం 24.5 కోట్ల మెట్రిక్ టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. ఇందులో 8.8 కోట్ల మెట్రిక్ టన్నులు రష్యా నుంచి తీసుకున్నదే. 2019-20లో రష్యా వాటా 1.7 శాతం మాత్రమే ఉండగా.. 2024-25 నాటికి ఇది 35.1 శాతానికి పెరిగింది. 2022లో ఉక్రెయిన్ యుద్ధంపై పడిన పశ్చిమ దేశాల ఆంక్షల తర్వాత, రష్యా నుంచి భారత్ భారీ డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. దాంతో భారతదేశానికి రష్యా అతిపెద్ద ముడి చమురును సరఫరా చేసే దేశంగా మారింది. 2030 నాటికి దేశీయ చమురు అవసరం రోజుకు 10 లక్షల బారెళ్ల వరకు పెరిగే అవకాశం ఉంది. రష్యా చమురు సరఫరా ఆటంకం ఏర్పడితే.. మధ్యప్రాచ్య దేశాల నుంచి ఉన్న ఒప్పందాల ఆధారంగా భారత్ మళ్లీ అక్కడి నుంచే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ ఒప్పందాల్లో ఉన్న సౌలభ్యాలను ఉపయోగించుకుని సరఫరా లోటును పూడ్చుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, భారత చమురు సరఫరా వ్యవస్థ అనుకూలంగా ఉన్నా కూడా.. రష్యా నుంచి తక్కువ ధరకే దొరికే చమురును వదులుకోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ధరల పెరుగుదల రూపంలో ప్రభావం పడే అవకాశం ఉంది.

### రోజుకు సగటున 4.88 మిలియన్ బ్యారెళ్ల చమురు

దక్షిణాసియా దేశం మార్చి 2025 వరకు ఆర్థిక సంవత్సరంలో రోజుకు సగటున 4.88 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంది, ఇది గత సంవత్సరం కంటే 5 శాతం వృద్ధి. రష్యన్ చమురు దిగుమతి 7.3 శాతం పెరిగి రోజుకు 1.76 మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంది, దీని వాటా స్వల్పంగా 36 శాతానికి పెరిగింది, అయితే పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ వాటా 48.5 శాతానికి స్వల్పంగా తగ్గింది. ఈ సంవత్సరం మార్చిలో, రష్యా, ఇరాక్ మరియు సౌదీ అరేబియా తర్వాత అమెరికా భారతదేశానికి నాల్గవ అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. ట్రంప్ పరిపాలన అనూహ్యత మాస్కోతో దీర్ఘకాలిక సంబంధాలను నిర్వహించడంలో న్యూఢిల్లీకి పెద్ద సవాలు "రష్యా నుండి భారతదేశం నిరంతర ఇంధన మరియు రక్షణ కొనుగోళ్లు పెద్ద సవాలును అందిస్తున్నాయి, ఇక్కడ ట్రంప్ పరిపాలన నెల నెలకు రష్యాను ఎలా సంప్రదిస్తుందో భారతదేశం అంచనా వేయగలదని భావిస్తోందన్నది విశ్లేషకులు మాట.

### వాణిజ్య టర్నోవర్లో 70%

రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, "రష్యా మరియు భారతదేశం మధ్య వాణిజ్య టర్నోవర్లో 70% ఇప్పటికే వారి జాతీయ కరెన్సీలలో సేవలు అందిస్తున్నారు" అని అన్నారు. ఈ సంఖ్య పెరుగుతుందని ఆయన అంచనా వేశారు. రష్యా నుండి వస్తువుల కొనుగోళ్ల పరిష్కారం కోసం యుఎస్ డాలర్ ప్రధాన కరెన్సీ కానందున, భారతదేశం కొనుగోలు చేసిన రష్యన్ చమురు పరిమాణాన్ని నిర్ణయించడంలో ఇది యుఎస్ అధికారులకు




సవాలును కలిగిస్తుంది. రష్యా చమురును కొనుగోలు చేసే ఏ దేశం - భారతదేశం, చైనా లేదా టర్కీ - వాషింగ్టన్ యొక్క ద్వితీయ సుంకాలపై పరిమితిని చేరుకుంటున్నాయా లేదా అని స్వయంగా ధృవీకరించదు. చివరికి, ప్రపంచవ్యాప్తంగా రష్యన్ ఇంధనాన్ని కొనుగోలు చేసేవారు ట్రంప్ను తప్పుగా భావించి, మూడు సంవత్సరాల క్రితం ఉక్రెయిన్లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి వారు చేసినట్లుగానే మాస్కోతో వాణిజ్యాన్ని కొనసాగించవచ్చు. ప్రభుత్వ నియంత్రణలో లేని భారతదేశ చమురు కంపెనీలు - "అత్యంత పోటీతత్వం, ధరల వారీగా మరియు అత్యంత స్థిరమైనవిగా భావించే వనరుల నుండి సేకరించిన చమురును దిగుమతి చేసుకుంటాయి" అని కుమార్ అన్నారు. అందుకే, "రష్యన్ ముడి చమురు భారతదేశంలోకి ప్రవహిస్తూనే ఉంది" అని ఆయన అన్నారు.చమురు మార్కెట్ ఎక్కడి నుండి కొనుగోలు చేయాలో నిర్ణయిస్తుందని పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి చాలాసార్లు చెప్పారు. ఇవి రాజకీయ నిర్ణయాలు కావు. ఉక్రెయిన్లో యుద్ధానికి నిధులు సమకూర్చడానికి భారతదేశం ఉద్దేశపూర్వకంగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నట్లు కాదు. అంతేకాకుండా, యూరప్ భారతదేశంలో శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు చేస్తూనే ఉంది, ఇందులో రష్యా నుండి సేకరించే ముడి చమురు ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. వాషింగ్టన్లోని రాజకీయ నాయకులు చివరికి వారి సంప్రదాయ జ్ఞానం ప్రకారం దీనిని దృష్టిలో ఉంచుకుంటారనే వాదన ఇది. "భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకోవడం అన్యాయం మరియు అసమంజ సమైనది" అని ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. %జుఖ% మాదిరిగానే అమెరికా కూడా ఇప్పటికీ రష్యాతో వ్యాపారం చేస్తోందని ఆయన ఎత్తి చూపారు. "భారతదేశాన్ని విమర్శించే దేశాలే రష్యాతో వాణిజ్యంలో మునిగిపోతున్నాయని ఇది వెల్లడిస్తోంది" అని ఆయన అన్నారు. "మా కేసులా కాకుండా, అటువంటి వాణిజ్యం వారికి కీలకమైన జాతీయ బలవంతం కూడా కాదు."

### మరిన్ని పన్నులు విధిస్తాం



ఉక్రెయిన్లో జరుగుతున్న యుద్ధాన్ని పట్టించుకోకుండా భారతదేశం డిస్కౌంట్ చేసిన రష్యన్ ముడి చమురు నుండి లాభం పొందుతోందని అమెరికా అధ్యక్షుడు మండిపడుతున్నారు. "భారతదేశం భారీ మొత్తంలో రష్యన్ చమురును కొనుగోలు చేయడమే కాకుండా, కొనుగోలు చేసిన చమురులో ఎక్కువ భాగాన్ని బహిరంగ మార్కెట్లో పెద్ద లాభాల కోసం విక్రయిస్తోంది" అని ఆయన తన ట్రూత్ సోషల్ ప్లాట్ఫామ్లో రాశారు. "రష్యన్ యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్లో ఎంత మంది చనిపోతున్నా వారు పట్టించుకోరు. దీని కారణంగా, భారతదేశం యుఎస్ఏ కి చెల్లించే సుంకాన్ని నేను గణనీయంగా పెంచుతాను." అన్నారు.

### మూడు పరిణామాలు

ట్రంప్ సుంకాల బెదిరింపు దాని మార్గాన్ని అనుసరిస్తే, అతను తన చర్యలను రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహంతో సమన్వయం చేసుకుంటాడు, అతను భారతదేశంతో సహా రష్యా చమురును కొనుగోలు చేసే దేశాలపై 500% జరిమానాలు విధించే బిల్లును విడిగా రచించాడు. ఈ బిల్లుకు సెనేట్ డెమొక్రాట్లు కూడా సహ-స్పాన్సర్గా ఉన్నారు.ఈ ఆంక్షలను చర్చించడానికి భారత లాబీయిస్టులు కాపిటల్ హిల్కు వెళ్ళినప్పుడు, భారతదేశం ఉక్రెయిన్ యుద్ధంలో భాగస్వామి కాదని మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారనే వాదనలకు సెనేటర్లు తమ చెవిన వేస్తారు. మోడీ కైవ్ను కూడా సందర్శించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని భారతదేశం ఆపలేని స్థితిలో ఉంది, కాబట్టి ఎటువంటి కారణం లేదా తర్కం లేకుండా భారతదేశాన్ని శిక్షించి అమెరికాతో దాని సంబంధాలను ఎందుకు దెబ్బతీసుకోవాలి? శిక్షాత్మక సుంకాల నుండి మినహాయింపు కోసం బిల్లులో నిబంధనలు ఉన్నాయి. అన్ని సంభావ్యతలలో, భారతదేశానికి మినహాయింపు లభిస్తుంది, కానీ బిల్లు చట్టంగా మారడానికి చాలా దూరంలో ఉన్నందున అది గుర్రం ముందు బండిని ఉంచుతోంది. భారత ఆంక్షల ముప్పు విషయంలో ట్రంప్ తప్పు సమయంలో తప్పు స్థానంలో ఉన్నారు ఎందుకంటే న్యూఢిల్లీ మరియు మాస్కో రెండింటిలోనూ, ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఉక్రెయిన్ వివాదంలో విపత్కర తీవ్రతరం కాకపోతే, మోడీ మరియు పుతిన్ మధ్య 23వ ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశం త్వరలో న్యూఢిల్లీలో జరుగుతుంది. అమెరికా ఆంక్షల ఆర్థిక పరిణామాల వల్ల శిఖరాగ్ర సమావేశం రద్దు చేయబడటానికి భారతదేశం-రష్యా సంబంధాలు చాలా ముఖ్యమైనవి, అవి ఎంత విస్తృతంగా ఉన్నా. ప్రపంచ దౌత్యంలో ట్రంప్ ఇష్టానికి లోబడి లేని అంశాలు ఇంకా ఉన్నాయి. మోడీ-పుతిన్ నిశ్చితార్థం అలాంటిదే. ఈ సమయంలో ఈ ద్వితీయ ఆంక్షలను ప్రతిపాదించడంలో ట్రంప్ తన సలహాదారులచే చెడుగా వ్యవహరించారు. కానీ, సహాయకులచే చెడుగా వ్యవహరించడం ఈ అమెరికా అధ్యక్షుడికి కొత్తేమీ కాదు. పుతిన్ పర్యటన సందర్భంగా కుదుర్చుకోనున్న ప్రధాన ఆయుధ ఒప్పందాలపై మాస్కో మరియు న్యూఢిల్లీ మధ్య చర్చలు గణనీయంగా ముందుకు సాగాయి. బెంగళూరులో జరిగిన ఏరో ఇండియా 2025 సందర్భంగా, రష్యా యొక్క అత్యంత అధునాతన యుద్ధ విమానం, సుఖోయ్-57, నిపుణులలో మరియు వైమానిక విన్యాసాల సామాన్యులలో సామూహిక ఆమోదంతో ప్రదర్శనను దోచుకుంది. ఉక్రెయిన్ యుద్ధంలో వారి అద్భుతమైన ప్రదర్శన తర్వాత రష్యా సుఖోయ్ సిరీస్ గురించి భారతదేశంలో ఉన్న ఏవైనా సందేహాలు తొలగిపోయాయి. ఫిబ్రవరిలో ఏరో ఇండియా తర్వాత, భారతదేశంలోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ ప్రపంచ రక్షణ పరిశ్రమ మీడియా ఇలా ఉటంకించింది: "మేము (భారతదేశానికి) మా ఐదవ తరం యుద్ధ విమానాన్ని అందిస్తున్నాము... విక్రయించడానికి మాత్రమే కాదు, సహ-ఉత్పత్తి చేయడానికి కూడా అందిస్తున్నాము.

### కొనుగోలు ఆపలేదు

ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారు మరియు వినియోగదారు అయిన భారతదేశం, అధికారిక డేటా ప్రకారం, దాని మొత్తం ముడి చమురు అవసరాలలో 35 శాతం రష్యన్ చమురుపై ఆధారపడి ఉంటుంది. ట్రంప్ బెదిరింపులు ఉన్నప్పటికీ భారతదేశం రష్యన్ చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుందని భారత ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వంతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో విఫలమైన తర్వాత భారతదేశం యొక్క రష్యన్ చమురు కొనుగోళ్లపై ట్రంప్ పరిపాలన విమర్శలు మరింత తీవ్రమయ్యాయి, దీనితో వాషింగ్టన్ భారతీయ వస్తువులపై 25 శాతం దిగుమతి సుంకం విధించాల్సి వచ్చిందని ఆ వర్గాలు తెలిపాయి. వాణిజ్య డేటా ప్రకారం, భారతదేశం రష్యా నుండి సముద్రమార్గ ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేస్తుంది, ఈ సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు రోజుకు దాదాపు 1.75 మిలియన్ బ్యారెళ్లను దిగుమతి చేసుకుంటుంది, ఇది ఒక సంవత్సరం క్రితం కంటే 1 శాతం ఎక్కువ. మొత్తంగా, మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఇది దాదాపు ˇ38 బిలియన్ల విలువైన రష్యన్ చమురును దిగుమతి చేసుకుంది.



# ఆఫ్ స్పిన్నర్ నుంచి హిట్‌మ్యాన్‌గా రోహిత్ శర్మ మార్పు వెనుక కోచ్ దినేష్ లాడ్ కథ



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్తో విరుచుకుపడడం అందరికి తెలిసిందే. కానీ హిట్మ్యాన్కు బంతితో కూడా మ్యాజిక్ చేసే సత్తా ఉంది. ఐపీఎల్లో అతడి పేరిట ఓ హ్యాట్రిక్ కూడా ఉంది. ఐపీఎల్–2009 సీజన్లో డక్కన్ ఛార్జర్స్ తరఫున ఆడిన రోహిత్..ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో హ్యాట్రిక్ సాధించాడు. అయితే రోహిత్ శర్మ ఆఫ్ స్పిన్నర్ నుంచి పూర్తి స్థాయి బ్యాటర్గా మారడంలో అతడి చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ది కీలక పాత్ర. తాజాగా ఓ పాడ్ కాస్ట్లో రోహిత్ క్రికెట్ జర్నీ గురించి దినేష్ లాడ్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు."రోహిత్ శర్మను నేను తొలిసారి ఒక బౌలర్గా చూశాను. అప్పుడు అతడి వయస్సు దాదాపు 13 సంవత్సరాలు. ఆ సమయంలో రోహిత్ మా స్కూల్ టీమ్తో మ్యాచ్ ఆడాడు. అప్పుడే అతడిలో అద్భుతమైన టాలెంట్ ఉందని గుర్తించాను. దీంతో రోహిత్ను మా స్కూల్లో చేర్పించమని అతడి మామతో చెప్పాను.ఆ తర్వాత రోహిత్ మా స్కూల్లో 1999లో చేరాడు. అతడికి బౌలింగ్ నేర్పించడం మొదలు పెట్టాను. అప్పటికి ఇంకా రోహిత్ ఏళ్లు లోపే ఉన్నందన అండర్–14, అండర్–16 టోర్నీలో ఆడేందుకు సిద్దం చేయాలని నిర్ణయించుకున్నాను. ఒక మంచి ఆఫ్ స్పిన్నర్ అవుతాడనుకున్నా.కానీ ఒక రోజు నేను రోహిత్ బ్యాటింగ్ అద్బుతంగా చేస్తుండడం నేను చూశాను. బంతి పడేటప్పుడు అతడు తన బ్యాట్ను తీసుకురావడం నేను గమనించాను. వెంటనే అతడి దగ్గరకు వెళ్లి నీవు బ్యాటింగ్ కూడా చేయగలవా అని అడిగాను. అందుకు అతడు చేస్తాను సార్ అని సమాధానం చెప్పాడు.ఆ తర్వాత అతడి నెట్ ప్రాక్టీస్లో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశమిచ్చాను. అంతకుముందు అతడికి ఒక్కసారి కూడా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసే అవకాశమివ్వలేదు. 'రోహిత్ శర్మను నేను తొలిసారి ఒక బౌలర్గా చూశాను. అప్పుడు అతడి వయస్సు దాదాపు 13 సంవత్సరాలు. ఆ సమయంలో రోహిత్ మా స్కూల్ టీమ్తో మ్యాచ్ ఆడాడు. అప్పుడే అతడిలో అద్బుతమైన టాలెంట్ ఉందని గుర్తించానుఅది నా తప్పు. లేదంటే అప్పుడు బ్యాటింగ్ గురుంచి నాకు తెలిసిండేంది.ఆ తర్వాత ఒక మ్యాచ్లో ఏడో స్థానంలో బ్యాటింగ్కు వచ్చి 40 పరుగులు చేశాడు. మేము మ్యాచ్ ఓడిపోయాము. హారిస్ షీల్డ్ తర్వాత అండర్–14 ప్రాక్టీస్ ప్రారంభమైనప్పుడు నేను రోహిత్కు నెట్స్లో రెండు లేదా స్థానంలో బ్యాటింగ్ ఇవ్వడం ప్రారంభించాను.అతడికి బ్యాటింగ్లో చాలా మంచి ప్రతిభ ఉందని అన్పించింది. దీంతో అతడికి బౌలింగ్ బదులుగా బ్యాటింగ్పై ఎక్కువగా దృష్టిపెట్టమని చెప్పాను. రోహిత్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిని కొనసాగిస్తూ వచ్చాడు. ఇప్పుడు అతడు పూర్తిస్థాయి బ్యాటర్గా ఉన్నాడని" ఓ యూట్యూబ్ ఛానల్ పాడ్ కాస్ట్లో లాడ్ పేర్కొన్నాడు.

# సపోర్ట్ బౌలర్ నుంచి టీమిండియా పేస్ ఎటాక్ లీడర్‌గా సిరాజ్ - వసీం అక్రమ్ ప్రశంసలు





ఓవల్లో టెస్టులో ఇంగ్లండ్పై అద్బుతమైన ప్రదర్శన కనబరిచిన టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్పై పాక్ లెజెండరీ పేసర్ వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. సిరాజ్ ఇక సపోర్ట్ బౌలర్ కాదని, ప్రధాన పేసర్ అని అక్రమ్ కొనియాడాడు. ఆండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్లో సిరాజ్ అద్భుతం చేశాడు. రెండు ఇన్నింగ్స్లలో తొమ్మిది వికెట్లు పడగొట్టి భారత్కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. తద్వారా ఐదు మ్యాచ్ల సిరీస్ను 2–2తో భారత్ సమం చేసింది. ఓవరాల్గా ఈ సిరీస్లో సిరాజ్(23) లీడింగ్ వికెట్ టేకర్గా నిలిచాడు. అంతేకాకుండా సిరాజ్ సిరీస్ మొత్తంగా 1000 పైగా బంతులను బౌలింగ్ చేసి తన ఫిట్నెస్ ఎంటో చాటిచెప్పాడు. "సిరాజ్కు తపన, పట్టుదల ఎక్కువ. ఓవల్ టెస్టులో సిరాజ్ ప్రదర్శన గురుంచి ఎంత చెప్పుకొన్న తక్కువే అవుతోంది. నిజంగా అతడు అద్భుతం చేశాడు. ఐదు టెస్టుల్లో దాదాపు 186 ఓవర్లు బౌలింగ్ చేసి, ఆఖరి రోజు కూడా అంతే ఉత్సాహంగా ఉండటం నిజంగా గ్రేట్. అతడు శారీరకంగా, మానసికంగా శారీరకంగా చాలా దృడంగా ఉన్నాడు.సిరాజ్ ఇకపై కేవలం సపోర్ట్ బౌలర్ కాదు. బుమ్రా గైర్హజరీలో భారత పేసర్ పేస్ ఎటాక్ను సిరాజ్ లీడ్ చేస్తున్నాడు. హ్యారీ బ్రూక్ క్యాచ్ను సిరాజ్ విడిచిపెట్టినప్పటికి, తన ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని ఏ మాత్రం కోల్పోలేదు. అది ఒక పోరాట యోధుడి లక్షణం.టెస్ట్ క్రికెట్ ఎప్పటికీ తన ఉనికిని కోల్పోదు. నేను పనిలో ఉన్నప్పుడు క్రికెట్ చాలా అరుదుగా చూస్తూ ఉంటాను. కానీ ఆఖరి రోజు ఆటను చూసేందుకు టీవీకి అతుక్కుపోయాను" అని టెలికాం ఆసియా స్పోర్ట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆక్రమ్ పేర్కొన్నాడు.

# భువనేశ్వర్ వేదికగా ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్‌లో స్వర్ణంపై కన్నేసిన భారత స్టార్ అథ్లెట్లు



భువనేశ్వర్: సొంతగడ్డపై తొలిసారిగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ పోటీల్లో భారత అథ్లెట్లు అన్ను రాణి, మురళీ శ్రీశంకర్, అనిమేశ్ కుజుర్ ఫేవరెట్లుగా బరిలోకి దిగుతున్నారు. నేడు ఒక రోజు మాత్రమే జరిగే ఈ తృతీయ శ్రేణి ఈవెంట్లో 15 దేశాలకు చెందిన 150 పైచిలుకు అథ్లెట్లు ఇందులో పోటీపడుతున్నారు. టోర్నీ ప్రైజ్మనీ 25,000 డాలర్లు (రూ.21.89 లక్షలు) కాగా... కళింగ స్టేడియంలో ఆదివారం పోటీలు నిర్వహిస్తారు. లాంగ్జంపర్ మురళీ శ్రీశంకర్ వరుస విజయాలతో జోరుమీదున్నాడు. ఇదే పట్టుదలను ఇక్కడా కొనసాగిస్తే మరో విజయం ఖాయమవుతుంది. అయితే ఇప్పటికే 64 మీటర్ల క్వాలిఫికేషన్ మార్క్తో 11 మంది అథ్లెట్లు అర్హత పొందారు. ఇక మిగతా 25 మంది జావెలిన్ త్రోయర్లు ప్రపంచ ర్యాంకింగ్, ప్రదర్శన ద్వారా అర్హత సాధిస్తారు. ఈ నెల 24న జపాన్లో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్తో ఈ సీజన్లో మెరుగైన వ్యక్తిగత ప్రదర్శన కనబరిచిన 2023 ఆసియా క్రీడల చాంపియన్, జావెలిన్ త్రోయర్ అన్ను రాణి... స్వర్ణంపై కన్నేసింది. ఇటీవలే పోలండ్లో జరిగిన మీట్లో ఆమె 62.59 మీటర్ల దూరంలో ఈటెను విసిరింది. టోక్యో ప్రపంచ చాంపియన్షిప్ లక్ష్యంగా తన ఆటతీరుకు మెరుగులు దిద్దుకుంటున్న అన్ను మరోమారు 60 ప్లస్ మీటర్ల ప్రదర్శనను కనబరచాలని ఆశిస్తోంది. భువనేశ్వర్లోని వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే తన ప్రదర్శన మరింత మెరుగవుతుందని ఆమె భావిస్తోంది. వచ్చే నెల టోక్యోలో జరిగే ఈవెంట్లో ప్రపంచ టాప్ 36 జావెలిన్ త్రోయర్లు అర్హత సాధిస్తారు. అయితే ఇప్పటికే 64 మీటర్ల క్వాలిఫికేషన్ మార్క్తో 11 మంది అథ్లెట్లు అర్హత పొందారు. ఇక మిగతా 25 మంది జావెలిన్ త్రోయర్లు ప్రపంచ ర్యాంకింగ్, ప్రదర్శన ద్వారా అర్హత సాధిస్తారు.

ఈ నెల 24న జపాన్లో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్తో ఆ 25 మంది అథ్లెట్ల బెర్తులు ఖాయమవుతాయి. భారత స్ప్రింటర్ అనిమేశ్ కుజూర్ 200 మీటర్ల పరుగు పందెంలో జాతీయ రికార్డు నెలకొల్పాడు. ప్రపంచ ర్యాంకింగ్స్లో 42వ స్థానంలో ఉన్న కుజూర్ కూడా టోక్యో బెర్తుపై గంపెడాశలతో ఉన్నాడు. 21 ఏళ్ల ఈ స్ప్రింటర్ నేడు జరిగే ఈవెంట్లో 20.16 సెకన్ల టైమింగ్ నమోదు చేస్తే గనక నేరుగా టోక్యో పోటీలకు అర్హత సంపాదిస్తాడు. మహిళా లాంగ్జంపర్లు శైలీ సింగ్, అన్సీ సోజన్లతో పాటు మొహమ్మద్ అఫ్జల్ (800 మీ. పరుగు), సచిన్ యాదవ్ (జావెలిన్ త్రో), శ్రీలంకకు చెందిన సుమేద రణసింఘే (జావెలిన్ త్రో), రుమేశ్ తరంగ (జావెలిన్ త్రో) ఈ పోటీల బరిలో ఉన్నారు.

# సిన్నర్, సబలెంకా ఘన విజయాలతో సిన్సినాటి ఓపెన్ మూడో రౌండ్లోకి

అన్నిక్ సిన్నర్ మరియు అరీనా సబలెంకా శనివారం జరిగిన – సిన్సినాటి ఓపెన్లో మూడవ రౌండ్లోకి దూసుకెళ్లి తమ టైటిల్ డిఫెన్స్ను సజావుగా ప్రారంభించారు. ప్రపంచంలో నంబర్ వన్ స్థానంలో ఉన్న పురుషుల మరియు మహిళల టాప్ సీడ్లు ఇద్దరూ వింబుల్డన్ తర్వాత మొదటిసారి పోటీ పడ్డారు ు ఇక్కడ సిన్నర్ టైటిల్ను ఎత్తివేసింది మరియు మహిళల సెమీ–ఫైనల్స్లో సబలెంకా ఓడిపోయింది. సిన్నర్ మధ్యాహ్నం వేడి వాతావరణంలో కొలంబియన్ డేనియల్ ఎలాహి గలాన్ను 6–1, 6–1 తేడాతో ఓడించగా, సబలెంకా 2023 వింబుల్డన్ ఛాంపియన్ మార్కెటా వొండ్రౌసోవాను 7–5, 6–1 తేడాతో రాత్రి సెషన్ వెలుగులో ఓడించింది. చివరి గేమ్లో సబలెంకాకు 54 నిమిషాలు మరియు సర్వీస్ బ్రేక్ అవసరం అయింది, ఇది అద్భుతమైన విజేతతో ప్రారంభ సెట్ను కైవసం చేసుకుంది.రెండవ సెట్ స్కోరు కంటే చాలా కఠినంగా ఉంది, ఎందుకంటే ఆమె ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని 4–1 ఆధిక్యంలోకి వెళ్లి, చివరి గేమ్లో 0–30 తేడాతో వెనుకబడి ఉండి విజయం సాధించింది.ఇది ఎల్లప్పుడూ ఆమెతో జరిగే కఠినమైన మ్యాచ్," అని సబలెంకా తాను తొమ్మిది సార్లు ఎదుర్కొన్న చెక్ ప్రత్యర్థి గురించి చెప్పింది.ఆమె నన్ను పరిమితికి నెట్టింది. మీరు కొంచెం కూడా దృష్టిని కోల్పోతే అది మీకు సెట్ను కోల్పోవచ్చు. నేను ఆమెపై ప్రతి పాయింట్ కోసం పోరాడవలసి వచ్చింది," అని సబలెంకా జోడించారు, ఆమె తదుపరి బ్రిటన్కు చెందిన ఎమ్మా రాడుకానును, ఓల్గా డానిలోవిచ్పై 6–3, 6–2 విజేతతో ఎదుర్కొంటుంది.ఇంతలో, సిన్నర్ 17 విజేతలు మరియు కేవలం నాలుగు అన్ఫోర్స్డ్ ఎర్రర్లతో కొలంబియాకు చెందిన గాలన్ను అధిగమించింది.సిన్నర్ తన 144వ ర్యాంక్ ప్రత్యర్థిని 15 నిమిషాల్లోనే తొలి ఐదు గేమ్లను గెలుచుకున్నాడు, అతను అర్హత సాధించడానికి చాలా తక్కువ సమయం తీసుకున్నాడు.59 నిమిషాల్లో విజయం సిన్నర్ యొక్క %టూర్% కెరీర్లో అత్యంత వేగవంతమైనది, అతని మునుపటి వేగవంతమైన ఆటగాడిని ఒక నిమిషం తేడాతో ఓడించింది.హార్డ్కోర్ట్లో సిన్నర్ వరుసగా 22వ విజయాన్ని సాధించాడు, చివరిసారిగా సెప్టెంబర్లో జరిగిన బీజింగ్ ఫైనల్లో ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ చేతిలో ఓడిపోయాడు.నాకు ఏమి ఆశించాలో తెలియదు," అని సిన్నర్ టోర్నమెంట్ యాక్షన్లోకి తిరిగి రావడం గురించి చెప్పాడు. "ఇక్కడ ఆడటం అంత సులభం కాదు కాబట్టి నేను సంతోషంగా ఉన్నాను.బంతి ఎగురుతోంది మరియు మీరు టోర్నమెంట్లో చాలా దూరం వెళ్లాలనుకుంటే మీరు చాలా ఖచ్చితంగా సర్వ్ చేయాలి.ఈ రోజు నేను నా స్థానాలను కనుగొంటున్నాను కానీ ఇంకా మెరుగుపడటానికి కొంచెం స్థలం ఉంది. మొదటి మ్యాచ్కు ఇది మెరుగ్గా ఉండేది కాదు.మొదటి సెట్ను ఛేదించిన తర్వాత, గాలన్ ఏడు నిమిషాల ఆటలో ఐదు బ్రేక్ పాయింట్లతో పోరాడి హోల్డ్ను సాధించే ముందు సిన్నర్ రెండవ సెట్ను ప్రారంభించడానికి బ్రేక్ చేశాడు.కానీ అది క్షణికమైన ఉపశమనం మాత్రమే. సిన్నర్ మూడు ఏస్లు తీసి 3–1తో విజయం కోసం మళ్ళీ గర్జించాడు.మిగతా చోట్ల ఎనిమిదో సీడ్ లోరెంజ్ ముసెట్టి మరియు 11వ సీడ్ కాస్పర్ రూడ్ ఫ్రెంచ్ ప్రత్యర్థులకు తలొగ్గారు.బెంజమిన్ బోంజీ ముసెట్టిని 5–7, 6–4, 7–6 (7/4) తేడాతో ఓడించగా, ఆర్తుర్ రిండర్క్నెచ్ రూడ్ను 6–7 (5/7), 6–4, 6–2 తేడాతో ఓడించాడు ు రూడ్ చేసిన 34 అన్ఫోర్స్డ్ ఎర్రర్లను పూర్తిగా ఉపయోగించుకున్నాడు.సిన్సినాటిలో తన అరంగేట్రంలో ఇప్పటివరకు సాధించిన విజయంతో రిండర్క్నెచ్ సంతోషించాడు. నేను మ్యాచ్ అంతటా దూకుడుగా ఉన్నాను" అని అతను చెప్పాడు. కాస్పర్ డిక్టేట్ చేయడాన్ని మీరు ప్రారంభించనివ్వలేరు.ఏడవ



సీడ్ హోల్గర్ రూన్ తన ఓపెనర్ను రష్యన్ రోమన్ సఫియుల్లిన్పై 7–5, 7–6 (7/5) తేడాతో గెలిచాడు మరియు తదుపరి అమెరికన్ అలెక్స్ మిచెల్సెన్తో తలపడతాడు, ఆమె ఫ్రాన్స్కు చెందిన కొరెంటిన్ మౌటెట్ను 3–6, 6–3, 6–4 తేడాతో ఓడించింది.స్వియాటెక్ సులభంగా విజయం సాధించింది ఇతర మహిళల యాక్షన్లో, ప్రస్తుత వింబుల్డన్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్ అనస్తాసియా పొటాపోవాపై 6–1, 6–4 తేడాతో సమర్థవంతమైన ఓపెనింగ్ విజయాన్ని సాధించింది.పోలాండ్కు చెందిన స్వియాటెక్ గత రెండు ఎడిషన్లలో ఫైనల్ నాలుగు స్థానాలకు చేరుకుంది, కానీ సిన్సినాటి రెండు 1000–స్థాయి టోర్నమెంట్లలో ఒకటిగా మిగిలిపోయింది – కెనడాతో పాటు – ఆమె ఎప్పుడూ ఫైనల్ ఆడలేదు.మూడవ సీడ్ కేవలం 74 నిమిషాల్లోనే మూడవ రౌండ్లోకి ప్రవేశించింది, ఆమె ఎదుర్కొన్న ఐదు బ్రేక్ పాయింట్లలో నాలుగు సేవ్ చేసింది.నేను దృఢంగా ఆడాలనుకున్నాను – కానీ తీవ్రంగా కూడా," అని స్వియాటెక్ చెప్పింది. "రెండవ సెట్లో ఇది పైకి క్రిందికి ఉంది. కానీ ముఖ్యమైన క్షణాల్లో నేను విజయాన్ని ముగించడానికి నా స్థాయిని పెంచుకున్నాను.ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత మాడిసన్ కీస్కు జర్మన్ ఎవా లైస్పై 1–6, 6–3, 7–6 (7/1) తేడాతో ముందుకు సాగడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం పట్టింది, నిర్ణయాత్మక సెట్లో 5–6 వద్ద రెండు మ్యాచ్ పాయింట్లను సేవ్ చేసింది.

# ప్రపంచకప్, ఒలింపిక్స్ నా కల -భారత మహిళల ఫుట్‌బాల్ స్టార్ మనీషా



గువాహటి: 'ఫిఫా' ప్రపంచకప్, ఒలింపిక్స్ వంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్లలో జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగడం తన కల అని భారత మహిళల ఫుట్బాల్ జట్టు స్టార్ ప్లేయర్ మనీషా కల్యాణ్ పేర్కొంది.

ఇటీవల చక్కటి ప్రదర్శన కనబరుస్తున్న భారత మహిళల ఫుట్బాల్ జట్టు వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరగనున్న ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధించింది. దీంతో భవిష్యత్తులో ఒలింపిక్స్, ప్రపంచకప్ టోర్నీల్లో పాల్గొనగలమనే నమ్మకం పెరిగిందని మనీషా వెల్లడించింది. శుక్రవారం గువాహటిలో జరిగిన 'అస్మిత' అండర్–13 బాలికల లీగ్ ప్రారంభోత్సవంలో మనీషా పాల్గొంది. ప్రభుత్వ సహకారంతో ఈశాన్య రాష్ట్రాల్లో క్రీడా మౌలిక వసతులు పెరుగుతున్నాయి. దీంతో మరింత మంది వెలుగులోకి వస్తున్నారు' అని మనీషా వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఈశాన్య రాష్ట్రాల ఆటలకు ప్రాధన్యతనిస్తున్న కేంద్ర ఈ సందర్భంగా 23 ఏళ్ల మనీషా మాట్లాడుతూ... 'యంగ్స్టేయర్లు తమ కలలను సాకారం చేసుకునేందుకు 'అస్మిత'ఒక్క చక్కటి వేదిక. వరల్డ్కప్లో పాల్గొనాలనేది నా చిరకాల కల. వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరగనున్న ఆసియా కప్నకు అర్హత సాధించడంతో ఆ దిశగా మరింత నమ్మకం పెరిగింది' అని పేర్కొంది. మారుమూల ప్రాంతాల పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు 'అస్మిత' తోడ్పడుతోందని వెల్లడించింది. అస్మిత గువాహటి లెగ్ పోటీల్లో 8 జట్లు పాల్గొంటుండగా... మనీషా ప్లేయర్లతో కాసేపు సరదాగా ఫుట్బాల్ ఆడింది. యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్బాల్ అసోసియేషన్స్ (యూఈఎఫ్ఏ) చాంపియన్స్ లీగ్లో పాల్గొన్న ఏకైక భారత మహిళా ప్లేయర్గా రికార్డుల్లోకెక్కిన మనీషా... 'అస్మిత'వంటి వేదికతో యువ ఆటగాళ్లకు నాణ్యమైన మ్యాచ్లు ఆడే అవకాశం దక్కుతుందని చెప్పింది. 'అస్మిత' లీగ్ ద్వారా వెలుగులోకి వచ్చిన రేఖ కటాకీ, డొసోమి రోటియాను మనీషా ప్రత్యేకంగా అభినందించింది. 'ఈశాన్య రాష్ట్రాల ప్రజల రక్తంలోనే ఫుట్బాల్ ఉంది. స్టార్ ప్లేయర్ బాలాదేవి ఆట చూస్తూ పెరిగాను. ప్రస్తుత భారత మహిళల ఫుట్బాల్ జట్టులో 11 మంది ఈశాన్య రాష్ట్రాల ప్లేయర్లు ఉన్నారు. ఇక్కడి ప్లేయర్లలో ఎంత నైపుణ్యం ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. మరో ఐదేళ్లలో ఈ చిన్నారుల్లో నుంచి కూడా కొందరు రాష్ట్ర,

జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించవచ్చు. కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పక ఉంటుంది.వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరగనున్న ఆసియా కప్నకు అర్హత సాధించడంతో ఆ దిశగా మరింత నమ్మకం పెరిగింది' అని పేర్కొంది. మారుమూల ప్రాంతాల పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు 'అస్మిత' తోడ్పడుతోందని వెల్లడించింది. అస్మిత గువాహటి లెగ్ పోటీల్లో 8 జట్లు పాల్గొంటుండగా... మనీషా ప్లేయర్లతో కాసేపు సరదాగా ఫుట్బాల్ ఆడింది. యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్బాల్ అసోసియేషన్స్ ఫిట్నెస్, నైపుణ్యం పెంపొందించుకుంటే ఏదైనా సాధ్యమే. ప్రభుత్వ సహకారంతో ఈశాన్య రాష్ట్రాల్లో క్రీడా మౌలిక వసతులు పెరుగుతున్నాయి. దీంతో మరింత మంది వెలుగులోకి వస్తున్నారు' అని మనీషా వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఈశాన్య రాష్ట్రాల ఆటలకు ప్రాధన్యతనిస్తున్న కేంద్ర ప్రభుత్వం... తాజా 'ఖేలో ఇండియా' క్రీడల్లో వాటిని చేర్చింది. ఈ పరిణామాన్ని మనీషా ఆహ్వానించింది. దీనివల్ల కేవలం ఫుట్బాల్కు కాకుండా... మిగిలిన ఆటలకు కూడా ఆదరణ పెరుగుతందని వెల్లడించింది.

# చెన్నై చెస్‌లో అర్జున్ ఘనవిజయం, రెండో స్థానంలో కొనసాగింపు



చెన్నై: తెలంగాణ గ్రాండ్మాస్టర్ ఇరిగేశి అర్జున్ నిలకడైన ప్రదర్శనతో మూడో రౌండ్ గేమ్లో విజయం సాధించాడు. దీంతో చెన్నై గ్రాండ్మాస్టర్స్ అంతర్జాతీయ చెస్ టోర్నీ 'మాస్టర్స్' కేటగిరీలో భారత ఆటగాడు రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. శనివారం జరిగిన గేమ్లో అర్జున్... అమెరికా గ్రాండ్మాస్టర్ రే రాబ్సన్ను కంగుతినిపించాడు. ఆరంభం నుంచే దీటైన పైఎత్తులు వేస్తూ వచ్చిన అర్జున్ గెలిచేదాకా పట్టుదల కనబరిచాడు. అమెరికా గ్రాండ్మాస్టర్కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పావులు కదిపాడు. ఇదే జోరుతో అర్జున్ 46 ఎత్తుల్లో ప్రత్యర్థిపై విజయం సాధించాడు. తొలిరౌండ్లో గెలిచిన తెలంగాణ ఆటగాడు రెండో రౌండ్ గేమ్ను డ్రా చేసుకున్నాడు. ప్రస్తుతం మూడు రౌండ్లు ముగిసేసరికి 2.5 పాయింట్లతో ఒక్కడే రెండో స్థానంలో ఉన్నాడు. ఆడిన మూడు రౌండ్లూ గెలిచిన జర్మనీ గ్రాండ్మాస్టర్ విన్సెంట్ కీమెర్ (3) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మూడో రౌండ్లో కీమర్... కార్తికేయన్ మురళీపై గెలుపొందాడు. మిగతా భారత ఆటగాళ్లలో గ్రాండ్మాస్టర్ విదిత్ గుజరాతి కీలకమైన విజయాన్ని సాధించాడు. సహచరుడు నిహాల్ శరిన్ (0.5)పై విదిత్ (1.5) గెలుపొందాడు. అతనికిది మొదటి విజయం కాగా... భారత యువ ఆటగాడు వి.ప్రణవ్ మూడో రౌండ్లో తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. టోర్నీ టాప్ సీడ్, గ్రాండ్మాస్టర్ అనీశ్ గిరి (నెదర్లాండ్స్)ను ఆద్యంతం నిలువరించాడు. దీంతో డచ్ ఆటగాడు డ్రా చేసుకోక తప్పలేదు. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతోన్న ఈ టోర్నీలో ఇంకా ఆరు రౌండ్లు మిగిలున్నాయి. ఇక్కడే జరుగుతున్న చెన్నై గ్రాండ్మాస్టర్స్ 'చాలెంజర్స్' టోర్నీలో హైదరాబాద్ గ్రాండ్మాస్టర్ ద్రోణవల్లి హారిక వరుస పరాజయాలకు బ్రేక్ వేసింది. ఆధిబన్ భాస్కరన్తో జరిగిన మూడో రౌండ్ గేమ్ను హారిక డ్రా చేసుకుంది. ఆర్. వైశాలికి లియోన్ ల్యూక్ (భారత్) చేతిలో చుక్కెదురైంది. అభిమన్యు పురాణిక్... హర్షవర్ధన్పై, ప్రాణేశ్... ఇనియన్పై గెలుపొందారు. ఆర్యన్ చోప్రా, దీప్తాయన్ ఘోష్ల మధ్య జరిగిన గేమ్ డ్రాగా ముగిసింది.

# జాతీయ సబ్ జూనియర్ హాకీ టైటిల్ పంజాబ్ సొంతం




చెన్నై: జాతీయ సబ్ జూనియర్ పురుషుల హాకీ చాంపియన్షిప్లో పంజాబ్ జట్టు చాంపియన్గా అవతరించింది. ఫైనల్లో పంజాబ్ 4–3 గోల్స్ తేడాతో జార?ండ్ జట్టును ఓడించింది. తొలి క్వార్టర్లో రెండు జట్లు ఖాతా తెరవలేకపోయాయి. రెండో క్వార్టర్లో జార?ండ్ దూకుడు పెంచి మూడు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేసి 2–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. 21వ నిమిషంలో ఆశిష్ గోల్తో ఖాతా తెరిచిన జార?ండ్... 24వ నిమిషంలో అనీశ్ డుంగ్డుంగ్ గోల్తో 2–0తో ముందంజ వేసింది. అయితే పంజాబ్ కూడా తగ్గేదేలే అన్నట్లు ఆడింది. నిమిషం తేడాలో రెండు గోల్స్ చేసి స్కోరును 2–2తో సమం చేసింది. 29వ నిమిషంలో అక్షిత్ సలారియా గోల్తో బోణీ కొట్టిన పంజాబ్, 30వ నిమిషంలో వరీందర్ సింగ్ గోల్తో స్కోరును సమం చేసింది. 42వ నిమిషంలో సుఖ గురియా గోల్తో జార?ండ్ 3–2తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడు నిమిషాల తర్వాత మన్దీప్ సింగ్ (45వ నిమిషంలో) గోల్తో పంజాబ్ స్కోరును 3–3తో సమం చేసింది. మ్యాచ్ మరో ఏడు నిమిషాల్లో ముగుస్తుందనగా మన్దీప్ సింగ్ (53వ నిమిషంలో) గోల్ చేసి పంజాబ్కు 4–3తో ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత పంజాబ్ ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని టైటిల్ను దక్కించుకుంది. అంతకుముందు జరిగిన కాంస్య పతక పోరులో ఉత్తరప్రదేశ్ 5%–%3 గోల్స్ తేడాతో మధ్యప్రదేశ్ను ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

# ప్రపంచ క్రీడల్లో ఆర్చర్ రిషభ్ యాదవ్‌కు కాంస్యం



చెంగ్డూ (చైనా): భారత యువ ఆర్చర్ రిషభ్ యాదవ్ కాంస్య పతకంతో మెరిశాడు. ప్రపంచ క్రీడల్లో శనివారం జరిగిన పోటీల్లో మిగతా ఆర్చర్లకు నిరాశ ఎదురైంది. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్లో జరిగిన కాంస్య పతక పోరులో 22 ఏళ్ల రిషభ్ 149–147 స్కోరుతో భారత సీనియర్ సహచరుడు అభిషేక్ వర్మపై గెలుపొందాడు. తొలి సెట్లో కచ్చితమైన గురితో పదికి పది పాయింట్లు సాధించడంతో రిషభ్ 30–29తో ఆధిక్యంలోకి వెళ్లాడు. రెండు, మూడు సెట్లలో ఇద్దరు 29–29, 30–30 స్కోర్లు చేశారు. మళ్లీ నాలుగో సెట్లో రిషభ్ గురి అదరడంతో 30–29 స్కోరు సాధించాడు. దీంతో మొత్తం 119–117తో రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నాడు. ఆఖరి సెట్లో ఇద్దరు 30–30 స్కోరు సాధించడంతో రిషభ్కు పతకం ఖాయమైంది. సెమీఫైనల్లో అతను 145–147తో రెండు పాయింట్ల తేడాతో అమెరికన్ ఆర్చర్ కుర్టిస్ లి బ్రాడ్నాక్స్ చేతిలో ఓడిపోగా, అభిషేక్ వర్మ 145–148తో టాప్ సీడ్ మైక్ ష్లోసెర్ (నెదర్లాండ్స్) చేతిలో పరాజయం చవిచూశాడు. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ పోటీల్లో భారత్ పోరాటం క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. 12వ సీడ్ పర్నీత్ కౌర్ 140–145తో కొలంబియాకు చెందిన నాలుగో సీడ్ అలెజాండ్రా వుస్క్వియానో చేతిలో, మూడో సీడ్ మధుర ధమన్గాంకర్ 145–149తో ఆరో సీడ్ లీసెల్ జాట్మా (ఈస్తోనియా) చేతిలో ఓడిపోయారు. మిక్స్ టీమ్ ఈవెంట్లో టాప్ సీడ్గా బరిలోకి దిగిన అభిషేక్ వర్మ%–%మధుర జోడీ నిరాశపరిచింది. అనూహ్యంగా తొలిరౌండ్లోనే భారత ద్వయం 151–154తో దక్షిణ కొరియాకు చెందిన మూన్ యియున్–లీ వున్హో చేతిలో కంగుతింది. మిక్స్ రికర్వ్లో భారత జోడీలు బరిలోకి దిగలేదు.

## జూనియర్ మహిళల హాకీ సెమీస్‌లో హరియాణా, ఛత్తీస్‌ఘఢ్, జార్ఖండ్, యూపీ



జూనియర్ మహిళల జాతీయ హాకీ చాంపియన్షి ప్లో హరియాణా, ఛత్తీస్గఢ్, జార?ండ్, ఉత్తర ప్రదేశ్ జట్లు సెమీఫైనల్స్కు అర్హత సాధించాయి. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో హరియాణా 4–1తో ఒడిశాపై ఘనవిజయం సాధించింది. హరియాణా జట్టులో కాజల్ (2వ ని.), సుప్రియా (27వ ని.), శశి ఖాస (36వ ని.), సాది (60వ ని.) తలా ఒక గోల్ చేశారు. ఒడిశా తరఫున నమోదైన ఏకైక గోల్ను అమిషా ఎక్కా 47వ నిమిషంలో సాధించింది. ఛత్తీస్గఢ్ 2–1తో పెనాల్టీ షూటౌట్లో మధ్య ప్రదేశ్పై గెలిచింది. నిర్ణీత సమయంలో ఛత్తీస్గఢ్ నుంచి యశోద (2వ ని.), మధ్యప్రదేశ్ తరఫున హుడా ఖాన్ (15వ ని.) గోల్ చేయడంతో 1–1తో డ్రా అయింది. మరో క్వార్టర్స్లో జార?ండ్ 3–1తో పంజాబ్ను ఓడించింది. పంజాబ్ జట్టులో పవన్ప్రీత్ కౌర్ (6వ ని.) గోల్ చేయగా, జార?ండ్ జట్టులో స్వీటి డంగ్డంగ్ (7వ ని), శాంతి కుమారి (22వ ని.), రోషిణి ఐంద్ (46వ ని.) తలా ఒక గోల్ చేశారు. ఆఖరి క్వార్టర్ ఫైనల్లో ఉత్తర ప్రదేశ్ 2%–%1తో మహారాష్ట్రపై నెగ్గింది. యూపీ తరఫున సల్లు పుఖ్రంబమ్ (36వ ని.), రష్మీ పటేల్ (55వ ని.) చెరో గోల్ చేయగా, మహారాష్ట్ర జట్టులో దీక్షా షిండే (45వ ని.) ఒక గోల్ సాధించింది.

సూర్య
విజయవాడ
సోమవారం
11 ఆగస్ట్ 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# టాప్ హీరోల నెక్స్ట్ సినిమాలన్నీ ఈ సంస్థలోనే..

దక్షిణ భారత సినిమా రంగంలో కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్న సంస్థల్లో కెవీఎన్ ప్రొడక్షన్స్ ముందువరు సలో ఉంది. బెంగళూరులోని శాండల్‌వుడ్ నుంచి పుట్టిన ఈ బ్యానర్ ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్‌ను లక్ష్యంగా పెట్టుకొని, అన్ని ప్రధాన భాషల్లో భారీ ప్రాజెక్ట్స్‌పై దృష్టి పెట్టింది. ప్రారంభంలో చిన్న సినిమాలతో ఎంట్రీ ఇచ్చిన సంస్థ%ా% ఇప్పుడు నిర్మాణ ఖర్చుల పరంగా, కంటెంట్ వైపు భారీగా పెట్టుబడి పెడుతోంది. నెంబర్ వన్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థగా ఎదగాలన్న లక్ష్యంతో భారీ స్టార్ క్యాస్టింగ్ మీద ఫోకస్ పెడుతోంది. బెల్లంకొండ అనుపమ మెలోడీ ట్రాక్ కన్నడ, తమిళ్‌లో కెవీఎన్ బిగ్ ప్లాన్ సొంతంగా శాండల్‌వుడ్ నుంచి స్టార్ట్ చేసిన కెవీఎన్ ప్రొడక్షన్స్, మొదటిగా కన్నడ ఇండస్ట్రీలోనే రూట్ పక్కాగా సెట్ చేసుకుంది. అక్కడ స్టార్ హీరో యష్‌తో కలిసి పని చేయడమే కాకుండా, లేటెస్ట్ గా అతని నెక్స్ట్ చిత్రం 'టాక్సిక్'కు సంయుక్తంగా నిర్మాణ బాధ్యతలు తీసుకుంది. మరొక వైపు కోలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన కెవీఎన్, తమిళ స్టార్ హీరోలు సూర్య, విజయ్‌లను తమ ప్రాజెక్టుల కోసం లైన్‌లో పెట్టిన సంగతి ట్రేడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమిళ్ ఇండస్ట్రీలో నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లాలంటే, ఈ ఇద్దరు హీరోల్ని లాక్ చేయడమే స్మార్ట్ మూవ్ అని అర్థమవుతుంది. తెలుగు మార్కెట్‌పై కెవీఎన్ ఫోకస్ తెలుగు ఇండస్ట్రీ ఇప్పుడు పాన్ ఇండియా విజన్‌కి మారింది. అదే సమయంలో కెవీఎన్ ప్రొడక్షన్స్ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టడం గమనార్హం. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, యంగ్ టైగర్ ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ వంటి తెలుగు టాప్ హీరోలతో ప్రాజెక్టులు అనౌన్స్ చేయడం కోసం రెడీ అవుతోంది. ఒక్కో భాషలో ఒక్కో స్టార్‌తో డీల్ ఫిక్స్ చేయడం ద్వారా తమ బ్యానర్‌ను దేశవ్యాప్తంగా నిలబెట్టాలని యత్నిస్తోంది. తమిళ్‌లో ఆజిత్ కుమార్‌తో కూడా చర్చలు జరుపుతుండటం సంస్థ భవిష్యత్తులో మరిన్ని పెద్ద ప్రాజెక్టుల రూట్ ఖరారు చేస్తున్నట్లు కనిపిస్తోంది. స్టార్ పవర్ స్ట్రాటజీ కెవీఎన్ ప్రొడక్షన్స్ తీసుకుంటున్న ఈ దూకుడు ప్రస్తుత ట్రెండ్‌లో తప్పని మార్గంగా మారింది. ఒక్క భాషకే పరిమితం కాకుండా, మల్టీపుల్ లాంగ్వేజెస్‌లో పెద్ద హీరోలతో సినిమాలు చేయడం ద్వారా నిర్మాణ సంస్థలు తమ బిజినెస్ స్కేల్ పెంచుకుంటున్నాయి. కెవీఎన్ ప్రొడక్షన్స్ కూడా అదే మోడల్ ఫాలో అవుతోంది. ఇది మొదట హొంబాలే మైత్రీ మూవీ మేకర్స్ లాంటి సంస్థలు ఫాలో చేసిన వ్యూహమే అయినా, కెవీఎన్ ఇప్పుడు మరింత అగ్రెస్సివ్‌గా అడుగులు వేస్తోంది. లాంగ్ టెర్మ్ వ్యూహంగా చూసుకుంటే, ప్రతి భాషలో స్టార్లను లాక్ చేసుకోవడం స్మార్ట్ మూవ్‌గా చెప్పొచ్చు. టాప్ డైరెక్టర్లతో డీల్ ఇక డైరెక్టర్ల విషయంలోనూ కెవీఎన్ పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. కన్నడ, తమిళ, తెలుగు పరిశ్రమల టాప్ డైరెక్టర్లను అడ్వాన్స్ లైన్‌లో పెట్టినట్టు, అనేక మీడియా రిపోర్ట్స్‌లో వెల్లడైంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి బాబీ కొల్లి, చందూ మొండేటి లాంటి యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్లను ఇప్పటికే తమ క్యాంప్‌లో అడ్వాన్స్ తీసుకుని ప్రాజెక్టులు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వీరి ద్వారానే మెగాస్టార్ చిరంజీవి, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో పెద్ద సినిమాలు పట్టాలెక్కించేందుకు స్కెచ్ వేస్తున్నారని ట్రేడ్ టాక్. ఇదే మాదిరి తమిళ, కన్నడ ఇండస్ట్రీల్లో కూడా అక్కడి టాప్ డైరెక్టర్లను రిజర్వ్ చేసుకుంటూ తాము పెట్టుబడులకు తగ్గట్టుగా హై క్వాలిటీ కంటెంట్‌ను డెలివర్ చేయాలని కెవీఎన్ ప్రొడక్షన్స్ ముందుగా ప్లాన్ చేస్తోంది.

# మైత్రి సినీ ప్రస్థానం

**టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ గా పేరు తెచ్చుకున్న సంస్థ మైత్రి మూవీ మేకర్స్. యూఎస్ లో డిస్ట్రిబ్యూషన్ చేసి ఆ ఇంట్రెస్ట్ తోనే సినిమా ప్రొడక్షన్ లోకి దిగారు మైత్రి వారు. సూపర్ స్టార్ మహేష్ శ్రీమంతుడు సినిమాతో తొలి ప్రయత్నం చేసి సూపర్ సక్సెస్ అందుకున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కిన శ్రీమం తుడు సినిమా విలేజ్ ఎడాప్షన్ కాన్సెప్ట్ తో వచ్చింది. నేటితో ఆ సినిమా రిలీజై 10 ఏళ్లు అవుతుంది. అంటే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థ తొలి సినిమా రిలీజై 10 ఏళ్లు అయ్యింది. కథకు తగిన బడ్జెట్ కేటాయిస్తూ..**

శ్రీమంతుడు నుంచి రీసెంట్‌గా రిలీజైన 8 వసంతాలు వరకు ప్రతి సినిమాకు కథకు తగిన బడ్జెట్ కేటాయిస్తూ దర్శకులకు ఫ్రీడం ఇచ్చి మంచి అవుట్ పుట్ రాబట్టుకుంటున్నారు మైత్రి నిర్మాతలు. మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు వై. రవిశంకర్, నవీన్ ఎర్నేని. ఈ ఇద్దరే ప్రొడక్షన్ బాధ్యతలను చూస్తుంటారు. పదేళ్ల సినీ జర్నీలో ఎన్నో సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు మైత్రి నిర్మాతలు. అంతేకాదు క్రేజీ కాంబినేషన్స్, భారీ బడ్జెట్ సినిమాలను కూడా చేస్తున్నారు మైత్రి వాళ్లు. ఈమధ్యనే డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగు పెట్టారు మైత్రి మూవీ మేకర్స్. కొన్ని ఆసక్తికరమైన ఇతర భాల సినిమాలను తెలుగు ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు మైత్రి మూవీ మేకర్స్. స్టార్ సినిమాలే కాదు కంటెంట్ ఉన్న సినిమాలను.. పదేళ్ల ప్రయాణంలో స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్స్ మాత్రమే కాదులో బడ్జెట్, మీడియం బడ్జెట్ సినిమాలు కూడా చేస్తూ ప్రొడక్షన్ స్పెషాలిటీ చాటుతూ వచ్చారు మైత్రి వారు. ప్రస్తుతం వారి ప్రొడక్షన్ నుంచి చాలా సినిమాలు రాబోతున్నాయి. కేవలం స్టార్ సినిమాలే కాదు కంటెంట్ ఉన్న సినిమాలను కూడా వారు నిర్మిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ సినిమాలంటే చాలు ఆడియన్స్‌లో క్యూరియాసిటీ ఏర్పడేలా చేశారు. రాబోతున్న సినిమాల్లో కొన్ని చాలా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్స్ ఉన్నాయి. వాటిలో ఉస్తాద్ భగత్ సింగ్, పెద్ది, రాం చరణ్ సుకుమార్ మూవీ ఉన్నాయి. వీటితో పాటు కొన్ని కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా ఈ ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. తెలుగు సినిమాలే కాదు తమిళ్, మలయాళం, హిందీ సినిమాలను కూడా నిర్మిస్తున్నారు మైత్రి మూవీ మేకర్స్. 10 ఏళ్ల ప్రయాణంలో సక్సెస్‌లు ఫెయిల్యూర్స్ రుచి చూసిన మైత్రి మూవీ మేకర్స్ తమ నిర్మాణ సంస్థను ఇలానే సక్సెస్ ఫుల్‌గా కొనసాగించాలని ఆశిద్దాం.

**మైత్రీ వేగం...** టాలీవుడ్ లోని అగ్ర నిర్మాణ సంస్థల్లో మైత్రీ మూవీ మేకర్స్ ఒకటి. శ్రీమంతుడు సినిమాతో మొదలైన ఈ బ్యానర్ జర్నీ ఆ తర్వాత వరుస పెట్టి విజయాలను అందుకుంది. గొప్ప గొప్ప సినిమాలను తీస్తూ తమ బ్యానర్ స్థాయిని పెంచుకుంటూ వెళ్తోంది మైత్రీ మూవీ మేకర్స్. ఈ బ్యానర్ లో ఫ్లాపు సినిమాలు వచ్చినా బ్యానర్ కు ఉన్న సక్సెస్ రేటు మాత్రం చాలా ఎక్కువ. మైత్రీ బ్యానర్ లో ప్రభాస్ తో ఫౌజీ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ చేతిలో పలు సినిమాలున్నాయి. ఇంకా చెప్పాలంటే టాలీవుడ్ లోని స్టార్ హీరోలతో పలు సినిమాలను మైత్రీ నిర్మాతలు లైన్ లో పెట్టారు. అందులో ఒకటి ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ. ఈ కథ 1940 బ్యాక్ డ్రాప్ లో ఉండనుంది. సీతారామం సినిమా తర్వాత హను క్రేజ్ విపరీతంగా పెరిగిపోవడంతో పాటూ ఆ సినిమాలో ప్రభాస్ హీరోగా నటిస్తుండటంతో ఫౌజీపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఫౌజీ 50% షూటింగ్ పూర్తి ఈ నేపథ్యంలో ఎప్పుడెప్పుడు ఫౌజి వస్తుందా అని అందరూ ఎంతో వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఫౌజీ షూటింగ్ దాదాపు 50% పూర్తైందని, ప్రభాస్ కు సంబంధించిన మరో 30 రోజుల షూటింగ్ మాత్రమే పెండింగ్ ఉందని, అది అయిపోతే ఆ తర్వాత ప్రభాస్ లేకుండా మిగిలిన వారితో ఇంకొంత భాగం షూటింగ్ ఉంటుందని తెలుస్తోంది. అంటే ఎంతలేదన్నా ఈ ఇయర్ ఎండింగ్ కు ఫౌజీ సినిమా ఓ కొలిక్కి వచ్చేస్తుందని అర్థమవుతుంది. స్టార్ హీరోలతో జోరు పెండింగ్ ఉన్న ఆ 30 రోజుల షూటింగ్ లోనే ప్రభాస్ పై ఓ భారీ యాక్షన్ సీన్ కూడా ఉందని, ఆ యాక్షన్ సీక్వెన్స్ సినిమా మొత్తానికే హైలైట్ కానుందని తెలుస్తోంది. ఓ వైపు ఫౌజీ షూటింగ్ ను సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా ముందుకు తీసుకెళ్తున్న మైత్రీ మూవీ మేకర్స్ మరోవైపు ఎన్టీఆర్- నీల్ సినిమాను, ఇంకో వైపు పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ ను కూడా అదే వేగంతో పూర్తి చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే వచ్చే ఏడాది ఈ మూడు సినిమాలతో మైత్రీ రికార్డుల మోత మామూలుగా ఉండేలా లేదు.

# సినిమాలు చూడని ఆడియన్స్



**సినిమా థియేటర్లకు ఒకప్పటి వైభవం ఎప్పుడు.. ప్రస్తుతం ఇండస్ట్రీ వాళ్లను షేక్ చేస్తున్న మ్యాటర్ ఇదే. జనాలు అసలు ఎందుకు థియేటర్లకు రావట్లేదు. కేవలం కొన్ని సినిమాలకే అది కూడా బీభత్సమైన ప్రమోషన్స్ చేస్తేనే తప్ప కదలని పరిస్థితి. అలా చేసినా కూడా కొన్ని సినిమాలను ఆడియన్స్ పట్టించుకోవట్లేదు. ఒకప్పుడు స్టార్ సినిమాలకు రిలీజ్ ముందు హంగామా ఒక రేంజ్ లో ఉండేది. అదేదో పండగ అన్నట్టుగా చేస్తారు. కంటెంట్ ఉన్న సినిమాలను మౌత్ టాక్ స్ప్రెడ్ చేసి సూపర్ హిట్ చేస్తారు. ఇప్పుడు అంత టైం కూడా లేకుండా థియేటర్ల నుంచి ఎత్తేస్తున్నారు.**

బెల్లంకొండ అనుపమ మెలోడీ ట్రాక్ ఆడియన్స్ అసలు థియేటర్స్ లో సినిమా చూడకపోవడానికి రీజన్స్ ఏంటి. కోవిడ్ టైం లో కొంతకాలం థియేటర్లు ఆపేశారు. ఆ టైంలో కొంత ఓటీటీ లోనే తమకు కావాల్సిన ఎంటర్టైన్మెంట్ పొందారు. మరి ఇప్పుడు కూడా అది చాలని అనుకుంటున్నారా.. అసలు ఏ కారణాల వల్ల ఆడియన్ థియేటర్ లో సినిమాలు చూడటానికి ఇంట్రెస్ట్ చూపించట్లేదు అన్న దానికి కొన్ని కేటగిరీస్ గా చూస్తే తెలుస్తుంది. మొదటిది వీక్ కంటెంట్.. థియేటర్ లో ఆడియన్స్ ని రప్పించకపోవడంలో మొదటిది వీక్ కంటెంట్.. ప్రమోషన్స్ లో ఊదరగొట్టి తీరా సర్లే ఇదేదో ఇంట్రెస్టింగ్ గా ఉందని సినిమా థియేటర్ కి వెళ్లి ఖర్చు పెట్టి మరీ చూస్తే.. టీజర్, ట్రైలర్ లో చూపించిన మ్యాటర్ తప్ప సినిమా వీక్ కంటెంట్ తో నిరాశ పరుస్తున్నారు. ఇలాంటి సినిమాల వల్ల ఆ ఇంపాక్ట్ మరో సినిమా చూడాలన్న ఇంట్రెస్ట్ రావట్లేదు. మ్యూజిక్ సిట్టింగ్ క్రేజీగా జరిగిందిలా! టికెట్ రేట్లు ఒక సమస్యే.. ఆడియన్స్ సినిమా చూడకపోవడానికి మెయిన్ రీజన్ లలో టికెట్ ప్రైజ్ కూడా ఒకటి. స్టార్ సినిమాలకు ఇంకా పాన్ ఇండియా సినిమాలకు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచేస్తున్నారు మేకర్స్. అసలు. సినిమాకు ఎంత కుదిరితే అంత తక్కువ రోజుల్లో కలెక్ట్ చేసేలా ఈ టికెట్ రేటు పెంచడం వల్ల సాధారణ ప్రేక్షకుడి జేబుకి బరువు అవుతుంది. ఫ్యామిలీ మొత్తం సినిమాకు వెళ్లాలని ప్లాన్ చేయాలంటే చాలా మొత్తం ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అందుకే సినిమా చూడటం మానేస్తున్నాడు.

# అప్పుడు మిస్సైన ఇప్పుడు మిస్ కాలేదు

కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శ్రీలీల ఆ తర్వాత తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా కొనసాగుతుంది. శ్రీలీల నుంచి రీసెంట్‌గా రిలీజైన కొన్ని సినిమాలు ఆమెకు అనుకున్న సక్సెస్ ను ఇవ్వకపోయినా అమ్మడికి ఆఫర్లు మాత్రం తగ్గడం లేదు. కేవలం తెలుగులోనే కాకుండా పలు భాషల్లో తన సత్తా చాటుతోంది శ్రీలీల. శ్రీలీల ఖాతాలో మరో క్రేజీ ఆఫర్ ప్రస్తుతం తెలుగులో పవర్ స్టార్ సరసన ఉస్తాద్ భగత్‌సింగ్ తో పాటూ మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన విషయం తెలిసిందే. దాంతో పాటూ తమిళంలో సుధా కొంగర దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న పరాశక్తిలో కూడా నటిస్తోంది. అయితే ఇప్పుడు శ్రీలీల



తమిళంలో మరో క్రేజీ ఆఫర్‌ను పట్టేసింది. అజిత్ సినిమాలో ఛాన్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తర్వాత అజిత్ కుమార్, అధిక్ రవిచంద్రన్ కలిసి మరో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎ.కె.64 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో ఉంది. ఈ అక్టోబర్ నుంచి సినిమా షూటింగ్ ను మొదలుపెట్టి 2026 సమ్మర్‌లో సినిమాను రిలీజ్ చేయాలని చూస్తుండగా ఈ క్రేజీ ప్రాజెక్టులో శ్రీలీల స్థానం సంపాదించుకుంది. గుడ్ బ్యాడ్ అగ్లీ కాంబోలో సినిమా అయితే శ్రీలీల ఈ సినిమాలో అజిత్ కు హీరోయిన్‌గా నటించడం లేదట. అజిత్ సరసన హీరోయిన్‌గా ఎవరు నటిస్తారనేది మేకర్స్ ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. కానీ ఆ ఛాన్స్ కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టికి దక్కే అవకాశాలున్నాయని, ఈ విషయమై మేకర్స్ ఆమెతో డిస్కషన్స్ చేస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి శ్రీలీల అజిత్‌తో కలిసి గుడ్ బ్యాడ్ అగ్లీలోనే నటించాల్సింది. అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. కానీ ఆఖరికి ఆ క్యారెక్టర్ ప్రియా ప్రకాష్ వారియర్ కు వెళ్లింది. ఈ సినిమాను కూడా గుడ్ బ్యాడ్ అగ్లీని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సింది కానీ ఇప్పుడు AK64ను రోమియో పిక్చర్స్ బ్యానర్‌లో రాహుల్ నిర్మాతగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. చూస్తుంటే ఎ.కె.64 క్యాస్ట్ అండ్ క్రూ తోనే మరిన్ని అంచనాలు క్రియేట్ చేసేలా అనిపిస్తుంది.



# ఫౌజీ డేట్ ఫిక్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల విషయంలో ఎంతో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అలాగే కొత్తదనాన్ని ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతానికి రెండు భారీ సినిమాల షూటింగ్ లో బిజీగా ఉన్న డార్లింగ్, వరుసగా అభిమానులను సంబరాల్లో ముంచెత్తేలా చేస్తున్నాడు. ఇప్పటికే మారుతితో తెరకెక్కిస్తున్న "రాజా సాబ్" షూటింగ్ దాదాపు పూర్తి కాగా, డిసెంబర్ 5న విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, సంక్రాంతి 2026 కూడా విడుదల డేట్‌గా పరిశీలిస్తున్నారు. ఈ సినిమా లోని పాటలు మినహా మిగిలిన భాగం పూర్తయింది. ఇదిలా ఉంటే, ప్రభాస్ మరో ప్రాజెక్ట్ "ఫౌజీ" షూటింగ్ ను కూడా సమాంతరంగా చేస్తున్నాడు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఒక పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. యాక్షన్, భావోద్వేగాలతో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఫౌజీ షూటింగ్ సగం పూర్తయింది. రెండు నెలల్లో మిగిలిన భాగాన్ని కూడా పూర్తి చేయడానికి ప్రభాస్ పూర్తిగా డేట్స్ కేటాయించనున్నాడు..ఇపుడు ఫౌజీ చిత్రం రిలీజ్ డేట్ పై గట్టిగా చర్చ నడుస్తోంది. మేకర్స్ ప్రస్తుతం ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న విడుదల చేసే ప్లాన్ లో ఉన్నారని సమాచారం. గుడ్ ఫ్రైడే వీకెండ్ కావడంతో, ఆ సమయంలో పాన్ ఇండియా లెవెల్ లో మంచి వసూళ్లు రాబట్టేందుకు వీలుగా ఉంటుంది. త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ లో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రభాస్ ఫౌజీ షూటింగ్ ను స్పీడ్ గా పూర్తిచేయాలని ఉద్దేశంతో మరిన్ని బల్క్ డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. స్పిరిట్ సినిమాకు ముందు ఫౌజీ ను కంప్లీట్ చేయాలని ప్రభాస్ నిర్ణయించుకున్నారు. రొమాంటిక్ నెంబర్ భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో వినూత్నమైన సెట్లు, గ్రాండ్ యాక్షన్ సీన్స్ తో ప్రేక్షకులకు మరో విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నారు. అలాగే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కు ఎక్కువ సమయం కేటాయించాల్సిన అవసరం ఉన్నందున, దర్శకుడు షూట్ ను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ హను కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక విడుదల తేదీ అధికారికంగా రాగానే ఫౌజీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.



# కూలీ VS వార్ 2

## వరల్డ్ ఫస్ట్ ప్రీమియర్ షోలు

తెలుగు సినిమాల స్థాయి ప్రతీ ఏడాది మరో లెవెల్‌కు పెరుగుతోంది. ఇండియన్ టాప్ సినిమా లెవెల్లో, టాలీవుడ్ సినిమాల కోసం అమెరికాలో ప్రత్యేక ప్రీమియర్ షోలను ప్లాన్ చేయడం చాలా కాలంగా వస్తున్న ఆనవాయితీ. ముఖ్యంగా ఇం డిపెండెన్స్ డే వీకెండ్‌లో ఈసారి ప్రేక్షకులకు వరుసగా రెండు భారీ సినిమాలు ట్రీట్ ఇవ్వబో తున్నాయి. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలయికలో వచ్చిన వార్ 2, రజనీకాంత్ లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తున్న కూలీ.. రెండూ ఒకే రోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండటంతో టికెట్ బుకింగ్స్, ప్రీ సేల్స్ పై ఫోకస్ పెరిగింది. ప్రీమియర్ షో టైమింగ్స్ ఈసారి వరల్డ్ వైడ్ లెవెల్లో ప్రీమియర్ షోలు కూడా సూపర్ స్పెషల్‌గా ప్లాన్ చేశారు. ఇండియాలోనే ప్రథమంగా తెల్లవారు జామున 3 గంటలకు వార్ 2, 4 గంటలకు కూలీ ప్రీమియర్ షోలు జరగ నున్నాయి. అంటే ఓ సినిమా తర్వాత వెంటనే ఇంకొక బిగ్ మూవీ చూసే అవకాశం తెలుగు ఆడియెన్స్ కు దొరికింది. ఇదంతా ఇండస్ట్రీ రేంజ్ ఎక్కడికి వెళ్ళిందో చూపిస్తోంది. ఇక ఈ టైమింగ్స్ వల్లే మరింత హైప్ పెరిగింది. రెండు సినిమాలూ ఒకే రోజు, దాదాపు గంటలోపే మొదలు కావడం ఇప్పుడు హాట్ టాపిక్. రొమాంటిక్ నెంబర్ అమెరికా మార్కెట్ ప్రస్తుతం అమెరికాలో ప్రీమియర్ షోలకు 6 రోజుల ముందు వున్న బుకింగ్స్ ఫిగర్స్ చూస్తే ఆశ్చర్య పోకుండా ఉండలేం. కూలీ ఇప్పటికే వి297కె మార్క్ దాటగా, వార్ 2 అయితే వి216కె వద్ద ఆగిపోయింది. ఎన్టీఆర్‌కు అక్కడ పెద్ద మార్కెట్ ఉంది. మరోవైపు, రజనీకాంత్‌కు దక్షిణాది ఇమేజ్, లోకేష్ కనగరాజ్ క్రేజ్ కలిసిరావడంతో కూలీకి మరింత బజ్ వచ్చేసింది. ప్రస్తుతానికి, కూలీ తెలుగు వెర్షన్ వార్ 2ని బీట్ చేస్తోంది. దీనిపై ట్రేడ్ వర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ప్రేక్షకుల అంచనాలు.. ఎందుకింత తేడా? వార్ 2 ఎన్టీఆర్ స్పై యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాన్ ఇండియా స్థాయిలో భారీ హైప్ క్రియేట్ చేసింది. ఇక హృతిక్ రోషన్, కియారా అద్వాణీ వంటి స్టార్ కాస్టింగ్ సినిమా స్పెషల్ అట్రాక్షన్. మరోవైపు కూలీ పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కినందున, రజనీ అభిమానులకు స్పెషల్ ఫీస్ట్. ఇక్కడ రెండు సినిమాలకు తేడా వస్తున్నది ప్రచారంలోనే. కూలీ ప్రమోషన్స్, లీక్స్, ట్రైలర్ లెవెల్‌లో విపరీతమైన హైప్ ఉంది. వార్ 2 ప్రమోషన్స్ అనుకున్నంత స్ట్రాంగ్ గా జరగకపోవడం వలనే ప్రీమియర్ బుకింగ్స్ లో తేడా కనిపిస్తోంది. ఈసారి ఎవరు విన్నర్? ఫైనల్‌గా చూస్తే.. కూలీ ప్రస్తుతం లీడ్‌లో ఉన్నా, సినిమా రిలీజ్ రోజు వరకు మరో మూడు నాలుగు లక్షల డాలర్లు పెరిగే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044